తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

గురువారం 18.01.2024 | సంపుటి : 10 సంచిక : 188 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీతో ఒప్పందం చేసుకుంటున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రాష్ట్రానికి రూ.37వేల కోట్ల పెట్టుబడులు

పెట్టుబడులకు భారీ దిగ్గజాల ఆసక్తి

- రూ. 5,200 కోట్లతో తెలంగాణలో గ్రీన్ ఫీల్డ్ డేటాసెంటర్ ఏర్పాటు
- ఆరాజెన్‌లైఫ్ సైన్సెస్‌తో ఒప్పందం
- రూ 2వేల కోట్ల పెట్టుబడులకు అంగీకారం
- 1500మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు
- తెలంగాణలో భారీ పెట్టుబడులకు గోద్రెజ్ ఆసక్తి
- రూ.1000 కోట్లతో కెమికల్ ప్లాంట్
- రూ.270 కోట్లతో పామాయిల్ సీడ్ గార్డెన్
- దావోస్ వేదికగా ఆయా కంపెనీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందాలు

హైదరాబాద్‌లో అదానీ గ్రూప్ రూ.12,400 కోట్ల భారీ పెట్టుబడి

హైదరాబాద్,జనవరి17(జనంసాక్షి): అదానీ గ్రూప్ తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో పలు వ్యాపారాల ద్వారా రూ.12,400 కోట్ల పెట్టుబడిని ప్రకటించినట్లు తెలంగాణ ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఈ మేరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడు లపై ఇరువురూ చర్చించి నాలుగు ఎంవోయూలు కుదుర్చుకున్నారు. అధికారిక ప్రకటన ప్రకారం, హైదరాబాద్‌లో అదానీ గ్రీన్ ఎనర్జీ 1350 మెగావాట్ల రెండు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయడానికి రూ. 5వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. చందనవెల్లిలో డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు అదానీకాన్‌ఎక్స్ డేటా సెంటర్ రూ. 5వేలకోట్లు పెట్టుబడి పెట్టనుంది. అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ తెలంగాణలో ఏడాదికి 6 మిలియన్ టన్నుల సామర్థ్యంతో సిమెంట్ గ్రైండింగ్ యూనిట్‌లో రూ.14వందల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తెలంగాణలోని హైదరాబాద్‌లోని అదానీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పార్క్‌లోని కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, క్షిపణి అభివృద్ధి, తయారీ కేంద్రాలలో అదానీ గ్రూప్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులకు అవసరమైన సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, సహాయాన్ని అందజేస్తుందని గౌతమ్ అదానీకి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఏరో స్పేస్ పార్కుతో పాటు డేటా సెంటర్ ప్రాజెక్టు నెలకొల్పేందుకు అదానీ గ్రూప్ సీఎం రేవంత్‌తో చర్చలు జరిపింది. వీటికి సంబంధించిన పురోగతితో పాటు కొత్త ప్రాజెక్టుల స్థాపనపై సమావేశంలో చర్చించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్‌తో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులపై చర్చించారు. రాష్ట్రంలో 12వేల 400 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించినట్లు సమాచారం. సిఎం వెంట మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, ఉన్నతస్థాయి అధికారుల బృందం కూడా ఉంది.

తెలంగాణలో గ్రీన్ ఫీల్డ్ డేటాసెంటర్

తెలంగాణలో డేటా సెంటర్లను నెలకొల్పేందుకు వెబ్ వెర్క్స్ రూ.5200 కోట్ల పెట్టుబడులకు

మిగతా 2లో..

హైకోర్టులో కేసు తేలాకే నామినేటెడ్ ఎమ్మెల్సీలు

గవర్నర్ తమిళిసై కీలక నిర్ణయం

ఇప్పుడప్పుడే ప్రతిపాదనలు పంపొద్దని సూచన

రాజ్‌భవన్ ప్రకటనతో గవర్నర్ కోటాకు బ్రేక్

హైదరాబాద్,జనవరి17(జనంసాక్షి): తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. నామినేటెడ్ కోటా ఎమ్మెల్సీల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు తీసుకోరాదని నిర్ణయించారు. హైకోర్టులో కేసు నడుస్తున్న నేపథ్యంలో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. పిటిషన్లపై తీర్పు వరకు వేచి ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతంలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా దాసోజు శ్రవణ్‌కుమార్, సత్యనారాయణ పేర్లను కేబినెట్ నామినేట్ చేస్తూ ఆమోదం కోసం గవర్నర్‌కు పంపింది. అయితే, ఇద్దరి పేర్లను గవర్నర్ ఆమోదం తెలుపలేదు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు రాగా.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయితే, తమ పేర్లను ఆమోదించకపోవడంతో దాసోజు శ్రవణ్,

మిగతా 10లో..

తెలంగాణకు ఆరుగురు ఐపిఎస్‌లు

కేటాయిస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ

న్యూఢిల్లీ,జనవరి17(జనంసాక్షి): కొత్త ఐపీఎస్ అధికారుల్ని కేటాయిస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 9మంది అధికారులను కేటాయించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు ముగ్గురు.. తెలంగాణకు ఆరుగురిని కేటాయించింది.

మిగతా 10లో..

చేనేత కార్మికులను ఆదుకోండి

సీఎంకు బండి లేఖ

కరీంనగర్(జనంసాక్షి): ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతోన్న సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకోవాలని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉందని, ఈ రంగంపై ఆధారపడ్డ 20 వేల మంది కార్మికులు కష్టాల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం

మిగతా 2లో..

ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు

నాగాలాండ్ యాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శ

ఇంఫాల్,జనవరి17(జనంసాక్షి): ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిపై గొప్పలు చెప్పే ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రాంతాన్ని పూర్తిగా అలక్ష్యం చేశారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. నాగాలాండ్ లో మౌలిక వసతుల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా రాహుల్ నాగాలాండ్‌లో బుధవారం జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. నాగాలాండ్ ప్రజలు రోజూ తిరిగే ఈ గతుకుల రోడ్లపై మీరు నడిచే సాహసం చేస్తారా అని మోదీని ఆయన నిలదీశారు. ఇది నాగాలాండ్ ప్రజలను మోసం చేయడమేనని, ఈ గుంతల రోడ్లతో నాగాలాండ్ యువతకు మీరు మెరుగైన భవిష్యత్‌ను ఎలా తీసుకురాగలరని ప్రశ్నించారు. నాగా ప్రజలు రహదారులు సవ్యంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యుత్ సమస్యలు, మౌలిక వసతుల లేమి ఈ ప్రాంతాన్ని వెంటాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాగా ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు

మిగతా 2లో..

నెలాఖారులోగా రైతుబంధు

రుణమాఫీకి సిద్ధం • రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు: మంత్రి తుమ్మల

నిజామాబాద్,జనవరి17(జనంసాక్షి): రెండు లక్షల రైతుల రుణమాఫీని దశలవారీగా రైతు ఖాతాల్లోకి జమ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాగే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేసేందుకు సన్నాహాలను ప్రారంభించిందన్నారు. ఈ మేరకు కీలక వివరాలను సేకరించడంతో పాటు.. ఒకేసారి నిధుల విడుదల కోసం కసరత్తులను ప్రారంభించింది. ఈ క్రమంలో నెలాఖరులోగా రాష్ట్ర రైతుల ఖాతాల్లోకి రైతుబంధు నగదు జమవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టంచేశారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన తుమ్మల నాగేశ్వరరావు.. రైతుబంధు నిధుల విడుదలపై మాట్లాడారు. నందమూరి తారక రామారావు స్ఫూర్తితో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఆంధ్రానగర్ లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసిన మంత్రి తుమ్మల.. నిజామాబాద్ జిల్లా వ్యవసాయానికి పెట్టింది పేరంటూ పేర్కొన్నా రు. ఎన్టీఆర్ నేటికీ తన ఆదర్శ నాయకుడంటూ మంత్రి పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చారంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. రైతుబంధుతోపాటు.. రుణమాఫీపై కూడా తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే, రైతు డిక్లరేషన్ ను అమలు చేసి తీరుతామని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇప్పటికే రెండెకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన 29 లక్షల మంది రైతులకు రైతు బంధు అందించామని, మిగతా రైతులకు కూడా రేపటి నుంచి వారి ఖాతాల్లో రైతు బంధు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నెలాఖరు లోపు రైతులందరి ఖాతాల్లో రైతు బంధు నిధులు పడతాయన్నారు.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా పని చేస్తామని అన్నారు. రైతాంగ అవసరాలు,

మిగతా 10లో..

షిప్ బిల్డింగ్ హబ్‌గా కొచ్చి

రూ.4,000 కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శ్రీకారం

కోస్టల్ సిటీ సామర్థ్యం పెంచేందుకు కృషి

కొచ్చి,జనవరి17(జనంసాక్షి): కేరళలోని కొచ్చిలో రూ.4,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. ప్రధాని ప్రారంభించిన మూడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులలో కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ 'న్యూ డ్రై డాక్, ఇంటర్నేషనల్ షిప్ రిపేర్ ఫెసిలిటీ (ఐఎస్ఆర్ఎఫ్), కొచ్చిలోని పుదువ్యాపీన్ వద్ద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎల్పీజీ ఇంపోర్ట్ టెర్మినల్ ఉన్నాయి. ఈ సందర్భంగా కొచ్చిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, తనకు కేరళలో లభించిన సాదర స్వాగతానికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కేరళలో

మిగతా 2లో..

తెలంగాణ గళం, దళం బీఆరెస్సే

పార్లమెంట్‌లో తెలంగాణ వాణి బలంగా వినిపించాలంటే భారాసకే ఓటు వేయాలి: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): పార్లమెంట్‌లో తెలంగాణ వాణి బలంగా వినిపించాలంటే సార్వత్రిక ఎన్నికల్లో భారాసకు ఓటు వేయాలని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరారు. వచ్చే సార్వాత్రిక ఎన్నికల్లో కేసీఆర్ టీమ్‌కు ఎందుకు ఓటు వేయాలో ప్రముఖ సామాజిక మాధ్యమం'ఎక్స్' (ట్విట్టర్)వేదికగా ఆయన పేర్కొన్నారు. 16, 17 లోక్‌సభల్లో భారాస ఎంపీలు మొత్తం 4,754 ప్రశ్నలు అడిగితే.. కాంగ్రెస్ 1,271, భాజపా 190 ప్రశ్నలు మాత్రమే అడిగారని చెప్పారు. తెలంగాణ హక్కులు, ప్రయోజనాల కోసం కేంద్రాన్ని డిమాండ్ చేసేది భారాస ఎంపీలు మాత్రమేనన్నారు. "నాడు.. నేడు.. ఏనాడైనా.. తెలంగాణ గళం.. బలం.. దళం.. మనమే"అని అన్నారు.

కేఆర్ఎంబీ ఆధీనంలోకి నాగార్జున సాగర్

ప్రాజెక్టు భద్రత, కార్యకలాపాల పర్యవేక్షణ

దిల్లీ(జనంసాక్షి): ఇటీవల జరిగిన ఘటనల దృష్ట్యా నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణపై రెండు రాష్ట్రాల అధికారులతో బుధవారం కేంద్ర జల్‌శక్తిశాఖ

మిగతా 10లో..

ఎమ్మెల్సీ నామినేషన్లకు నేడే చివరి రోజు

రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

అద్దంకి దయాకర్ బదులు మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్(జనంసాక్షి): ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లకు గురువారంతో గడువు ముగియ నుంది. రెండు స్థానాలకు విడివిడిగా నోటిఫికేషన్లు విడుదల కావడంతో రెండు పదవులకు విడివిడిగా ఎన్నికల ప్రక్రియ జరుగనుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్‌కు మాత్రమే ఎమ్మెల్సీ పదవులను గెల్చుకునే అవకాశం ఉంది. రెండు పోస్టులకు

మిగతా 2లో..

సైబర్ నేరగాళ్ల వరుస షాక్‌లు

గవర్నర్ తమిళిసై, కవిత సోషల్ మీడియా అకౌంట్ల హ్యాక్

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ట్విట్టర్ (ఎక్స్) అకౌంట్ హ్యాక్‌కు గురైంది. సైబర్ నేరగాళ్లు గవర్నర్ ట్విట్టర్ అకౌంట్‌ను హ్యాక్ చేసినట్లు రాజ్ భవన్ అధికారులు వెల్లడించారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఇటీవలే దేశంలోని పలువురు ప్రముఖుల ఎక్స్ ఖాతాలు హ్యాక్‌కు గురవుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోషల్ మీడియా అకౌంట్ హ్యాక్ అయ్యింది. గతంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ ఖాతా కూడా హ్యాక్‌కు గురైంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ట్విట్టర్ ఖాతా కూడా హ్యాక్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు గవర్నర్ ఎక్స్ ఖాతా

మిగతా 2లో..



మణిపూర్‌లో మళ్లీ హింస

కుకీలు, భద్రతా బలగాల మధ్య
కాల్పుల్లో కమాండర్ మృతి

ఇంఫాల్(జనంసాక్షి): మణిపూర్‌లోని భద్రతా బలగాలు, కుకీల మధ్య బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. తెంగ్నౌపాల్ జిల్లాలోని సరిహద్దు పట్టణం మోరేలోమణిపూర్ కమాండోను ఉగ్రవాదులు కాల్చిచంపినట్లు అధికారులు తెలిపారు. నివేదిక ప్రకారం.. ఎస్‌బిఐ మోరే సమీపంలోని భద్రతా పోస్ట్‌పై ఉగ్రవాదులు బాంబులు విసిరి కాల్పులు జరిపారని అన్నారు.ఈ ఘటనలో ఓ పోలీస్ కమాండర్ మరణించారని, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. గతంలో ఓ పోలీసు అధికారి హత్యకు సంబంధించి సరిహద్దు పట్టణంలో ఇద్దరు కుకీలను బలగాలు అరెస్టు చేశాయి. దీంతో 48 గంటల తర్వాత కుకీలు భద్రతా దళాల పోస్ట్‌పై కాల్పులు జరిపారని అన్నారు. జనవరి 16 అర్ధరాత్రి 12 నుండి తెంగ్నౌపాల్‌లో పూర్తి కర్ఫ్యూ విధించింది. ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని కౌత్రుక్ గ్రామంలో గ్రామ వాలంటీర్లు, కుకీల మధ్య మంగళవారం రాత్రి రెండు గంటలకు పైగా కాల్పులు జరిగిన సంగతి తెలిసిందే. దీంతో ఆ ప్రాంతంలో భారీగా భద్రతా బలగాలను మోహరించాయి.

ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు

లభించడం లేదని అన్నారు. అభివృద్ధిలో నాగాలాండ్, మణిపూర్, అసోం సహా ఈశాన్య ప్రాంత ప్రజలు భాగస్వామ్యం కాలేకపోతున్నారని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రానికి రూ.37వేల కోట్ల పెట్టుబడులు

సిద్ధపడింది. డేటా సెంటర్ల నిర్వహణలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఐరన్ మౌంటెన్ అనుబంధ సంస్థ వెబ్ వెర్క్స్. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఐరన్ మౌంటేన్ సీఈవో విలియం మానీ, వెబ్ వెర్క్స్ సీఈవో నిఖిల్ రాఠీతో సమావేశమయ్యారు. తెలంగాణలో డేటా సెంటర్ల ఏర్పాటు, నిర్వహణపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రూ.5200 పెట్టుబడులకు వెబ్ వెర్క్స్ కంపెనీ తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో 10 మెగావాట్ల నెట్ వర్కింగ్-హెవీ డేటా సెంటర్‌లో ఇప్పటికే ఈ కంపెనీ రూ.1,200 కోట్లు పెట్టుబడి పెడుతోంది. దీనికి అదనంగా 4,000 కోట్లకు పైగా పెట్టుబడులతో రాబోయే కొన్ని సంవత్సరాలలో గ్రీన్ ఫీల్డ్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ విస్తరించేందుకు ఈ ఒప్పందం చేసుకుంది. తెలంగాణలో డేటా సెంటర్ల ఏర్పాటును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. డేటా సెంటర్ల ద్వారా ఐటీ రంగం అత్యున్నతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. దేశంలోనే డేటా సెంటర్ల ఏర్పాటుకు తెలంగాణ అసలైన గమ్యస్థానంగా నిలుస్తుందని అన్నారు. పెట్టుబడిదారులు అందుకు అవసరమైన విద్యుత్తును కూడా పునరుత్పాదక వనరుల ద్వారా సమకూర్చుకుంటున్నారని అన్నారు. ఇదంతా తమ కొత్త ప్రభుత్వం అనుసరించే వ్యాపార అనుకూల విధానాలు, తాము ఎంచుకున్న ఫ్రెండ్లీ పాలసీపై వాళ్లకున్న నమ్మకాన్ని చాటి చెపుతోందన్నారు. ÷లంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయటం, దేశంలో తమ డేటా సెంటర్ కార్యకలాపాలను విస్తరించడంపై ఐరన్ మౌంటైన్ ఆనందం వ్యక్తం చేసింది. 'తెలంగాణ రాష్ట్రాని స్పష్టమైన ప్రాధాన్యతలున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మా డేటా సెంటర్‌లలో 100? పునరుత్పాదక శక్తిని ఉపయోగిస్తున్నాము. దీనిని భారతదేశంలో విస్తరించాలని చూస్తున్నాం. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం డేటా సెంటర్లు మరియు పునరుత్పాదక ఇంధనం రెండింటికి మద్దతు అందించటం ద్వారా పెట్టుబడులను ఆకర్షణీయంగా మార్చిందని విలియం మానీ అన్నారు.

ఆరాజెన్‌లైఫ్ సైన్సెస్‌తో ఒప్పందం

దావోస్ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించే పనిలో బిజీగా ఉన్నారు. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో తాజాగా ఆరాజెన్ లైఫ్ సైన్సెస్‌తో ఒప్పందం కుదిరింది. తెలంగాణలో ఔషధాల ఆవిష్కరణ, అభివృద్ధి సేవలను విస్తరించేందుకు ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ మరిన్ని పెట్టుబడులకు సిద్ధమవుతోంది. ఈ మేరకు రూ.2,000 కోట్ల కొత్త పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. 1,500 కొత్త ఉద్యోగాలను అందించేలా తమ ప్రాజెక్టులను విస్తరించనుంది. మల్లాపూర్‌లో ప్రస్తుతం ఉన్న సదుపాయాన్ని మరింత పెంచుకోవడానికి కొత్త పెట్టుబడులు పెడుతోంది. దీంతో ఆసియాలోనే ఔషధ పరిశ్రమకు హబ్ గా పేరొందిన హైదరాబాద్ స్థానం మరింత సుస్థిరమవనుంది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో భాగంగా ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ సీఈవో మణి కంటిపూడి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో భేటీ అయ్యారు. ఫార్మారంగంలో గ్లోబల్ లీడర్‌గా ఉన్న ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి ప్రణాళికలను ఎంచుకోవడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. అద్భుతమైన మౌలిక సదుపాయాలు సిద్ధించటంతో పాటు భవిష్యత్ కు అవసరమైన శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతుందని పేర్కొన్నారు. కొత్త ఆవిష్కరణలతో ఇక్కడున్న ప్రతిభా నైపుణ్యాలకు మరింత గుర్తింపు వస్తుందని సీఎం అన్నారు. రాబోయే ఐదేళ్లలో తమ సేవలను విస్తరించే ప్రణాళికను ప్రకటించడం సంతోషంగా ఉందని కంపెనీ సీఈవో మణి కంటిపూడి అన్నారు. హైదరాబాద్‌లో రూ.2వేలకోట్ల పెట్టుబడులకు నిర్ణయం తీసుకున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొత్త ఔషధ ఆవిష్కరణలు, పరిశోధన సంస్థల కేంద్రంగా హైదరాబాద్ జాతీయ స్థాయిలో తనకున్న హోదాను నిలబెట్టుకుంటుందనే విశ్వాసం కలుగుతోందన్నారు. తమ కంపెనీ విస్తరణకు తగినంత మద్దతు ఇచ్చిన ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ విస్తరణతో హైదరాబాద్ దేశంలోనే కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ హబ్ గా మారనుంది. కొత్త డ్రగ్స్, డివైజ్‌లను కనుగొనేందుకు, అభివృద్ధి చేసేందుకు ప్రపంచవ్యాప్తంగా 1,000 మందికి పైగా ఆవిష్కర్తలకు హైదరాబాద్ సేవలందిస్తోంది. కొత్త ఔషధాల సృష్టి, అభివృద్ధి, తయారీ సేవల విభాగంలో ఆరాజెన్ కంపెనీకి 20 ఏళ్లకు పైగా అనుభవం ఉన్నది. ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ రంగాలకు కాంట్రాక్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సేవలను ఈ కంపెనీ అందిస్తోంది. రాబోయే అయిదేండ్లలో తమ సేవలను విస్తరించే ప్రణాళికను ప్రకటించటం సంతోషంగా ఉందని కంపెనీ సీఈవో మణి కంటిపూడి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొత్త ఔషధ ఆవిష్కరణలు, పరిశోధన సంస్థల కేంద్రంగా హైదరాబాద్ జాతీయ స్థాయిలో తనకున్న హోదాను నిలబెట్టుకుంటుందనే విశ్వాసం కలుగుతోందన్నారు. తమ కంపెనీ విస్తరణకు తగినంత మద్దతు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ విస్తరణతో హైదరాబాద్ దేశంలోనే కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ హబ్ గా మారనుంది. కొత్త డ్రగ్స్, డివైజ్‌లను కనుగొనేందుకు, అభివృద్ధి చేసేందుకు ప్రపంచవ్యాప్తంగా 1,000 మందికి పైగా ఆవిష్కర్తలకు హైదరాబాద్ సేవలందిస్తోంది. కొత్త ఔషదాల సృష్టి, అభివృద్ధి, తయారీ సేవల విభాగంలో ఆరాజెన్ కంపెనీకి 20 ఏళ్లకుపైగా అనుభవముంది. ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ రంగాలకు కాంట్రాక్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్?మెంట్ సేవలను ఈ కంపెనీ అందిస్తోంది.

తెలంగాణలో భారీ పెట్టుబడులకు గోద్రెజ్ ఆసక్తి

దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, గోద్రెజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ నాదిర్ గోద్రెజ్‌తో కీలకమైన సమావేశం జరిగింది. తెలంగాణలో అపారమైన అవకాశాలున్నాయని, వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు గోద్రెజ్ కంపెనీ ఆసక్తిని ప్రదర్శించింది. వ్యూహాత్మకమైన పెట్టుబడులతో తెలంగాణ అడుగు పెట్టాలని చూస్తున్నామని నాదిర్ గోద్రెజ్ ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు. రాష్ట్రంలో పామ్ ఆయిల్ మిషన్‌ను నడపడంలో గోద్రెజ్ ఇప్పటికే కీలక పాత్ర పోషిస్తున్నది. ఖమ్మం జిల్లాలో మొదటి దశలో రూ. 270 కోట్ల పెట్టుబడితో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తోంది. మలేషియాకు చెందిన అతి పెద్ద పామాయిల్ కంపెనీ సిమ్ డార్బీ తో గోద్రెజ్ జాయింట్ వెంచర్ కుదుర్చుకుంది. ఈ రెండు కంపెనీల జాయింట్ వెంచర్ గా దేశంలోనే మొట్టమొదటి ఆయిల్ పామ్ సీడ్ గార్డెన్ వాణిజ్య యూనిట్ ను ఖమ్మంలో ఏర్పాటు చేస్తోంది. నాణ్యమైన పామాయిల్ విత్తనాలను నూటికి నూరు శాతం ప్రస్తుతం దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. దీంతో దాదాపు పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు అవుతుంది. ఈ సందర్భంగా తెలంగాణలో 1000 కోట్ల కెమికల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు గోద్రెజ్ అంగీకరించింది. దీంతో పాటు స్కిల్ డెవెలప్ మెంట్, రియల్ ఎస్టేట్, క్రీమ్‌లైన్ డెయిరీ తదితర రంగాలలో పెట్టుబడుల్లో పెట్టేందుకు అనువైన అంశాలపై చర్చించారు. తెలంగాణాలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన గోద్రెజ్ ప్రతినిధులకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పెట్టుబడులకు తెలంగాణ మొదటి గమ్యస్థానంగా మారిందనిపేర్కొన్నారు

చేనేత కార్మికులను ఆదుకోండి

చేశారు."సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ గత ఏడేళ్లుగా ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధారపడి మనుగడ సాగిస్తోంది. బతుకమ్మ చీరల బకాయిలు రూ.220 కోట్లు ప్రభుత్వం చెల్లించకపోవడంవల్లే ఈ దుస్థితి వచ్చింది. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే బకాయిలు చెల్లించండి. ప్రత్యేక చొరవ తీసుకొని భారీగా ప్రభుత్వ ఆర్డర్లను ఇచ్చి చేనేత కార్మికులను ఆదుకోవాలి. 'వర్కర్ టు ఓనర్' పథకానికి నిధులు మంజూరు చేసి సంపూర్ణంగా అమలు చేయాలి. మరమగ్గాల ఆధునికీకరణకు అవసరమైన నిధులు కేటాయించండి. మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపితే కేంద్రం దృష్టికి తీసుకెళతా" అని బండి సంజయ్ పేర్కొన్నారు

పాలమూరు వలసలు ఆగింది కేసీఆర్ పాలనలోనే..

తెలంగాణలో ఈ ఏడాది యాసంగి సాగు విస్తీర్ణం తగ్గడం దురదృష్టకరం

యాసంగి వ్యవసాయ ప్రణాళిక ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలి: మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):రైతులకు కరెంటు, పెట్టుబడి, సాగు నీరుపై రాష్ట్ర ప్రభుత్వం విశ్వాసం కల్పించలేకపోతోందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో సాగు విస్తీర్ణం తగ్గుతోందని వార్తలు దురదృష్టకరమన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు ధైర్యంగా సాగు చేశారని తెలిపారు. వచ్చిన నెల రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అధైర్య పరుస్తున్నదని, రైతులకు ఏం పంటలు వేయాలి? ఎక్కడ నీళ్లు ఇస్తారనే విషయం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరెంటు సరిగా లేక రైతుకు పెట్టుబడి సాయం అందక, పంటలకు సాగునీరు ఇవ్వక సాగు విస్తీర్ణం తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కీలక విషయాలపై సరిగా స్పందించడం లేదన్నారు. యాసంగి వ్యవసాయ ప్రణాళిక ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు ఏం చేయగలదు? ఏం చేయలేదు? అన్న విషయం స్పష్టం చేయాలన్నారు. గోదావరి బేసిన్‌లో పంటల సాగుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. 45 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కోసం రైతులను లైన్‌లో నిలబెట్టిందని ఎద్దేవా చేశారు. పోలీస్ పహారాలో యూరియా బస్తాలను ఇస్తున్నారు. మార్పు అంటే ఇదేనా అని ప్రశ్నించారు. దావోస్‌లో సీఎం రేవంత్ తెలంగాణ పరువు తీసేలా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రం బయట, దేశం బయట పర్యటనలలో ఇలాంటి సందర్భాలు తలెత్తకుండా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఏం జరుగుతున్నదో ఎవరికీ అర్థం కావడం లేదన్నారు. రైతులకు రైతుబంధు ఆపడం అన్యాయమన్నారు. 24 గంటల ఉచిత కరంటుపై కోతలు విధించడం సరికాదన్నారు. దాదాపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి అయిందని చెప్పారు. ప్రభుత్వం మీద నమ్మకం లేక విధిలేని పరిస్థితుల్లో రైతులు సాగు విషయంలో వెనకడుగు వేస్తున్నారని నిరంజన్ రెడ్డి అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ కార్పోరేషన్ చైర్మన్లు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, రజనీ సాయిచంద్ పాల్గొన్నారు.

దేశానికి 'షిప్ బిల్డింగ్ హబ్'గా కొచ్చి

ప్రారంభించిన కొత్త ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులపై మాట్లాడుతూ, కొచ్చి వంటి కోస్టల్ సిటీల సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశానికి 'షిప్ బిల్డింగ్ హబ్'గా కొచ్చి రూపుదిద్దుకోనుందన్నారు. పోర్టుల సామర్థ్యాన్ని పెంచడం, మౌలిక వసతులను మరింత పటిష్టం చేయడం, పోర్టుల అనుసంధానాన్ని పెంచడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. భారతదేశం అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్రంగా మారుతున్న తరుణంలో మన సముద్ర శక్తిని కూడా పెంచుకుంటు న్నామని, ఇందుకు ఉదాహరణగా కొచ్చి అభివృద్ధిని త్వరలోనే చూస్తామని అన్నారు. నూతన మౌలిక వసతుల కల్పన ద్వారా కొచ్చి నౌకాశ్రయం సామర్థ్యం మరింత పెరగనుందని చెప్పారు. నౌకా నిర్మాణం, మరమ్మతులు, ఎల్‌పీజీ టెర్మినల్‌తో దేశంలోని అతిపెద్ద డ్రై డాక్‌గా కొచ్చి నిలుస్తుందన్నారు. త్రిసూర్‌లోని గురువాయూరు ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసే అదృష్టం తనకు దక్కిందన్నారు. కొద్దిరోజుల క్రితం మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించినప్పుడు రామాయణానికి సంబంధించిన నాలుగు స్థలాలు కేరళలో ఉన్న విషయాన్ని ప్రస్తావించాను. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి ముందు కేరళ వచ్చి త్రిప్రయర్ శ్రీ రామస్వామి ఆలయంలో ప్రార్థనలు చేసే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా నని ప్రధాని అన్నారు.

సైబర్ నేరగాళ్ల వరుస షాక్‌లు

సైబర్ నేరగాళ్లు తెలంగాణలో ప్రముఖులు ఒక్కొక్కరికి షాకిస్తున్నారు. వారి సోషల్ మీడియా ఖాతాలు హ్యాక్ చేస్తున్నారు. మొన్న మంత్రి దామోదర రాజనర్సింహ ఫేస్ బుక్ హ్యాక్ కాగా, గవర్నర్ తమిళిసై ట్విట్టర్ అకౌంట్ ను హ్యాక్ చేశారు సైబర్ నేరగాళ్లు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్ అకౌంట్ హ్యాకింగ్ కు గురైంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ విషయంపై తాను సైబర్ క్రైమ్ పోలీసులకు, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని కవిత తెలిపారు. సోషల్ మీడియా ఖాతాలను పూర్తి స్థాయిలో తిరిగి పునరుద్ధరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ట్విట్టర్ తో పాటు ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలు కూడా హ్యాక్ కు గురయ్యాయి. సైబర్ నేరగాళ్లు మంగళవారం నాడు రాత్రి 10 గంటల నుంచి బుధవారం ఉదయం 11 గంటల వరకు వరుసగా పలు సార్లు హ్యాకింగ్ కు యత్నించారనని ఆమె తెలిపారు. అనుమానా స్పదం గా లాగిన్ అయ్యి సైబర్ నేరగాళ్లు ఆమె ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లో సంబంధం లేని ఒక వీడియోను పోస్టు చేశారు. వెంటనే గుర్తిం చిన కవిత తన సోషల్ మీడియా ఖాతాలు హ్యాకింగ్ కు గురైనట్లు ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి, సైబర్ సెక్యూరిటీ విభాగానికి ట్యాగ్ చేశారు.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం (భూసేకరణ)
యూనిట్-1, నాగర్‌కర్నూల్ జిల్లా

గెజిట్ నెం.157/2023
సంఖ్య. జి2/1524/22 తేది:01.12.2023

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం -VII
(Declaration) రూడీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలములోని మేడిపూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.1.34 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-28 (ఎంజెఆర్-1/ఎంఎల్-13) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 1.34 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్-28 (ఎంజెఆర్-1/ ఎంఎల్- 13) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూడీ ప్రకటన చేయడమైనది. సేకరించదానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామం: మేడిపూర్ మండలం:తాడూర్ జిల్లా: నాగర్‌కర్నూల్

క్ర.సం.	సర్వే నెం./సబ్ డివిజన్ నెం.	పట్టా/ఇనాం etc.,	భూ స్వభావము (మెట్ట/తరి/ఉద్యానవన పంట/ఇతరములు)	భూ విస్తీర్ణము ఎ.గుంటలు	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు	పరిహారములు ఉ	ద	తూ	ప	చెట్లు నెట్టి పేర్లు	సంఖ్య	నిర్మాణములు నివాసము	నివాసేతరము
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	138	పట్టా	మెట్ట	0.24	జక్క రజిత భర్త సర్పింహ్మారెడ్డి (0.07) అల్లి రేణమ్మ భర్త దశరథం (0.11) అల్లి దశరథం తండ్రి వీరయ్య (0.06) కెసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తండ్రి దామోదర్ రెడ్డి కేశిరెడ్డి శ్యామలమ్మ భర్త దామోదర్‌రెడ్డి మల్లిపల్లి పుష్పకళ భర్త గోపాల్‌రెడ్డి జక్క సత్యనారాయణ రెడ్డి తండ్రి జోగిరెడ్డి నెంట తిర్పతయ్య తండ్రి లింగయ్య	139	137	166	134	లేవు	లేవు	లేవు	లేవు
2	137	పట్టా	మెట్ట	0.30	భాజ రామస్వామి తండ్రి వెంకటయ్య (0.05) బాజ కిషన్ తండ్రి వెంకటయ్య (0.12) బాజ రాజు తండ్రి కృష్ణయ్య (0.13) కానుగుల విజయమ్మ భర్త చంద్రయ్య గొరెంట్ల కొండలయ్య తండ్రి లింగయ్య కానుగుల వెంకటేశ్వర్లు తండ్రి కిష్టయ్య గొరెంట్ల రేణయ్య తండ్రి లింగమయ్య కానుగుల ప్రవీన్ కుమార్ తండ్రి శ్రీనివాసులు జక్క వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి శ్రీనివాస్‌రెడ్డి జక్క ఓమేశ్వర్ రెడ్డి తండ్రి శ్రీనివాస్‌రెడ్డి	138	117	168	136	లేవు	లేవు	లేవు	లేవు
3	117	పట్టా	మెట్ట	0.18	చింతపల్లి తిర్పతయ్య తండ్రి పెద్ద కాశన్న(0.09) చింతపల్లి చందు తండ్రి కృష్ణయ్య (0.09) చింతపల్లి తిర్పతయ్య తండ్రి బాలయ్య చింతపల్లి బాలీశ్వరయ్య తండ్రి ఎర్రయ్య చింతపల్లి రాములు తండ్రి ఇదమయ్య చెన్నయ్య తండ్రి పాపయ్య చంద్రయ్య తండ్రి పాపయ్య చింతపల్లి ప్రకాశ్ తండ్రి సుల్తాన్ చింతపల్లి బాలయ్య తండ్రి ఎల్లయ్య	137	114	173	119	లేవు	లేవు	లేవు	లేవు
4	114	పట్టా	మెట్ట	0.02	నెంట బీరప్ప తండ్రి జంగయ్య (0.02) ఎడ్లుల కృష్ణమ్మ భర్త బుచ్చిరెడ్డి జక్క సరోజమ్మ భర్త గోపాల్‌రెడ్డి కొంగల్ల బీరయ్య తండ్రి రాములు నెంట రామస్వామి తండ్రి నారాయణ ఎడ్లుల రవిందర్‌రెడ్డి తండ్రి బచ్చిరెడ్డి నెంట మల్లయ్య తండ్రి చిన్నయ్య నెంట రాములమ్మ భర్త వెంకటయ్య నెంట రామస్వామి తండ్రి జంగయ్య ఎడ్లుల రాజేందర్‌రెడ్డి తండ్రి బచ్చిరెడ్డి నెంట లింగమయ్య తండ్రి జంగయ్య అల్లి జంగమ్మ భర్త రాములు	117	115	113	లేవు	లేవు	లేవు	లేవు
		మొత్తము		ఎ.1.34 గుం									

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూడీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ విమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గారి జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియ నందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO.No.795/LA/PP/Advt/Pub/2023-24

తెలంగాణ ప్రభుత్వము
స్పెషల్ డిప్యూటి కలెక్టరు వారి కార్యాలయము
(భూసేకరణ), జోగులాంబ గద్వాల జిల్లా

ఫారం - VII
రూడి ప్రకటన (పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) అనుసరించి

జిల్లా కలెక్టరు జోగులాంబ గద్వాల ప్రోసిడింగ్స్ తేది:06-12-2023
నెం.జి/345/2023
ప్రత్యేక ఉప కలెక్టరు, (భూసేకరణ) జె.యల్.ఐ.పి. తేది:29-12-2023
లేఖ నెం.ఎ1/83/18 (New)
ఎ1/78/12 (Old)
జిల్లా రాజ పత్రం నెం. 165/2023

ఈ దిగువ నిర్దిష్టపరిచిన కుర్తిరావులచెర్వు గ్రామము మల్దకల్ మండలము జోగులాంబ గద్వాల జిల్లా విస్తీర్ణము ఎ.1.14 సెం.లు ప్రజా ప్రయోజనం నిమిత్తము అనగా జవహరు (నెట్టెంపాడు) లిఫ్ట్ ఇరిగేషన్ పథకము యొక్క లింక్ కెనాల్ ప్యాకేజి నెం. 106 నిర్మాణ నిమిత్తము, అవసరమైయున్నదని భావించనైనది.

కావున కుర్తిరావులచెర్వు గ్రామము మల్దకల్ మండలము జోగులాంబ గద్వాల జిల్లా విస్తీర్ణము ఎ.1.14 సెం.లు గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణంనకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

క్ర. సం.	సర్వే నెం.	భూమి విధం (పట్టా/ప్రభుత్వ ఇనాం మొ.)	భూ రకం (మెట్ట/తరి మొ.)	భూ సేకరణ చేయు విస్తీర్ణం ఎ.సెం.లు	పేరు / చిరునామా (భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు)	చెట్లు రకం/ సంఖ్య కట్టడం రకం/ విస్తీర్ణము చ.గజాలలో
1	2	3	4	5

మేడారం జాతరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం

- అధికారులను పరిగెత్తించి పనులు పూర్తి చేస్తాం
- అభివృద్ధి పనుల నాణ్యతపై రాజీ పడేది లేదు
- కాంట్రాక్టర్లకు వంతపాడే అధికారులపై కఠిన చర్యలు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క
- ప్రజాధనం దుర్వినియోగం కానివ్వం : రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ

ములుగు ప్రతినిధి,జనవరి17(జనం సాక్షి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని, ఈ సౌకర్యాన్ని మేడారం జాతరకు వచ్చే మహిళలందరికి ఉచిత బస్సు సౌకర్యాన్ని వర్తింపజేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో మేడారం మహా జాతరపై అధికారులతో రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖతో కలిసి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.ముందుగా మేడారం సమ్మక్క-సారలమ్మలకు మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మంత్రి సీతక్క మాట్లాడారు ఆసియా ఖండంలో అతిపెద్ద జాతర అయిన మేడారం జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం ఏర్పడిన పదిరోజుల్లోనే రూ.75కోట్ల నిధులు మంజూరీ చేసి భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఈ పనుల విషయంలో నాణ్యతపై రాజీపడేది లేదని అన్నారు. మేడారం ప్రాంతంలో వరదల కారణంగా భారీ నష్టం వాటిల్లిందని, వాటి కోసం మేడారం నిధులతో అభివృద్ధి పనులు జరుపుతున్నామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పనుల కోసం రూ.75కోట్లను విడుదల చేయగా టెండర్ల ద్వారా పనులు చేపట్టినట్లు తెలిపారు. మరిన్ని నిధుల కోసం ప్రభుత్వాన్ని కోరగా రూ.35కోట్లను మంజూరీ చేశారని అన్నారు. భిన్నాభిప్రాయాలు లేకుండా అందరు సహకరించి జాతరను విజయవంతం చేయాలని అన్నారు.శాశ్వత పనులను జరిపించేందుకు ప్రభుత్వం ధృఢ నిశ్చయంతో ఉందని అన్నారు.అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించేలా అధికారులు చూడాలని అన్నారు.కాంట్రాక్టర్లకు వంత పాడే అధికారులపై చర్యలు చేపడుతామనిమ మంత్రులు హెచ్చరించారు.శాశ్వత పనుల నిర్వహణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొనసాగుతుందని, రాబోయే జాతరలో మరిన్ని నిధులు కేటాయించి మేడారంను అభివృద్ధి చేస్తామని అన్నారు. భక్తుల కొంగు బంగారంగా విరజిల్లుతున్న మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను వరంగల్ ఉమ్మడి జిల్లా ఆడబిడ్డలుగా మంత్రి సురేఖతో పాటు తాను దిగ్విజయం చేసేందుకు కృషి చేస్తామని సీతక్క అన్నారు. కేంద్ర ప్రభుత్వం మేడారం మహా జాతరకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మంత్రిగా కొనసాగుతున్న కిషన్‌రెడ్డి జాతీయ హోదా కోసం కృషి చేయాలని అన్నారు.మహా జాతర అంటే ఎన్ని సౌకర్యాలు కల్పించినా అక్కడక్కడా చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని, వాటిని తన దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.2014 మేడారం మహా జాతరలో సమ్మక్క-సారలమ్మలు గద్దెనెక్కిన రోజు, తెలంగాణ బిల్లు రాజ్యసభలో ఆమోదం అయిన రోజు ఒక్కటే అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కూడా తల్లుల దీవెనలతోనే ఏర్పడిందని, సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో జరిగే మహా జాతరకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సీతక్క పేర్కొన్నారు.వరంగల్ ఆడబిడ్డలుగా జాతరను విజయవంతం చేస్తాం రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన మేడారం మహా జాతర వరంగల్ ఆడబిడ్డలుగా,మంత్రులుగా కొనసాగుతున్న తమ అదృష్టంఅని , జాతరను విజయవంతం చేసేందుకు సమ్మక్క-సారలమ్మల స్ఫూర్తితో మంత్రి సీతక్కతో కలిసి పని చేస్తామని రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు.భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులన్నింటిని 100 శాతం మేరా నెలాఖరు వరకు పూర్తి చేస్తామని అన్నారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడేది లేదని, ప్రజాదనం దుర్వినియోగం కాకుండా చూస్తూ అధికారుల వెంట పడి పరిగెత్తించి పనులు పూర్తి చేయిస్తామని అన్నారు. దేవాలయ శాఖ నుండి రూ. 1కోటి 50లక్షలతో పూజారుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతిసే విధంగా విమర్శలు చేయడం బావ్యం కాదని అన్నారు. ప్రతిపక్షాలకు విమర్శించే హక్కు లేదని, సలహాలు, సూచనలు అందించి జాతర విజయవంతానికి సహకరించాలని అన్నారు.గత ప్రభుత్వ హయంలో యాదాద్రి దేవాలయంలో అభివృద్ధి పేరిట మూల విరాట్‌ను కదిలించి యాదాద్రిని నిర్మించారని, అది శాస్త్రీయ పరంగా తప్పిదమని కొండా సురేఖ అన్నారు. గిరిజన జాతరలో పూజారుల పాత్ర కీలకమని, వారి కోసం ప్రభుత్వం 10గదులతో అతిథి గృహ నిర్మాణం చేపడుతుందని, వచ్చే మిని జాతర నాటికి అతిథి గృహాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి సురేఖ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరిష్,అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ఐ,టిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ దేవాదాయ శాఖ కమిషనర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్, జనవరి 17 (జనంసాక్షి) : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించిన నియోజకవర్గ ప్రజలకు తాను రుణపడి ఉంటానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. బుధవారం సుభాష్ నగర్ డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్ వద్ద బేతేలు ప్రార్థన మందిరంలో కాన్సెప్ట్ క్రిస్టియన్ మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రతి వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా చర్చి పాస్టర్లు ఆయనకు పుష్పగుచ్చాలి ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై నమ్మకంతో అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మన్నె రాజు ముదిరాజ్, నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, సిద్ధిక్ క్యూ సి సి ఏ చైర్మన్ చౌరీ, సత్యనారాయణ, అబ్రహం, పాస్టర్ ప్రభాకర్ రెడ్డి, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నమ్మి ఇల్లు అప్పగిస్తే... ఉన్నదంతా ఊడ్చేసిన ఘనుడు!

- పోలీసుల వలకు చిక్కి కటకటాల పాలైన వైనం...

శేరిలింగంపల్లి, జనవరి 17 (జనంసాక్షి) : బ్రతుకుతెరువు కోసం పొట్ట చేతపట్టుకుని వస్తే... మానవత్వంతో ఉపాధిని కల్పించి సొంత ఇంటి మనిషిలా చూసుకున్న పాపానికి ఆ మానవత్వాన్నే మంట కలుపుతూ యజమాని లేని టైంలో ఉన్నదంతా ఊడ్చుకెళ్ళిన వ్యక్తి పాపం పండి తనతో పాటు మరో ముగ్గురినిసైతం ఊచలు లెక్కబెట్టిస్తున్న వైనం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం పెనసంచలలాన్ని సృష్టించింది. మాదాపూర్ జోన్ డిసిపి డాక్టర్ జి. వినీత్ పాత్రికేయ సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం... ఒడిశా రాష్ట్రం బాలేశ్వర్ జిల్లా గోవిందా పూర్ కు చెందిన ప్రభాకర్ మాలిక్(28) బతుకుదెరువు కోసం పొట్ట చేత పట్టుకుని హైదరాబాద్ కు వచ్చి రామచంద్రాపురం పరిధి ఉస్మాన్ నగర్ ముప్పా ఇంద్రప్రస్థ పరిధిలోని 188 విల్లాలో వాచ్మెన్ గా పని చేసుకుంటున్నాడు. అయితే విల్లా యజమాని ముల్కల సుజాత ప్రభాకర్ మాలిక్ ను తన ఇంటి మనిషిలా నమ్మి అప్పుడప్పుడు కొన్ని విషయాలను మాట్లాడుతుండగా విని దొంగతనం చేయాలన్న అతను సమయంకోసం వేచి చూస్తున్నాడు. ఈ తరుణంలో గత నెల 21వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో యజమాని వ్యక్తిగత పని నిమిత్తము ఢిల్లీ బయలుదేరి వెళ్ళింది. ఇదే మంచి అదులుగా భావించిన ప్రభాకర్ తనకు తెలిసిన బాలేశ్వర్ ఒడిశా రాష్ట్రానికి చెందిన తపన్ దాస్ (32), సచింద్రా దాస్ (48), రతికంటా దాస్(26) లను కడప జిల్లా జమ్మలమడుగు, గచ్చిబౌలి, నల్లగండ్ల ప్రాంతాల నుండి పిలిపించి ముల్కల సుజాత ఇంటినుండి బయటకు వెళ్ళిన రెండు గంటల తర్వాత విల్లాలోకి చొరబడి 963 గ్రాముల బంగారు ఆభరణాలను, 6.50 లక్షల నగదును తీసుకొని అక్కడి నుండి ఉడాయించారు. ఇంటికి తిరిగి వచ్చిన అనంతరం జనవరి 9, 2024 సాయంత్రం 6 గంటల సమయంలో తన పర్సనల్ అసిస్టెంట్ నరుకుల్ల వెంకటప్రసాద్ తో పటాన్ చెరువు డివిజన్ పరిధి కొల్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేయించింది. అప్పటినుండి సవాల్ గా తీసుకున్న కొల్లూర్ పోలీసులు దర్యాప్తును ముమ్మరంచేసి ఈనెల 15న విశ్వసనీయ సమాచారం మేరకు కొల్లూరు ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో గోపనపల్లి ప్రాంతానికివెళ్లి ప్రభాకర్ మాలిక్ ను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా చేసిన దొంగతనాన్ని అంగీకరించిన ప్రభాకర్ మిగతా ముగ్గురి గురించి సైతం సమాచారం అందించాడు. దీంతో వారిని కూడా అదుపులోకి తీసుకుని నిందితుల వద్దనుండి 963 గ్రాముల బంగారు ఆభరణాలతోపాటు 2.90 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు డిసిపి వివరించారు. ఈ సందర్భంగా అపరిచితులను గుడ్డిగా నమ్మవద్దని, తెలిసిన వారినితప్ప ఎవరికి పడితే వారికి ఇంట్లో అవకాశం కల్పించకూడదని, వారి పూర్తి సమాచారం తెలియకుండా, తగిన ఆధారాలు లేకుండా అన్యులను పనిలో పెట్టుకుంటే ఇలాంటి సంఘటనలు జరిగే అవకాశం ఉంటుందని, ప్రజల కొంత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని డిసిపి సూచించారు.

ప్రజాప్రభుత్వంలో అందరికీ సంక్షేమం

- ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేరుస్తుంది
- కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి జనవరి 17(జనం సాక్షి): ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం కొలువుదీరిందని ప్రజలందరికీ సంక్షేమం గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని గర్విపల్లి గ్రామ నూతన పంచాయితీ కార్యాలయాన్ని సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్ ఎంపిటిసి సరిత,లతో కలిసి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చబోతుందని అన్నారు.మహిళలు ఆర్టీసీ బస్సులో ఉచితంగాప్రయాణిస్తున్నారని,ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షలు ఆరోగ్య బీమా పథకాలు అందిస్తున్నామని గుర్తు చేశారు.అదేవిధంగా త్వరలోనే రేషన్ కార్డులు,కొత్త ఇండ్లు,పింఛన్లు,రుణమాఫీ లాంటి పథకాలను అమలు చేసి ప్రజల ఆశీర్వాదం పొందుతామని అన్నారు.గ్రామాల్లో ప్రజలు కలిసిమెలిసి జీవించాలని అందరూ ఐకమత్యంగా ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు గ్రామ పరిపాలనను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. గ్రామపంచాయతీలో ప్రజలను పాలనపరంగా పెట్టిందని,చిల్లిగవ్వ బిల్లులు చెల్లించక సర్పంచులకు గ్రామస్తులకు ముప్పు తిప్పలు పెట్టారని గుర్తు చేశారు.కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల10 రోజులే అవుతుందని అందరికీ అన్ని సౌకర్యాలను సమకూర్చుతామని పేర్కొన్నారు.ప్రజలు ఈ ప్రజా ప్రభుత్వానికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా కోరారు.గర్విపల్లి గ్రామంలో నూతన మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి తన నిధుల నుండి 5 లక్షలు కేటాయించారు.గ్రామంలో అంతర్గత డ్రైనేజీకి,సిసి రోడ్లకు తప్పకుండా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎమిరెడ్డి భగవాన్ రెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, వివిధ గ్రామాల సర్పంచులు వెంకట్రామిరెడ్డి, శ్రీశైలం, కిష్టమ్మ యాదయ్య,ఎంపీటీసీలు రమేష్,సుధాకర్ రెడ్డి,ఎంపీడీవో శ్రీకాంత్, ఏఈ కటారియా,పంచాయితీ కార్యదర్శులు నరసింహ్మ,అలివేలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రేణు రెడ్డి,డేవిడ్,రవి యాదవ్, అజీమ్,ఆరిఫ్,కృష్ణ,విష్ణు గౌడ్, రాములు, పోతుగంటి గణేష్, మల్లేష్, కాలే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

కాగజ్‌నగర్, జనవరి 17 (జనంసాక్షి) : యువత చదువుతో పాటు క్రికెట్ లో రాణించి పతకాలు సాధించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. కాగజ్ నగర్ పట్టణంలోని శిశు మందిర్ మైదానంలో గత 6 రోజులుగా రాయల్ రంబల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహాభావని పెంపొందించి,శారీరక మానసిక ఆరోగ్యానికి అవసరమని అన్నారు. యువతతో క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్ లో మొత్తం16 జట్లు పాల్గొనగా ఈస్థాంకు చెందిన గోకుల్ లెవెన్ జట్టు మొదటి బహుమతి రూ.30,000 నగదు అందజేశారు. కాగజ్ నగర్ కు చెందిన జాక్ వారియర్స్ జట్టు ద్వితీయ బహుమతిగా రూ.20,000 నగదు అందజేశారు.గెలుపొందిన జట్లకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అర్షద్ హుస్సేన్, నాయకులు జాడి శ్యామ్ రావు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో
మూడు క్యాంపులపై మావోయిస్టుల కాల్పులు

ఖమ్మం బ్యూరో, జనవరి 17 (జనంసాక్షి) : తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని మూడు బేస్ క్యాంపులపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు ఏకధాటిగా కాల్పులకు తెగబడ్డారు. చింతవాగులోని సీఆర్పీఎఫ్ 151 బెటాలియన్, పామేడులోని 204 కోబ్రా బెటాలియన్, ధర్మారంలోని 151 బెటాలియన్ క్యాంపులపై గ్రనేడ్లు, రాకెట్‌లాంచర్లతో దాడి చేశారు. ఈ దాడులను భద్రతా బలగాలు తిప్పికొట్టాయి. దీనిపై సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారులతోపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆరా తీస్తున్నారు.

పట్నం బాట పట్టిన జనం

- రైళ్లు, బస్సులు భారీగా రద్దీ

హైదరాబాద్, జనవరి 17 (జనంసాక్షి) తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా.. అంబరాన్నంటేంత సందడి సాగాయి. ఈ నెల 14న భోగి మంటలతో సంక్రాంతి సంబురాలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత సంక్రాంతి, కనుమతో పండుగ ముగిసింది. అయితే, ఈ మూడ్రోజులపాటు చిన్నా పెద్దా అంతా పట్నం నుంచి తరలివెళ్లి తమ సొంతూళ్లలో సందడిగా గడిపారు. రకరకాల పిండి వంటలు, కనుల విందు చేసే రంగవల్లులు, కోడి పందేలు, గుండాట, ప్రభల తీర్థం ఇలా పండుగ మూడు రోజులు తమ ఆచార, సంప్రదాయాలను ఆచరిస్తూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, చిన్ననాటి స్నేహితులతో జనం పండుగ సంతోషాన్ని ఆస్వాదించి తిరిగి పొట్ట కూటి కోసం నగరం బాట పట్టారు. పండుగ ముగియడంతోపాటు రేపటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభంకానున్న నేపథ్యంలో సొంతూరును విడిచి మళ్లీ నగరం బాట పట్టాల్సిన పరిస్థితితో అంతా సిటీకి రావడానికి సిద్ధమయ్యారు. దాదాపు బస్సులు, రైళ్ల రిజర్వేషన్లు పూర్తికావడంతో తిరుగు ప్రయాణంలోనూ జనానికి అవస్థలు తప్పడం లేదు. ఇక రిటర్న్ జర్నీ సందర్భంగా ఏపీలో ఇప్పటికే బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్ల వద్ద ప్రయాణికులతో కోలాహలం నెలకొంది. సంక్రాంతి తిరుగు ప్రయాణంతో మళ్లీ రోడ్లన్నీ కిక్కిరిపోనున్నాయి. దీంతో హైవేలపై ఉన్న టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ నెలకొననుంది. ఈ నేపథ్యంలో అధికారులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలకు సిద్ధమయ్యారు.

ఒకే కాన్పులో ముగ్గురికి జన్మనిచ్చిన తల్లి

కొత్తగూడెం, జనవరి 17 (జనంసాక్షి) : ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలకు ఓ తల్లి రామవరం ఎంసీహెచ్‌లో జన్మనిచ్చింది. పదేళ్ల తరువాత గర్భం దాల్చిన ఆమె మొదటి కాన్పులోనే ఇద్దరు మగవాళ్లు, ఓ ఆడపిల్లకు జన్మనిచ్చింది. వెంకటాపురం వీరభద్రారం గ్రామానికి చెందిన శ్రీను పంచాయతీ కార్యాలయంలో కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. పినపాక నియోజకవర్గంలోని సీతంపేటకు చెందిన కళ్యాణితో పదేళ్ల క్రితం వివాహమైంది. పురుటి నొప్పులతో బాధపడుతున్న ఆమెను వెంకటాపురం నుంచి రామవరం ఎంసీహెచ్‌కి తరలించారు. శస్త్రచికిత్స ద్వారా వైద్యులు, సిబ్బంది ప్రసవం చేశారు. తల్లి, పుట్టిన పిల్లలందరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

అది మోడీ బద్ధమైతే చాలు..!!

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

జనవరి 22న అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ట మహా వైభవోపేతంగా జరగబోతుంది. దీనికి సంబంధించి అనేక రాజకీయ, ఆధ్యాత్మికవాద, వివాదాలు భిన్న అభిప్రయాలు వెలువడుతున్నాయి. రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఒక ఆధ్యాత్మిక,భక్తికి సంబంధించిన కార్యక్రమం. దీనిలో రాజకీయ ప్రస్థావనలు చోటు చేసుకోవటం శోచనీయం.ఈ కార్యక్రమానికి ఒకరు వెళ్ళాలా,అక్కర లేదా అనేది వారివారి స్వవిషయం. దీనికోసం ఒకరు ప్రత్యేకంగా ఎవరినీ ఆహ్వానించవలసిన అవసరం లేదు. ఈ కార్యక్రమానికి సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ శ్రీరామని పై వ్యతిరేకతతో రావటం లేదని రాజకీయ దుష్ప్రచారం చేయటం ఎందుకు? అయోధ్యలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చినప్పటినుండి నేటి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం వరకూ మొత్తం ప్రధానీ మోదీ అధికార పర్యవేక్షణ లోనే ఈ కార్యక్రమం అంతా జరుగుతుంది.ఇప్పుడు వారు రావటం లేదు,వీరు రావటం లేదు అనే చర్చలెందుకు? "భగవంతుణ్ణి దర్శించు కోవాలీ అంటే కూడా దైవ అనుగ్రహం ఉండాలని" పెద్దలంటారు."శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని" లోకోక్తి.

మత సంబంధిత విషయాలు కార్యక్రమాలు సాధారణంగా ఆధ్యాత్మికవేత్తలు,మత సంబంధిత గురువులూ,పీఠాధి పతుల పర్యవేక్షణలో జరుగుతుంది. ప్రభుత్వాలు లాంఛనంగా ఆయా కార్యక్రమాల, ఉత్సవాల సమయంలో భక్తులకు ఇబ్బంధి కలగ కుండా పారిశుద్య కార్యక్రమాలు, శాంతి భద్రతల పర్యవేక్షణ, భక్తులకు తోపులాటల వల్ల ఇబ్బంది కలగకుండా చూస్తాయి.అవి కూడా సంబంధిత ఆలయం ఉత్సవ కమిటీ కోరికమేరెకే జోక్యం చేసుకుంటాయి. మత,ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగటం ఒక రకంగా లౌకిక రాజ్యాంగానికి విరుద్ధం. కార్యక్రమంలో మోదీ వ్యక్తిగత ఇమేజ్ నుపెంచటానికి రానున్న రెండు మాసాల్లో వచ్చే ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ హడావుడి జరుగుతుంది అనే విమర్శలు వస్తున్నాయి.

దైవ కార్యాన్ని ఎవరైనా చేపట్టవచ్చు.కానీ ఇక్కడ కార్యక్రమాలు మాత్రం బీజేపీ, సంఘ పరివార్ కార్యకర్తల తంతుగా మారింది. దీనికి మొత్తం మూల కారకుడు ప్రధాన మంత్రి మోదీ మాత్రమే అన్నట్టు పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటం జరుగుతుంది అనే, విమర్శ మీడియాలో ప్రధానంగా వినవస్తున్నాయి. ఈ ప్రచారం ఎంతవరకు దారితీసిందీ అంటే 1990లో రథ యాత్రను ప్రారంభించి అయోధ్యను రామ జన్మభూమిగా దేశ రాజకీయాలలోకి తీసుకువెళ్ళిన ఆనాటి బీజేపీ అగ్రనేత లాల్ కృష్ణ అద్వానీ,మురళీ మనహోర జోషిలనే ఆ ప్రధాన భూమికనుండి కనుమరుగు చేసేంత వరకు వెళ్ళాయనీ అనేక విమర్శలు హోరెత్తుతున్నాయి. అయితే ఈ విమర్శల దాడినుంచి తప్పించు కోవటానికి ఆయనను మొదట రావద్దని చెప్పిన పెద్దమనుషులే ఆయనను రప్పించి, 'ఈ మహత్కార్యానికి ఆ శ్రీ రామ చంద్రుడే మోడీని ఎన్నుకున్నాడని' ఆయనతోనే చెప్పించేంత వరకు వార్తలు వినవస్తున్నాయి. రానున్న రోజుల్లోనూ ఈ విమర్శలు ప్రతి విమర్శలు ఎంత దూరం వెళతాయో వేచిచూడాలి. ప్రస్తుతం ఈ ఉత్సవం కన్నుల పండుగగా విజయవంతం కావటానికి ఆర్ఎస్ఎస్,బీజేపీ నాయకులు, కార్యకర్తలు,స్వచ్ఛంధ సంస్థలు దేశ,విదేశాలలో నలుమూలలా అక్షింతలు పంచుతూ, ముఖ్యమైన వారికి అందమైన ఆహ్వాన పత్రికలు పంపిణీ చేస్తున్నారు.

మతాన్ని,రాజకీయాలను వేరువేరుగా చూడాలి ఆ రెండింటినీ ఒకే గాటన కట్టకూడదని భారత రాజ్యాంగ సూత్రాలు నిర్దేశించాయి. కమ్యూనిస్టు పార్టీలు మొదటి నుండీ ఇదే నియమాన్ని తూ.ఛా తప్పకుండా పాటిస్తున్నాయి. కాంగ్రెస్, శివసేన, త్రుణమూల్ కాంగ్రేస్ బీఆర్ఎస్ సమాజవాద పార్టీ, వైసీపీ,ఆఫ్ వంటి వివిధ పార్టీలు వివిధ సమయాల్లో వివిధ రకాలుగా భిన్న వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఆ పార్టీల నాయకుల పైన,వ్యక్తులపైన సంఘపరివార్ ప్రతిస్పందనలు కూడా విభిన్నంగానే ఉంటున్నాయి. కాంగ్రెస్‌పైన, సైద్ధాంతికంగా పరస్పరం ప్రత్యర్థులైన కమ్యూనిస్టుల పైనే తీవ్రంగా విమర్శలు వస్తున్నాయి. కొందరు కాంగ్రెస్ నేతల మాటలు విభిన్నంగా ఉంటున్నాయి. ఏదోసాకులు చెప్పినట్లు బీజేపీ కార్యక్రమంలా జరుగుతున్నందు వల్లే తాము వెళ్లడం లేదని చెప్పారు.వారిలో కొందరు అసలు అయోధ్య స్థలం తాళాలు తీసిందే తాము గనక ఈ ఘనత తమకే దక్కాలని వాధిస్తున్నారు. కొందరూ, మేమంతా హిందువులమే అందుకు మీ అనుమతి,పెత్తనం ఏమిటన్నది మరో ప్రశ్న వినిపిస్తుంది.దాదాపు మమతాబెనర్జీ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.మరికొందరు కాంగ్రెస్, ఈ ఉత్సవంలో పాల్గొనకపోవడం పెద్ద తప్పు చేసిందని కామెంట్ చేశారు. నెహ్రూ తరువాత లౌకిక వాదాన్ని అదే స్థాయిలో నిష్టతో తదనంతర కాంగ్రేస్ నాయకులు కొనసాగించటంలో తప్పుటడుగులు వేశారు. అందుకే నేడు "కాంగ్రేస్ మత వాదీ కాదూ, లౌకిక వాదీ కాదు" అనే నిందను మోస్తూ రెంటికీ చెడింది. ఇక ప్రాంతీయ పార్టీల అభిప్రాయాలలో నిక్కచ్చిగా తాము లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నామని చెప్పుకోలేని స్థితికి నెట్టబడ్డాయి.

హిందూ ధర్మ రక్షకులు శంకర పీఠాధిపతుల అభిప్రాయం ఏమిటి?

రాజకీయ పార్టీలూ, వాటి నాయకులు ఏం మాట్లాడినా ప్రజలు పెద్దగా వాటిని సీరియస్ గా పట్టించుకోరు. కానీ సనాతన హిందూ ధర్మ పరిరక్షకులు ఆ ధర్మానికే ప్రతీకలుగా పరిగణించబడే నలుగురు శంకర పీఠాల మహాచార్యులు(అవి ముక్తేశ్వరానంద, నిశ్చలానంద సరస్వతి, సదానంద సరస్వతి,భారతీ తీర్థ) ఈ మహోత్సవానికి రాలేమని ప్రకటించారు. అందుకు వారు చెప్పే కారణాలు కేవలం శాస్త్ర బద్ధమైనవి. ఆలయం సంపూర్ణంగా నిర్మాణం కాలేదనీ పూర్తి కావటానికి మరో సంవత్సర కాలం పడుతుంది. ఈ స్థితిలో రామమందిర ప్రాణ ప్రతిష్టకు శాస్త్ర బద్ధంగా ఆస్కారం లేదని వారు హితబోధ చేస్తున్నారు. మరి కొందరు సాదువులు, యోగీశ్వరులు అసలు మసీదు శిథిలాల మీద ఆలయ నిర్మాణం చేయటం శాస్త్ర విరుద్ధమనీ ప్రకటించారు. మరికొందరు పూజాది కాలు మోడీ లాంటి రాజకీయవేత్త నిర్వహించడానికి అర్హత లేదనీ తమతమ కోణాల్లో అభ్యంతరాలు ప్రకటించారు. మరి కొందరు రాబోయే ఎన్నికలలో రాజకీయ లబ్ధి పొందటాని శాస్త్రబద్ధంకాని, జోతిష్య శాస్త్రం, పంచాంగం ప్రకారం మంచి ముహూర్తాలు కూడా లేని తేదీలను ఎంచుకోవటం కూడ శాస్త్రబద్ధం కాదని వారు వాధిస్తున్నారు. పూర్తిగా రాజకీయ, ఎన్నికల అవసరాలే మోదీని ఈ కార్యక్రమాన్ని వేగంగా నిర్వహించటానికి పురికొల్పుతున్నాయి. అంతేకానీ ఆయనకు ధర్మాధార్మాలతో పనిలేదు అని కొందరు విమర్శకులు అంటున్నారు. తమాషా ఏమంటే , ఇప్పటి వరకు ప్రతిపక్షాలపై ఇంతగా విరుచుకుపడిన బీజేపీ, సంఘ్ పరివార్ సంస్థలు, దాని ప్రతినిధులు ఈ ధర్మ సంరక్షకులైన శంకర పీఠం అధిపతుల అభిప్రాయాల విషయంలో శుక్రవారం వరకు అసలు ఆ వూసే ఎత్త లేదు. స్వాముల మాటలు, వారి అభ్యంతరాలు తాము వినవట్టే నటించారు. కానీ ఆదివారం 13న అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్టకు తాము హాజరుకాబోమని ఆ కార్యక్రమం పూర్తిగా రాజకీయ కార్యక్రమాల్లో ఉందని నలుగురు శంకరాచార్యులు చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి నారాయణ రాణి శనివారం విమర్శలు గుప్పించారు. అసలు హిందూ మతానికి శంకరాచార్యులు చేసిన సేవ ఏమిటి అని ప్రశ్నించారు? ప్రధాని మోదీ బిజెపిని రాజకీయ దృష్టితో చూస్తున్నారు. అన్నారు అయితే వెంటనే.నారాయణ రాణీ వ్యాఖ్యలపై అదివారం దేశంలో నలుమూలల నుండి విమర్శలు వెల్లువెత్తాయి. ఆయను వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలని, దీనిపై బిజెపి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని శివసేన యుపిటి డిమాండ్ చేసింది. నారాయణ రాణికేంద్ర మంత్రిగా మొత్తం హిందూ మతాన్ని అవమానపరిచారని అన్నారు. మంత్రి వ్యాఖ్యలపై బిజెపి బాధ్యత వహించాలని శరత్ పవర్ ఎన్సీపీకి చెందిన ఎంపీ సుప్రియ సురే కోరారు. ఈ వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ సభ్యులు ముంబైలోని నారాయణ పార్టీ కార్యాలయం ఎదుట కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అందుకే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య భారత పరిణామక్రమంలో అయోధ్య రామమందిర ఘట్టాన్ని చాలా నిశితంగా విమర్శనాత్మకంగా పరిశీలించవలసి వుంటుంది. లౌకిక భావాలు గల వారెవరైనా దీన్ని యథాలాపంగా భావిస్తే పొరబాటవుతుంది. హిందూమతం వేరు, హిందూత్వ రాజకీయం వేరు, ఆ రాజకీయం రాజ్యం చేయడం వేరనే స్పష్టత కోల్పోకూడదు. నడుస్తున్నది మోడీ రాజ్యమే గానీ,రామరాజ్యం కాదని అందరూ గుర్తించక తప్పదు.

వరంగల్, 9849328496

సీఎండీ దృష్టికి బోలెడు సమస్యలు

సింగరేణి సీఎండీగా ఐఆర్ఎస్ అధికారి, అతి సామాన్యుడుగా పేరున్న, సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్ ఎన్.బలరాం నియామకం కావడం ఈసారి అత్యంత ప్రాధాన్యత గల విషయం అయిపోయింది. సింగరేణిలో యూనియన్ ఎన్నికలు జరగడం, బలరాం సీఎండీగా నియామకం కావడం, దాదాపు ఏకకాలంలో జరిగడం వల్ల ఎన్నికల ఫలితాల కన్నా సీఎండీ నియామకంకే ఎక్కువ ప్రాధాన్యత కనిపించింది. మీడియాలోనూ ఇదే విషయం ఎక్కువ ప్రచారం జరిగింది.దీనికి తోడు సీఎండీ బలరాం కూడ సింగరేణి అంతా కలియ తిరిగారు. ఓపెన్ కాస్ట్, భూగర్భ గనులు సందర్శించి స్వయంగా కార్మికులతో చర్చించి సమస్యలు తెలుసుకున్నారు. క్యాంటిన్‌లో కార్మికులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. ఆసుపత్రి వెళ్లి అక్కడ సౌకర్యంలు పరిశీలించారు. గోదావరిఖని ఆసుపత్రిలో ప్రమాదం జరిగి చికిత్స పొందుతూ ఒక మైనింగ్ సర్దార్ మరణించిన విషయం మీద సీఎండీ బలరాం చాలా సీరియస్‌గా స్పందించారు. ట్రీట్మెంట్ పొందుతున్న వ్యక్తిని కాపాడలేని పరిస్థితి ఎందుకు వచ్చింది? అసలు ఏం జరిగింది? ఆసుపత్రిలో సౌకర్యల కొరత ఉందా? పేషెన్ట్ పట్ల నిర్లక్ష్యం ఏమైనా జరిగిందా? అనే అన్ని కోణాలు పరిశీలించాల్సి ఉన్నది. వైద్య విభాగంలో మంచి సౌకర్యాలు,మందులు, వైద్యులు, వైద్య నిపుణుల కొరత విషయంలో శ్రద్ద తీసుకోవాలి. సింగరేణిలోని అన్ని ఏరియాలలో ఆసుపత్రులు, డిస్పెన్సరీలపై దృష్టి పెట్టి ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలి. ఓపెన్ కాస్ట్ గనుల్లో చాలా చోట్ల గతుకుల రోడ్లు, లైటింగ్ కొరత ఉన్నది. రాత్రులలో వెలుగు అక్కడ వాస్తవానికి పగలు మాదిరి ఉండాలి. రోడ్డు వెడెల్పు ఉండాలి, ఎదురుదురు వాహనాలు వెళ్లే విధంగా మధ్యలో గ్యాప్‌లాంటి మైనింగ్ నిబంధనల ప్రకారం మిషన్లు, భారీ వాహనాలు తిరిగే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. పని స్థలాల్లో ను మైనింగ్ నిబంధనల ప్రకారం సౌకర్యాలు ఉండాలి. చాలా వరకు సింగరేణిలోని భూ గర్భ, ఓపెన్ కాస్ట్ గనుల్లో మైనింగ్ రూల్స్, యాక్ట్‌లను వైలేట్ చేస్తున్న ఆరోపణలు ఉన్నాయి. సహజంగా నైట్ డ్యూటీ చేయడం అంటేనే ప్రకృతికి విరుద్ధంగా, పడుకునే సమయంలో బలవంతంగా మన శరీరంను రాత్రి శ్రమ కు సిద్ధం చేయడమే అవుతుంది, కాబట్టి కనీసం రెండుసార్లు నైట్ షిఫ్ట్ కార్మికులకు క్యాంటిన్ ద్వారా చాయ్, కాఫీ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎక్కువ ప్రమాదాలు నైట్ షిఫ్ట్‌లో జరుగుతుంటాయి కాబట్టి, వాటిని కొంత అయినా, మంచి వెలుతురు ఇచ్చి, రోడ్లు వెడెల్పు చేసి ఇస్తే ప్రమాదాలు తగ్గుతాయి. ఈ విషయం పైనను సీఎండీ దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలి. క్యాంటిన్‌లలో ఎప్పటికి యో పాత మెనూలు ఉన్నాయి. కొంత సబ్సిడీని పెంచి, మంచి తినుబండారాలను తయారు చేయాలి. మెనూ ను ఎప్పటికప్పుడు మార్చడం వల్ల కొంత కార్మికులలోనూ, మన క్యాంటిన్ లోనూ అన్ని రకాల టిఫిన్స్ లభిస్తాయనే అభిప్రాయం వస్తుంది. ఆ దిశన సీఎండీ యోచించాలి. సీఎండీ బలరాంపై కార్మికులు చాలా ఆశలు పెట్టుకున్నారు. సీఎండీ ఆకస్మిక పర్యటనలు కార్మికులకు, సంస్థకు ఉపయోగకరంగా ఉండాలి, ఉంటాయి, అని సీఎండీ రుజువు చేయాలి! సంస్థకు కొత్తగనులు తీసుకుని రావడం, విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని, 70 మిలయన్స్ బొగ్గు ఉత్పత్తిని, రవాణాను పెంచాలని సీఎండీ కృషి చేస్తున్నారు. గత 15 రోజుల్లో ఇందులో ప్రగతి కనిపిస్తుంది. కార్మికుల్లో సీఎండీ బలరాం పర్యటనల ప్రభావం చాలా కనిపిస్తున్నది. అర్ధరాత్రి గోదావరిఖనిలో సీఎండీ ఆకస్మికంగా పర్యటించడం ఇది సింగరేణి చరిత్ర లో మొదటిసారిగా కార్మికుల్లో చర్చ ఉన్నది. సీఎండీ సామాన్యుడిగా ప్రతీ విషయం మీద ఒక సంపూర్ణ అవగాహనతో ముందుకు వెళుతున్నారు. సింగరేణి సంస్థ ఒక బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ ఉత్పత్తి సంస్థ, ఉత్పత్తితోనే, సంక్షేమం ముడిపడి ఉంటుంది. ప్రొడక్షన్ కూడ ఆక్సిడెంట్ ఫ్రీగా ఉండాలి! ప్రమాద రహిత ఉత్పత్తి కోసం సీఎండీ బలరాం కృషి చేస్తున్నారు. అయన పవిత్రమైన ఆశయం నెరవేరాలని ఆశిద్దాం!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

చిరుకాంక్ష

నూతన సంవత్సరం
నవ్య ఆశలు ఆశయాల
చిగురు తొడిగి
అనుసరణ మార్గంలో
మొగ్గయై బాధ్యత
బరువుల అనుసంధానమై
లక్ష్యసాధనదిశగా ఎదిగి
పొందే ఫలాలు ఫలితాల్లో
ఒదిగి పూచే పూవై
అందరి మంచిని కోరి
సర్దుబాటు ఫలంలో
అందరి హృదయాల్లో పండై
విరిసిన వసంతంమై
కలకాలం సాగే ప్రవాహంమై
గతించిన వర్షంలోని చేదు
అనుభవాల గుణపాఠంతో
వెలిసిన వర్షంలా
అలసటల ఘర్మజల
చినుకులు ఒడిసిపట్టి
అందరికి ఆనందాలు పంచి
ఒకింత శ్రద్ధను ఆరోగ్యంపై పెంచి
జంకు ఫుడ్డు జోరు తగ్గించి
స్వయంపాకం అలవోకగా
అమలు చేసుకొనేతనం
తరం తరం నిరంతరంగా సాగించి
ఆయుప్రమాణం మనశ్శాంతిమనుగడలతో
చెరుకురసంలా
కాసులకాంతితో కొత్త పయనం
నవవత్సరంలో ఆనందంగా
సాగాలని చిరుకాంక్ష .

సంధ్య సుత్రావె,9177615967

ప్రయాణం

సుఖం దుఃఖం
రెండు జీవన
అంతర్భూత
వాహికలు
కర్మ గరిమ నాభి
కర్త క్రియలు
వాటి బాహులు
సంఘచక్ర చలనం
స్థితి చలన శక్తి
చోదకాలు
అందులో అన్నీ
అంతర్జీవాలు
ముందు వెనుక
వెనుక ముందు
అందరి ప్రయాణం

రేడియమ్.
9291527757

ఎవ్వరా వీళ్ళంతా...

పండను దండగా మార్చేశారు
పనిపాట లేకుండా
జులాయిగా తిరిగేశారు
కుక్కట పురాణం
పారాయణం చేశారు
కోడికత్తులు సిద్ధం చేసేశారు
కోడి పందేలు నిషేధం అని
చట్టం కోడై కూసినా
బేఖాతార్ అనేశారు
పలానాటి నాగమ్మ
వారసులు అన్నారు
కాకి, నెమలి రకరకాల
పుంజులను మేపారు
పందెం బరులు సిద్ధం చేసిన
బడా చోరులు మేమే అన్నారు
కోటల్లో కిలం వదిలించు కున్నారు
తాళి బొట్టు సైతం తాకట్టు
పెట్టేశారు
చిత్తు చిత్తుగా తాగేశారు
గుండాట పేకాట వ్యసనాల్లో
మునిగి తేలారు
అప్పుల ఊబిలో చిక్కారు
సంసారాన్ని వీధిలో పడేశారు
ఎవ్వరా వీళ్ళంతా..

గాదిరాజు రంగరాజు
న్యూ జెర్సీ, అమెరికా

తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల బలోపేతం

తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి, నిధుల లేమితో కొట్టుమిట్టాడిన విశ్వవిద్యాలయాలు నేడు పూర్వ వైభవ దిశగా అడుగులు వేస్తున్నాయి. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఆలోచనలు చేస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాలన చేసే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టారు.

రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి ఆమడ దూరంలో కొట్టుమిట్టాడుతున్నాయి.2001 నుండి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన విశ్వవిద్యాలయాలు బోధన బోధనేతర విద్యార్థి చేపట్టిన సాహసోపేతమైన ఉద్యమం నేడు తెలంగాణ రాష్ట్ర సాధనకు దోహదపడిందనే చెప్పాలి. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు 2014 బోధన పరిశోధన అభివృద్ధి అన్ని రంగాలలో ముందు వరుసలో ఉన్న విశ్వవిద్యాలయాలు నేడు దీనస్థితిలో కొట్టుమిటాడుతున్నాయి, ఉద్యోగపర్తి లేక విశ్వవిద్యాలయాల బోధన , పరిశోధన పూర్తిగా అడుగంటి పోయింది గత పది సంవత్సరాలుగా యూనివర్సిటీలను పట్టించుకోనులేని ప్రభుత్వం ఉండడంవల్ల యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. ఉస్మానియా కాకతీయ విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలోనే పెద్ద విశ్వవిద్యాలయాలుగా పేర్కొనబడతాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయం 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని చరిత్ర సృష్టించిన విశ్వవిద్యాలయంగా, ఇందులో చదువుకున్న ఎంతోమంది మేధావులు ఉన్నతమైన స్థానాలలో ముఖ్యంగా రాజకీయ ఆర్థిక సామాజిక శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్నారని చెప్పాలి ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన యూనివర్సిటీలను గత టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపను పోలేదు. విశ్వవిద్యాలయాలను రాజకీయ వేదికలుగా చేసుకొని గత ప్రభుత్వం యూనివర్సిటీలలో పోలీసుల మోహరంపు విద్యార్థుల సామాజిక హక్కులను కూడా కాలరాసే విధంగా విశ్వవిద్యాలయాల ఉపకులపతులు అనుసరించిన విధానం వర్ణాతీతం. గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పోలీసుల క్యాంపులు ప్రతి విషయానికి కూడా విశ్వవిద్యాలయంలో అధికారులు పోలీసులను పిలిపించి విద్యార్థులు ఎలాంటి హక్కుల కోసం ఉద్యమించకుండా కట్టడి చేసినారు. కనీసం విద్యార్థుల సభలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి కూడా అధికారులు పర్మిషన్ ఇవ్వకపోవడం ప్రతి చిన్న విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకుపోయే విధంగా పోలీసులు వ్యవహరించిన తీరు అనేక విమర్శలకు దారి తీసింది. ఇప్పటికీ నిత్యం క్యాంపస్లలో పోలీసుల పహారా కొనసాగుతుంది. విశ్వవిద్యాలయంలో ఉద్యోగులు విద్యార్థుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోవడానికి నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి కూడా స్వేచ్ఛ లేకుండా పోయిందని విద్యార్థులు ఉద్యోగస్తులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గత ప్రభుత్వం చేపట్టిన నిరంకుశ పరిపాలన వ్యవస్థను విడనాడి మానవ హక్కులను గౌరవించే విధంగా విశ్వవిద్యాలయాలలో పోలీసుల జోక్యం లేకుండా తగు చర్యలు చేపట్టాలని సవిద్యాలయంలో మేధావులు విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు చర్చించకుండా కేవలం పోలీసులచే నోరు మూయిస్తున్నారని పలు విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల పరిస్థితులను పరిశీలించి ఎందుకు చేపట్టాల్సిన కార్యచరణ ప్రణాళికను రూపొందించుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏం జరుగుతుందన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇవ్వాలని విశ్వవిద్యాల అధికారులను కోరిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పరిస్థితులను చెల్లించి చర్యలు చేపట్టాలని అంటున్నారు బోధన పరిశోధన రంగాలను బలోపేతం చేసే దిశగా నిధుల లేమితో విశ్వవిద్యాలయాలకు 2014 పూర్వం ఉన్న స్థితిలను నెలకొల్పే దిశగా అడుగులు వేస్తుంది. దాదాపుగా విశ్వవిద్యాలయాలు అధ్యాపకుల కొరత ఎదుర్కొంటుంది. వీటి భర్తీ విషయంలో ప్రభుత్వం తూతూ మంత్రంగా, మీది మాటలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని రిక్రూట్మెంట్ చేస్తామని అనేకసార్లు ప్రకటనలు కుమ్మరించిన ఆచరణలో మాత్రం శూన్యం. గత 20, 25 సంవత్సరాలుగా ఒప్పంద అధ్యాపకులు, రోజువారి అధ్యాపకులు బోధన కొనసాగిస్తున్నారు, గడిచిన ఈ పది సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం విద్యను బలోపేతం చేసే దిశగా అడుగులు వెయ్యలేదు.

2) సమస్యల వలయంలో రాష్ట్ర విశ్వవిద్యాలయాలు:

11 విశ్వవిద్యాలయాలు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. 1300మంది గత 25 సంవత్సరాలుగా ఒప్పంద అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. వీరిని శాశ్వత ప్రతిపాదిక గా తీసుకోవాలని గతంలో అనేకసార్లు మాజీ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించి ఇందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అయినా ఆచరణకు నోచుకోలేదు. తెలంగాణ రాష్ట్రం సాధన సమయంలో రాష్ట్రంలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగస్తులు అందరిని శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేస్తామని నాటి మంత్రి ప్రకటించిన విషయం అందరికీ తెలిసినదే. కానీ రాష్ట్రం సాధించి తొమ్మిది సంవత్సరాలు గడిచినప్పటికీ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను పర్మినెంట్ చేయకపోవడం శోచనీయమని పలువురు మేధావులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. జూనియర్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను శాశ్వత ప్రాతిపదికన నియమించుటకు ఏప్రిల్ 30వ తేదీ సచివాలయం ప్రారంభ సమావేశంలో మొదటి ఫైల్ పై సంతకం చేసిన మాజీ ముఖ్యమంత్రి విశ్వవిద్యాలయా లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల విషయం అందులో లేకపోవడం చాలా వరకు బాధ కలిగిన విషయం చెప్పకనే చెబుతున్నాం. తెలంగాణ ఉద్యమ సమయంలో తీవ్ర పోరాటం చేసిన తెలంగాణ విశ్వవిద్యాలయాల ఉద్యోగస్తులు ముఖ్యంగా ఒప్పంద ఉద్యోగస్తులు ఎంతగానో ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధనకు అహోరాత్రులు కృషి చేసి పోలీసు నిర్బంధాలను ఎదుర్కొన్నారు. ఇప్పటికీ శాశ్వత ప్రాతిపదికన భర్తీ గాని ఒప్పంద అధ్యాపకులను ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి శాశ్వత ప్రాతిపదికన చేస్తే విద్యాలయాల మనగడ కొనసాగుతుంది.భారత దేశవ్యాప్తంగా 1,057 విశ్వవిద్యాలయాలు విస్తరించి ఉన్నాయి. వీటిలో 54 సెంట్రల్ యూనివర్సిటీలు, 453 స్టేట్ యూనివర్సిటీలు, 126 డీమ్డ్ యూనివర్సిటీలు, 410 ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, ఇతర జాతీయ స్థాయి విద్యా సంస్థలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన తొలి 500 విశ్వవిద్యాలయాల్లో భారతదేశానికి చెందిన 8 యూనివర్సిటీలు, తొలి 1,000 విశ్వవిద్యాలయాల్లో 35 మాత్రమే ఉండడం మన ఉన్నత విద్యాసంస్థల విద్యా ప్రమాణాలను ఎక్కిరిస్తున్నాయి. వైభవంగా విశ్వ విజ్ఞానాన్ని పంచిన గత సరస్వతి విశ్వవిద్యాలయాలు నేడు పలు సవాళ్ళ నడుమ దేవుడు లేని ఆలయాలుగా కృంగి కృశించిపోయే దుస్థితికి చేరడం యువభారతానికి శాపంగా మారతున్నది. ఉన్నత విద్యపై ప్రభుత్వ నిధుల కేటాయింపులు గత దశాబ్దకాలంగా బడ్జెట్‌లో 1.5 శాతం కన్న పెరగడం లేదు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 2,482 కోట్లు ఉండగా, 2022-23లో 2,078 కోట్ల మాత్రమే కేంద్ర విద్యాశాఖ కేటాయించడం విచారకరమే కాదు ప్రమాదకరం కూడా. కేటాయింపులు తగ్గడంతో పాటు 25 శాతం విద్యార్థుల ప్రవేశాలను పెంచడం, అధ్యాపకుల సంఖ్యను మాత్రం పెంచకపోవడం విచారకరం.

సౌకర్యాల లేమితో భారతీయ విశ్వవిద్యాలయాలు:

దీనికి తోడుగా యూనివర్సిటీల్లో పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలకు 8 శాతం నిధుల కోతను విధించడంతో గోరుచుట్టుపై రోకలి పోటులా యూనివర్సిటీ విద్య,

పరిశోధనలు, మౌళిక వసతులు కొరవడి వెలవెలబోతూ, యువతను ఉన్నత విద్యతో ప్రయోజకులను చేసే యజ్ఞంలో విఫలం అవుతున్నాయి. భారతీయ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అర్హతగల అధ్యాపకుల కొరత, లైబ్రరీ నిధుల కోతలతో జర్నల్స్/పుస్తకాల కొరత, జీతభత్యాల చెల్లింపులో జాప్యం, సౌకర్యాల కొరత, తరగతి గదుల్లో అతిగా విద్యార్థుల సంఖ్య, వసతులులేని హాస్టల్స్, పారిశుధ్యలేమి లాంటి అనేక సమస్యలు చుట్టు ముట్టి విద్యాబోధన, పర

మేడారం మహా జాతర పనులు వేగవంతం చేయాలి

- తల్లులకు ప్రత్యేక పూజలు చేసిన మంత్రులు దనసరి అనసూయా సీతక్క, కొండా సురేఖ..
- ఘనంగా సన్మానించి న పూజారులు , దేవాదాయ శాఖ అధికారులు...
- మేడారం మహా జాతర ను అత్యంత వైభవంగా జరపాలి..
- భక్త జన సమీకరణకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటాం

తాడ్వాయి జనవరి 17 (జనంసాక్షి): ములుగు జిల్లా , తాడ్వాయి మండలం , మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి %ఉ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి సీతక్క మరియు పర్యావరణ , అటవీ, దేవదాయ ధర్మదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ దర్శించుకున్నారు.వారికీ ముందుగా పుజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు , ఎండోమెంట్ ఈ వో రాజేంద్రం ఆద్వర్యంలో సమ్మక్క సారలమ్మ పూజారులు , దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో ఆలయ సంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. సమ్మక్కసారలమ్మ అమ్మవార్లకు మంత్రులు ఎత్తు బంగారం సమర్పించారు. సమ్మక్కసారలమ్మ పగిడిద్ద రాజు , గోవిందరాజు , వనదేవత లకు ఇష్టమైన కొబ్బరి కాయలు పసుపు కుంకుమ పూలు పండ్లు (బంగారం) బెల్లం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం మేడారం లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రులు పరిశీలించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ చేపడుతున్నటువంటి పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు , సానిటేషన్ షెడ్ ప్రారంభోత్సవము మరియు పూజార్ల అతిథి గృహ సముదాయ అభివృద్ధి పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విచ్చేస్తున్న భక్త జనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని అన్నారు.అలాగే అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు , తాడ్వాయి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం గిరిజనుల పాత్రముఖ్యం..

బోథ్ జనవరి 17 (జనంసాక్షి): గాంధీ భవన్ లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,జగ్గారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి మున్సూర్ అలీ,రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్య నాయక్,అదిలాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ నరేష్ జాదవ్ కేంద్ర మాజీ మంత్రివర్యులు బలరాం నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు నాయక్ పాల్గొన్నారు.ఈ సమావేశంఎజెండా రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర ఉద్దేశం,లక్ష్యంను ప్రతి గిరిజన కుటుంబానికి చేరవేయడం. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గిరిజన విభాగం ముఖ్యపాత్ర వహించడానికి కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నిర్ణయమే శిరోధార్యం

మరింత ఉన్నతమైన పదవి వస్తుంది

ఇందులో ఆందోళన చెందాల్సిన పనిలేదు

ఎమ్మెల్సీ జాబితాలో పేరు లేకపోవడంపై అద్దంకి దయాకర్

హైదరాబాద్,జనవరి17 (జనంసాక్షి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన పేరు లేకపోవడంపై ఎలాంటి అపోహలు లేదా అనుమానాలు లేవని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం శరోధార్యమని అన్నారు. తన అనుచరులు, అనుయాయులు కూడా ఇది గమనించాలన్నారు. కాంగ్రెస్‌లో తనకు ఇంతకన్నా మంచి పదవి దక్కుతుందని ఆశిస్తున్నానని అన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తన పేరు ఉంటుందని భావించిన ఆ పార్టీ నేత అద్దంకి దయాకర్‌కు షాక్‌నిస్తూ అధిష్ఠానం టికెట్ నిరాకరించిన విషయం పై దయాకర్ స్పందించారు. పార్టీ నిర్ణయం తనకు శిరోధార్యమని స్పష్టం చేశారు. టికెట్ ఇచ్చినా, ఇవ్వకున్నా కార్యకర్తగా పని చేస్తానని అన్నారు. అధిష్ఠానం తనపై పాజిటీవ్‌గా ఉందని.. మరింత మంచి స్థానాన్ని కట్టబెడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఎమ్మెల్సీ అభ్యర్థులను బుధవారం సాయంత్రం కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ పేర్లను ఖరారు చేసింది. దీంతో ఈ ఇద్దరు నేతలు ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. గురువారంతో ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లకు గడువు ముగియనుండగా.. బుధవారం అభ్యర్థులను ప్రకటించింది. అయితే, నిన్నటి వరకు కూడా అద్దంకి దయాకర్‌కే ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం ఖరారు అని ప్రచారం జరిగింది. మంగళవారం నాడు పార్టీ పెద్దలు సైతం అద్దంకి దయాకర్‌కు ఫోన్ చేసి నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారని సమాచారం. దీంతో ఆయన అనుచరులు సంబరాలు చేసు కున్నారు. దయాకర్ కూడా ఆనందం వ్యక్తం చేశారు. కానీ, ఈ సంబరాలు, అనందం గంటల్లో ఆవిరయ్యాయి. కాంగ్రెస్ ప్రకటించిన జాబితాలో దయాకర్ పేరు బదుల మహేష్ కుమార్ గౌడ్ పేరు తెరపైకి వచ్చింది. అయితే అధిష్ఠానం తనకు మరింత మంచి హోదా కట్టబెడుతుందని దయాకర్ భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రాజపాలన అందిస్తున్నదని, కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

ఎమ్మెల్సీ నామినేషన్లకు నేడే చివరి రోజు

- రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్
- అద్దంకి దయాకర్ బదులు మహేశ్ కుమార్ గౌడ్
- పిన్న వయసులో బల్మూరి వెంకట్‌కు అవకాశం

హైదరాబాద్, జనవరి 17 (జనంసాక్షి): ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లకు గురువారంతో గడువు ముగియనుంది.రెండు స్థానాలకు విడివిడిగా నోటిఫికేషన్లు విడుదల కావడంతో రెండు పదవులకు విడివిడిగా ఎన్నికల ప్రక్రియ జరుగనుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్‌కు మాత్రమే ఎమ్మెల్సీ పదవులను గెల్చుకునే అవకాశం ఉంది. రెండు పోస్టులకు కాంగ్రెస్ అధిష్టానం తమ అభ్యర్థులను అదికారికంగా ప్రకటించింది.కాంగ్రెస్ పార్టీ మార్క్ ట్విస్టులు ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా ఖరారులో కనిపించాయి. ఎమ్మెల్యే కోటాలో రెండు స్థానాలకు అద్దంకి దయాకర్, బలమూరి వెంకట్ పేర్లను ఖరారు చేసినట్లుగా మంగళవారం వారికి ఏఐసీసీ నుంచి సమాచారం వచ్చింది. అయితే బుధవారం విడుదలయిన జాబితాలో మాత్రం బలమూరి వెంకట్ తో పాటు మహేష్ కుమార్ గౌడ్ పేరు ఉంది. దీంతో అద్దంకి దయాకర్‌కు షాక్ తగిలినట్లయింది. అద్దంకి దయాకర్ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లేదా వరంగల్ ఎంపీ టిక్కెట్ ఇస్తారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ పేర్లను ఖరారు చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటన విడుదల చేసింది. గురువారంతో ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లకు గడువు ముగియనుండగా.. బుధవారం అభ్యర్థులను ప్రకటించింది. అయితే, చివరి వరకు కూడా అద్దంకి దయాకర్‌కే ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం ఖరారు అని ప్రచారం జరుగగా.. తాజాగా సీన్ రివర్స్ అయ్యింది. అంతేకాదు.. మంగళవారం నాడు పార్టీ పెద్దలు సైతం అద్దంకి దయాకర్‌కు ఫోన్ చేసి నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారని ప్రచారం సాగింది. దీంతో ఆయన అనుచరులు సంబరాలు చేసు కున్నారు. దయాకర్ కూడా ఆనందం వ్యక్తం చేశారు. కానీ, ఈ సంబరాలు, అనందం గంటల్లో ఆవిరయ్యాయి. కాంగ్రెస్ ప్రకటించిన జాబితాలో దయాకర్ పేరు మిస్ అయ్యి.. మహేష్ కుమార్ గౌడ్ పేరు తెరపైకి వచ్చింది. ఎమ్మెల్యే కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికకు అసెంబ్లీ కార్యదర్శి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. నామినేషన్ల గడువు గురువారంతో ముగియనుండగా.. 29న రెండు స్థానాలకు పోలింగ్ జరుగనుంది. పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ నిర్వహించి.. ఫలితాలను ప్రకటిస్తారు. ఒకవేళ ఇద్దరు మాత్రమే నామినేషన్ వేస్తే..ఏకగ్రీవం అయ్యే ఛాన్స్ ఉంది.

సిరిసిల్ల కార్మికులకు బతుకమ్మ బకాయిలు

వెంటనే చెల్లించి ఆదుకోవాలని సిఎంకు బండి లేఖ

కరీంనగర్, జనవరి 17 (జనంసాక్షి): సిరిసిల్ల కార్మికులకు బతుకమ్మ బకాయిలు చెల్లించి ఆదుకోవాలని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు.బతుకమ్మ చీరల బకాయిలు రూ.220 కోట్లు ప్రభుత్వం చెల్లించకపోవడంవల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే బకాయిలు చెల్లించాలన్నారు. ప్రత్యేక చొరవ తీసుకొని భారీగా ప్రభుత్వ ఆర్డర్లను ఇచ్చి చేనేత కార్మికులను ఆదుకోవాలన్నారు. ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతోన్న సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉందని, ఈ రంగంపై ఆధారపడ్డ 20 వేల మంది కార్మికులు కష్టాల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ గత ఏడేళ్లుగా ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధారపడి మనుగడ సాగిస్తోంది. 'వర్క్ టు ఓనర్' పథకానికి నిధులు మంజూరు చేసి సంపూర్ణంగా అమలు చేయాలి. మరమగ్గాల ఆధునికీకరణకు అవసరమైన నిధులు కేటాయించండి. మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపితే కేంద్రం దృష్టికి తీసుకెళతానఅని బండి సంజయ్ పేర్కొన్నారు.

టోల్‌ప్లాజాల వద్ద భారీగా రద్దీ

తిరుగు ప్రయాణాలతో రోడ్లన్నీ కిటకిట

హైదరాబాద్,జనవరి17 (జనంసాక్షి): సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్లలెలకు వెళ్లిన ప్రజలు మళ్లీ పట్నం బాట పట్టడంతో రహదారుల్లో రద్దీ ఏర్పడింది. పలు మార్గాల్లో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పండుగ సెలవులు ముగియడంతో హైదరాబాద్ నగరానికి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌కు వచ్చే రహదారులపై ఉన్న టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీ పెరిగింది. ముఖ్యంగా ఆంధ్రా ప్రాంతం నుండి వేల వాహనాల్లో ప్రజలు హైదరాబాద్ చేరుకుంటున్నారు. దీంతో విజయవాడ-హైదరాబాద్ రహదారిపై ఉన్న టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ భారీగా పెరిగింది. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద హైదరాబాద్ వైపు 10 టోల్ బూత్‌లను అధికారులు ఓపెన్ చేశారు. అదేవిధంగా కేతేపల్లి మండలం కొర్లపాడ్ టోల్ ప్లాజా వద్ద 8 బూత్‌లు ఓపెన్ చేశారు. ఫాస్టాగ్ సిస్టం ద్వారా సెకన్ల వ్యవధిలోనే వాహనాలు టోల్ గేట్ దాటుతున్నాయి. సూర్యాపేట, ఘట్ కేసర్ టోల్ ప్లాజా వద్ద ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చే వాహనాల వల్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని పోలీసులు చెబుతున్నారు. ఘట్ కేసర్ టోల్ ప్లాజా వద్ద మొత్తం 12 బూత్?లకుగానూ 6 బూత్?లను హైదరాబాద్ వైపు తెరిచారు. జనగామ, వరంగల్, నిజామాబాద్, సిద్దిపేట్, విజయవాడ, కర్నూల్, ఘట్ కేసర్ టోల్ ప్లాజా మీదుగా వాహనాలు హైదరాబాద్ చేరుకుంటున్నాయి. ట్రాఫిక్ నియంత్రణకు రాచకొండ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అండర్ పాస్‌లు లేని చోట, క్రాసింగ్‌ల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు.

ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం

వివరాలు సేకరించి సమస్యలు అధ్యయనం చేస్తాం

అన్ని అంశాలపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తం

ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి

హైదరాబాద్,జనవరి17 (జనంసాక్షి): ధరణి కారణంగా భూసమస్యలు పెరిగాయని, వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కిసాన్ కాంగ్రెస్ కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడు, ధరణిపై ఏర్పాటైన కమిటీ సభ్యుడు కోదండరెడ్డి చెప్పారు. సచివాలయంలో ధరణి పోర్టల్, రైతులకు కలుగుతున్న ఇబ్బందులపై కమిటీ రెండో సమావేశం జరిగింది. ప్రధానంగా గ్రామాల్లోని సామాన్య రైతులు ధరణి విషయంలో పడుతున్న ఇబ్బందుల పరిష్కారం చూపడంపై కమిటీ దృష్టి సారించిందని కోదండ రెడ్డి చెప్పారు. ఎంతకూ తెగని భూముల పంచాయితీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపైనా త్వరలోనే కమిటీ ప్రభుత్వానికి పలు సూచనలు చేయనుందన్నారు. ధరణి సాఫ్ట్ వేర్ ఏమిటి.. ధరణిలో ఇప్పటి వరకు జరిగిన మార్పులు, చేర్పులపైనా కమిటీ సమగ్రంగా వివరాలు తెప్పించు కొని ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు. భవిష్యత్తులో సమస్యలు రాకుండా ఉండేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి పరిష్కార మార్గాలు కనుగొంటామని అన్నారు. ధరణి పేరుతో రైతులకు అనేక సమస్యలు తెచ్చిపెట్టిందని కోదండరెడ్డి ఆరోపించారు. ధరణి సమ స్యలపై కమిటీ మెంబర్లు.. అధికారులకు సమాచారం అడిగారు. ఇందుకుగానూ వారు సీసీఎల్ఏపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ధరణితో వచ్చిన భూ సమస్యల పరిష్కారం బుధవారం నుంచే ప్రారంభమైనట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సీసీఎల్ఏ కార్యాలయంలో రాబోయే సమావేశాలు ఉంటా యన్నారు. కోదండ రెడ్డి మాట్లాడుతూ.. 'ధరణిలో సమస్యలు గుర్తించే పని మొదలైంది. ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తాం. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా మా కమిటీ పని చేస్తుంది. వచ్చే సోమవారం సీసీఎల్ఏ భేటీ తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తాం. పోర్టల్‌లో 35 సమస్యలు న్నట్లు గుర్తించాం. ధరణి స్థానంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం పెట్టిన ప్రపోజల్‌పై అధ్యయనం చేయాల్సి ఉంది' అని అన్నారు. సోమవారం రోజున కమిటీ మూడో సమావేశం సీసీఎల్ ఏ ఆఫీసులో జరుగుతుం దని, ఆ రోజు తాము తీసుకోబోయే చర్యలపై వెల్లడిస్తా మని కోదండరెడ్డి తెలిపారు. సమావేశంలో ధరణి కమిటీ కన్వీనర్‌గా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ , మాజీ ఐఏఎస్ రేమండ్ పీటర్, భూ చ ట్టాల నిపుణుడు సునీల్, విశ్రాంత స్పెషల్ గ్రేడ్ డిప్యూ టీ కలెక్టర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బు రాజకీయం జోగురామన్నదే

డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి విమర్శ

ఆదిలాబాద్,జనవరి17 (జనంసాక్షి): అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజా సేవా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డబ్బు కోసమే పార్టీ మారినట్లు మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న చేసిన వ్యాఖ్యలను ఖండించారు. డబ్బు కోసం రాజకీయం చేసిన చరిత్ర రామన్నదే అన్నారు. రిమ్స్ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను అమ్ముకున్నారని ఆరోపించారు. అమ్ముడు పోయారన్న వ్యాఖ్యలపై దీపాయిగూడలోని హనుమాన్ మందిరంలో ప్రమాణం చేయడానికి రావాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, జంగు పటేల్, భోజారెడ్డి, సుజాత్ అలీ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ తమిళిసై ఎక్స్ హ్యాక్

దర్యాప్తు చేపట్టిన పోలీసులు



హైదరాబాద్,జనవరి17 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ట్విట్టర్ (ఎక్స్) అకౌంట్ హ్యాక్‌కు గురైంది. సైబర్ నేరగాళ్లు గవర్నర్ ట్విట్టర్ అకౌంట్‌ను హ్యాక్ చేసినట్లు రాజ్ భవన్ అధికారులు వెల్లడించారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఇటీవలే దేశంలోని పలువురు ప్రముఖుల ఎక్స్ ఖాతాలు హ్యాక్‌కు గురవుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోషల్ మీడియా అకౌంట్ హ్యాక్ అయ్యింది. గతంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ ఖాతా కూడా హ్యాక్‌కు గురైంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ట్విట్టర్ ఖాతా కూడా హ్యాక్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు గవర్నర్ ఎక్స్ ఖాతా హ్యాక్ అవడం తీవ్ర కలకలం రేపుతోంది.

హిట్ అండ్ రన్‌కు వ్యతిరేకంగా ర్యాలీ

ఆదిలాబాద్,జనవరి17 (జనంసాక్షి): కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న హిట్ అండ్ రన్ చట్టానికి వ్యతిరేకంగా ఆదిలాబాద్‌లో లారీ డ్రైవర్లు, క్లీనర్ల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ చట్టం వల్ల నిరుపేద డ్రైవర్లు ఇబ్బందులకు గురవుతారని ఆ సంఘం నాయకులు తెలిపారు. హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టారు.

ఉట్నూరులో ఇంటర్ లీగ్ పోటీలు

ఆదిలాబాద్,జనవరి17 (జనంసాక్షి): ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో బుధవారం ఇంటర్ లీగ్ సొసైటీ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గిరిజన, సాంఘీక, బీసీ,జనరల్, మైనారిటీ సొసైటీలకు చెందిన 5వేల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, అనిల్ జాదవ్ లు ప్రారంభించారు. ఈ క్రీడోత్సవానికి గిరిజన సంక్షేమ కార్యదర్శి వెంకట్ నర్సింహారెడ్డి, ఐటీడీఏ పీవో చాహత్ బాజ్ పై, సాంఘీక సంక్షేమ శాఖ కార్యదర్శి నవీన్ నికోలాస్ హాజరైయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

పొగమంచుతో విమానాలకు అంతరాయం

శంషాబాద్, చెన్నైలలో దారిమళ్లింపు

హైదరాబాద్,జనవరి17 (జనంసాక్షి): విమానాశ్రయాల్లో పొగమంచు కారణంగా పలు విమానాలు రద్దయ్యాయి. పలు విమానాలు గమ్యస్థానాల్లో దిగకుండా పోయాయి. శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో పలు విమానాలు రద్దు అయ్యాయి. పొగమంచు కారణంగా విమానాలను రద్దు చేస్తున్నట్లు ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. గత మూడు రోజుల్లో దాదాపు 37 విమానాల రాకపోకలను అధికారులు రద్దు చేశారు. మూడు రోజుల నుంచి వాతావరణంలో మార్పుల కారణంగా విపరీతంగా పొగ మంచు ఏర్పడింది. దీంతో శంషాబాద్ నుంచి ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు వెళ్లే విమానాల రాకపోకలను నిలిపివేశారు. ఆదివారం 14 విమానాలు, సోమవారం 15 విమానాలు, మంగళవారం 8 విమాన సర్వీసులు రద్దయ్యాయి. విమాన సర్వీసుల రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలావుంటే చెన్నై నగరాన్ని కూడా పొగమంచు కమ్మేసింది. దీంతో 88 విమాన సర్వీసుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. 12 విమాన సర్వీసులు ల్యాండింగ్ చేయలేక పోయారు. దీంతో ఆ విమాన ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. భోగి పండుగతో పాటు సోమవారం కూడా ఈ పరిస్థితి ఉత్పన్నమైంది. మంగళవారం ఉదయం 7 నుంచి 9 గంటల ప్రాంతంలో పొగమంచు నగరాన్ని దట్టంగా కమ్మేసింది. విమానాశ్రయం దగ్గర కూడా ఇదే పరిస్థితి. దీంతో లండన్, సింగపూర్, కౌలాలంపూర్, కొలంబో, కువైట్, మస్కట్, ఢిల్లీ, కోల్‌కత్తా, ముంబై, పుణె, సెంగాడు ప్రాంతాలకు వెళ్లే 12 విమాన సర్వీసులను హైదరాబాద్, బెంగళూరు, తిరువనంతపురం, తిరుచ్చి, కోయంబత్తూరు విమానాశ్రయాలకు దారి మళ్లించారు. ఇదేవిధంగా దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాల నుంచి చెన్నైకి రావాల్సిన దాదాపు 40కు పైగా విమాన సర్వీసులు కొన్ని గంటల పాటు ఆల స్యంగా వచ్చాయి. ఢిల్లీ, ముంబై, శ్రీలంకకు నడిపే 8 విమానాలను సోమవారం రద్దు చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
18 జనవరి 2024

రైతులకు సాగునీరు అందిస్తాం

జూరాల ఆయకట్టు రైతులకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ జనవరి 17 (జనంసాక్షి)

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టు రైతులకు అండగా ఉండి ఆదుకుంటామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల పరిధిలోని రైతులు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణరావు, జిల్లా కలెక్టర్ విషయాన్ని తెలివి రైతులకు సహకరించాలని కోరారు. రేపటి నుంచి మూడు రోజులపాటు సాగునీటిని విడుదల చేసే విధంగా ఆరుతడి పంటల కోసం ఒక తడి కోసం నీటి విడుదల చేపడుతున్నామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెల్లడించారు. ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల ఆయకట్టు రైతులు, ఆయకట్టు రైతులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మఖ్తల్ పట్టణానికి రానున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె.అరుణమ్మ

మఖ్తల్ జనవరి 17 (జనంసాక్షి)

నేడు మఖ్తల్ పట్టణానికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె.అరుణమ్మ రానున్నారని బిజెపి నాయకులు తెలిపారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ఆదేశానుసారం దేశవ్యాప్తంగా అన్ని దేవాలయాలు మరియు పరిసర ప్రాంతాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని మఖ్తల్ పట్టణంలోని అతిపురాతనమైన మల్లికార్జున స్వామి దేవాలయంలో స్వచ్ఛతా అభియాన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రివర్యులు డికె.అరుణ హాజరువుతున్నాయనీ తెలిపారు. కావునా భారతీయ జనతా పార్టీ బిజెపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగాలి

- ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా, ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అధికారులు బాధ్యతలు తీసుకోవాలి
- రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి బ్యూరో జనవరి17 (జనంసాక్షి)

వనపర్తి జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో ప్రభుత్వ శాఖల పై మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరితో కలిసి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ యావత్ తెలంగాణ ప్రజలు సంఘటితమై ఉద్యమించడం వల్ల , అమరుల త్యాగాల పునాదులపై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందనీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. శాంతి యుతంగా ఉద్యమించి , రాష్ట్రాన్ని సాధించుకుని ప్రపంచానికి, దేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆదర్శంగా నిలిచారని కానీ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పదేండ్లలో అనుకున్న ప్రగతిని సాధించలేక పోయామన్నారు. అన్ని రంగాల్లో పురోగతి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన జరగలేదు కాబట్టి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యల పరిష్కారంలో, ఆలోచన విధానంలో, పని విధానంలో, భాధ్యతలు నిర్వర్తించడంలో స్పష్టమైన మార్పు కనబడే విధంగా అధికారులు ప్రజలకు గౌరవం, ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయం చేకూర్చాలని జిల్లా

అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రజా సేవకులం మాత్రమే అనే విషయాన్ని గుర్తించాలన్నారు. సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన ప్రజలతో మర్యాదగా మసలుకోవాలని హితవు పలికారు. అంతిమంగా ప్రజల చేత శేభాష్ అనిపించుకునేలా అధికారులు పని తీరు ఉండాలని చెప్పారు. మిషన్ భగీరథ పై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ఇప్పటినుంచే ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. అధికారులు ఇస్తున్న లెక్కలకు క్షేత్రస్థాయిలో ఉన్న లెక్కలకు పొంతన లేదని, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదన్నారు. ఏజెన్సీకి మిషన్ భగీరథ బిల్లులు ఇచ్చేముందు పంచాయతీ సెక్రటరీ లు, సర్పంచ్ ల సంతకాలు మాత్రమే కాకుండా గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులతో సైతం సంతకాలు తీసుకోవాలని సూచించారు. మరో పది రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని ఆలోగా తప్పుడు నివేదికలు కాకుండా క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవిక నివేదికలు తయారు చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రెవెన్యూ అంశాల పై చర్చ నిర్వహించగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ నివేదికను వినిపించారు. ధరణిలో ఇప్పటి వరకు 26900 దరఖాస్తులు వచ్చాయని అందులో ఇప్పటి వరకు 23 వేలపై చిలుకు దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందన్నారు. మరో 3500 దరఖాస్తులు ఆయా కారణాల వల్ల పెండింగ్ లో ఉన్నట్లు చెప్పారు. స్పందించిన మంత్రి జూపల్లి ఇప్పటి వరకు కబ్జా అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గనులు మరియు భూగర్భ శాఖకు సంబంధించి జిల్లాలో ఎన్ని మైన్స్ లు ఉన్నాయి, వాటికి సంబంధించిన ఖనిజాలు ఎక్కడ వినియోగించారు, వచ్చిన ఆదాయం ఎంత, ఆదాయం ఎక్కడ వినియోగించారు అనే పూర్తి నివేదికను వాస్తవికతతో తయారు చేసి ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన అన్ని రకాల పనులను తిరిగి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబధిత శాఖల అధికారులను ఆదేశించారు. పనులు ప్రారంభం కానీ వాటి గురించి పక్కన పెడితే నిర్మాణ పురోభివృద్ధి లో ఉన్న పనులను కాంట్రాక్టర్లు ఆపేయడం సమంజసం కాదన్నారు. అదేవిధంగా ప్రభుత్వం మారిందని, కొన్ని శాఖల్లో ఇంకా మాజీ ముఖ్యమంత్రి చిత్ర పటాలు వేసుకొని ఉన్నారని, వాటిని మార్చల్సిందిగా సూచించారు. మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జూరాల నుండి కుడి కాలువ ద్వారా యదావిధిగా నీరు పారుతుందని, ఎడమ కాలువకు మాత్రం ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. మక్తల్ నియోజక వర్గంలో ప్రస్తుత పంటకు కనీసం రెండు తడులకు సాగు నీరు అందించే విధంగా అధికారులను ఆదేశించాలని మంత్రిని కోరారు. ఇందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ తిరుపతి రావు, అడిషనల్ ఎస్పీ తేజావత్ రాందాస్, ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవి నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25 న బూత్ స్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు ఓటర్ల అవగాహన కై వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి జి.రవినాయక్ అన్నారు.

బుధవారం అయన ఓటరు జాబితా సవరణ కై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, జాతీయ ఓటర్ల దినోత్సవం పై ఈ ఆర్వోలు, ఏఈఆర్వోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లను సత్కరించాలని , కొత్తగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని చెప్పారు. అంతేకాక జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటు వినియోగంపై ఓటర్లందరికి అవగాహన కల్పించేలా రంగోలితో పాటు, వివిధ రకాల పోటీలను

నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ర్యాలీలతోపాటు ,ఓటు ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటరు టర్న్ అవుట్ తక్కువగా ఉన్న ప్రాంతాలలో ఓటరు టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం అధికారులందరిపై ఉందన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణపై ప్రత్యేకంచి సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అంతకుముందు ఓటరు జాబితా సందర్భంగా ఆయన నియోజకవర్గాల వారీగా మండలాల వారిగా స్వీకరించిన ఫారాలు వాటి పరిష్కారంపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంకా ప్రక్రియ మొదలు పెట్టని ఫారాలన్నింటిని తక్షణమే మొదలుపెట్టి పూర్తి చేయాలని ఈఆర్వోలను ఆదేశించారు. ఫారాల పరిష్కారం పూర్తయిన తర్వాత బిఎల్ఓల నుండి సేకరించి పంపించాలని ఈఆర్వో లాగిన్‌లో ఎక్కువ ఫారాలు పెండింగ్‌లో లేకుండా సంబంధిత ఈఆర్వోలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారాల పరిష్కారం ఎప్పటి కప్పుడు సమీక్ష నిర్వహించాలని, ఇకపై తాను ప్రతిరోజు ఈ అంశంపై టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తానని, కాబట్టి ఫారాల పరిష్కారంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, అనుకున్న సమయంలో వాటిని పరిష్కరించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌కు రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, తహసిల్దారులు టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

జిల్లా ఆస్పత్రిలో అరుదైన నోటి ఆపరేషన్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట జిల్లా ఆసుపత్రిలో వైద్యులు బుధవారం అరుదైన నోటి సంబంధిత ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.మద్దూరు మండలం చింతల్ దిన్నె గ్రామానికి చెందిన నందిని (18) గత కొంత కాలంగా నోటి సంబంధిత వ్యాధితో బాధ పడుతూ మాట్లాడడానికి ఇబ్బంది పడుతుండేది. ఈ క్రమంలో వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి రాగ రోగిని పరీక్షించిన వైద్యులు నాలుక కింద ఏర్పడిన గడ్డలను తొలగించాలని నిర్ణయించారు.ఈ మేరకు సుమారు గంట పాటు శ్రమించి ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఆపరేషన్ చేసిన వారిలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా.రంజిత్, డాక్టర్లు మల్లికార్జున్, నీలవర్ణ ,విజయలక్ష్మి వైద్య బృందం ఉన్నారు.

పక్కాగా అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

బి విండో డైరెక్టర్ మల్లేష్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రకటించిన ఆర్ గ్యారెంటీ లను సిఎం.రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా ఆరు గ్యారెంటీ లను అర్హులైన పేదలందరికీ అమలు చేసి మాట నిలబెట్టుకుంటామని నారాయణపేట సింగిల్ విండో డైరెక్టర్ ఎస్ .మల్లేష్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,10 లక్షల ఉచిత వైద్యం రెండు గ్యారెంటీలు అమలు జరుగుతుందని అన్నారు. అలాగే మహిళా శక్తి,,రైతు బరోసా, చేయూత, ఇంటి నిర్మాణానికి 5లక్షల సహాయం, ఉద్యమకారులకు ఇంటి స్థలం,2వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, చేయూత ద్వారా పింఛన్లు అన్నీ త్వరలో అమలు అవుతాయని అన్నారు. కానీ రాష్ట్రాన్ని దివాలతియించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులకే ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నాయకులు విమర్శించడం విడ్డూరమని ఎద్దేవా చేసారు.

మాజీ స్పీకర్ కేఆర్ రమేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

అయిజ, జనవరి 17 (జనం సాక్షి) :

హైదరాబాదులోని గ్రీన్ పార్క్ హోటల్ నందు ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కర్ణాటక మాజీ స్పీకర్ కేఆర్ రమేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ ప్రజ్ఞ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కార్యదర్శి ఎండి. ఫిరోజ్, జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ వి.పాండురంగారాజు మరియు సుందర్ రాజు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

కోహెడ జనవరి 17 జనం సాక్షి :

మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ సందర్శించారు. అడిషనల్ కలెక్టర్ కు సర్పంచి ఓరుగంటి అశోక్ రెడ్డి అంగన్వాడీ కేంద్రంవద్ద స్వాగతం పలికారు. అంగన్వాడి కేంద్రాల్లో తక్కువ బరువుతో ఉన్న పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సమయానికి తగిన విధంగా పోషకాహార పదార్థాలు అందించాలన్నారు. పిల్లల తల్లులు నాణ్యమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే ఆహార పదార్థాలను పిల్లలకు ఇవ్వాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెండింగ్లో ఉన్న బిల్లులను త్వరగా వచ్చేలా చూడాలని సర్పంచ్ అశోక్ రెడ్డి డిప్యూటీ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కాశీనాథ్, ఎంపీడీవో మధుసూదన్, ఎంపీటీసీ కళ్యాణి, మండల వైద్యాధికారి నిమ్రా, సిడిపివో జయ, అంగన్వాడి సిబ్బంది నిర్మల, ఉమా, సీఏ లింగం, ఇతర వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు వచ్చిన అన్ని దరఖాస్తులను నిర్దేశించిన సమయంలో అనుమతులు ఇవ్వాలి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

టీఎస్ – ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకు వచ్చిన అన్ని దరఖాస్తులకు నిర్దేశించిన సమయంలోగా అనుమతులివ్వాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో నిర్వహించిన టిఎస్ – ఐపాస్, టీ – ప్రైడ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన అన్ని దరఖాస్తులను కాలుష్య నియంత్రణ మండలి తో సహా, సంబంధం ఉన్న అన్ని శాఖలు పరిశీలించి సకాలంలో అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. టీ – ప్రైడ్ కింద షెడ్యూల్డ్ కులాల తెగలకు సంబంధించి 4 ట్రాన్స్పోర్ట్ విభాగంలో దరఖాస్తులు రాగా, వాటికి అనుమతులను మంజూరు చేస్తూ సమావేశం తీర్మానించింది. ఇదివరకే పంచాయతీల పరిధి లో ఏర్పాటు చేసిన పౌల్ట్రీ ఫార్మ్ యూనిట్ల కై వచ్చిన దరఖాస్తులన్నింటిని ఒకసారి పూర్తిస్థాయిలో పరిశీలించి ఇంకా అవసరమైన డాక్యుమెంట్లు, ఇదివరకు ఇచ్చిన అనుమతులు పరిశీలించిన మీదట అనుమతులు ఇవ్వాలని చెప్పారు. ఈనెల 19న జడ్చర్ల సమీపంలోని పోలేపల్లి సెజ్ లోని పరిశ్రమలను జిల్లా స్థాయి కమిటీ తనిఖీ చేసి 20వ తేదీన నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశానికి జిల్లా పరిశ్రమల మేనేజర్ బాబురావు, కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ విద్యుల్లత, డిటిసిపిఓ నారాయణ, జిల్లా రిజిస్ట్రార్ రవీందర్, టిఎస్ఐఐసి నుంచి కాంతారావు, ఏపీ ఎస్ ఎఫ్ సి సయ్యద్ జాకిర్, అగ్నిమాపక శాఖ నుండి ధర్మ, టిఎస్ఎస్పి డిసిఎల్ నుండి జగన్మోహన్ ,ఎల్డీఎం కాల్వ భాస్కర్, డిపిఓ వెంకటేశ్వర్లు, డిటిడబ్ల్యూవో చత్రు నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ యాదయ్య గౌడ్, మైన్స్ ఏడి విజయ్ కుమార్, కార్మిక శాఖ సహాయ కమిషనర్ యాదయ్య , తదితరులు హాజరయ్యారు.

ఈనెల 20 నుంచి మున్సిపాలిటీలలో పారిశుద్ధ్యంలో స్పెషల్ డ్రైవ్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20 నుండి ఫిబ్రవరి 2 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నారాయణపేట మక్తల్ కోస్గి మున్సిపాలిటీలలో ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.అన్ని వార్డులలోనీ రహదారుల వెంబడి ఉన్న చెత్తను, మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి శుభ్రపరిచడం, అన్ని వార్డ్ లలో డ్రైనేజీలలో పూడికను తొలగించి శుభ్రపరిచడం, అన్ని ప్రభుత్వ కార్యాలయలలో మరియు దేవాలయల ప్రాంగణలను శుభ్రపర్చడం చేయాలి.కోస్గి మున్సిపాలిటీ పరిధిలో డస్ట్ బిన్నులు ఏర్పాటు చేయాలన్నారు.రోడ్లపై చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా నీరు ప్రతి ఇంటికి చేరుతున్నాయా లేదా తెలుసుకోవాలన్నారు.రోడ్లు ప్రక్కన పిచ్చి మొక్కలు తొలగించాలని డ్రైనేజీలు పరిశుభ్రం చేయాలన్నారు. అనుమతి లేని డబ్బాలను తొలగించాలన్నారు. మక్తల్ మున్సిపాలిటీలో పందుల సంచారం ఎక్కువగా ఉన్నదని పందుల యజమానులకు నోటీసులు అందజేసి అవసరమైతే పోలీసు సహకారంతో పందులను తొలగించాలన్నారు. మున్సిపాలిటీలోని వార్డులలో త్రాగునీటి సమస్య లేకుండా చేయాలన్నారు. శానిటేషన్‌పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త చెదారం ప్లాస్టిక్ తొలగించి డంపింగ్ యార్డకు పంపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో త్రాగునీటి సమస్యపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ త్రాగునీరు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా త్రాగునీటి ఇబ్బంది ఉంటే వాటిని పది రోజులలో పరిష్కరించాలని ఆదేశించారు.సోమవారం నుండి ఏఈలు గ్రామాలను సందర్శించి సమస్యలు తెలుసుకోవాలన్నారు.ప్రతి గురువారం సర్పంచ్ సంతకం తీసుకున్న కాపీ వాటర్ ట్యాంక్ నిర్వాహకులు చూపాలన్నారు. ధన్వాడ మండలంలో ఎక్కువగా నీటి సమస్య ఉన్నదని వెంటనే పరిష్కరించాలన్నారు.షెడ్యూల్డ్ ప్రకారం గ్రామాలలో పర్యటించి త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామాలలో ఎన్ని చేతి పంపులు ఎన్ని కుళాయిలు ఉన్నాయి వాటి వివరాలు, టెస్టింగ్ రిపోర్టులు పంపాలన్నారు. స్పెసిఫిక్ ప్రకారం కుళాయిలకు నీరు వదిలి పంచాయతీ కార్యదర్శి సంతకం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాయికోడ్ జనవరి 17 జనం సాక్షి

మండల కేంద్రమైన రాయికోడ్‌లో హనుమంతుడి ఆలయం పునర్నిర్మాణం చేస్తున్న సందర్భంగా బుధవారం మాజీ ఏఎంసీ చైర్మన్ మాలదొడ్డి ఏసప్ప 1,51,000 రూ.. ఆలయ నిర్మాణానికి విరాళాలను రాయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రామకృష్ణ నాయకులు సతీష్ కులకర్ణి, శివకుమార్, మానేయ తుకారం డాక్టర్ వెంకటేశం, ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

సాగునీటి రంగంపై సమగ్ర పరిశీలన

● ప్రాజెక్టుల పేరుతో వృధా ఖర్చులు ● కాళేశ్వరం నిర్వహణ సాధ్యమేనా!

కరీంనగర్, జనవరి 17 (జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్రానికి శాశ్వత ప్రయోజనం కలిగే రీతిలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం సాగాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తు రూపకల్పనలో భాగంగానే ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినట్టు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేపదే చేసిన ప్రకటన డొల్ల అని తేలిపోయింది. ప్రాజెక్టుల పేరుతో అప్పుల కుప్పను తయారు చేసి పెట్టారు. నోట్లతో కాళేశ్వరం కట్టారు. పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కాంగ్రెస్ పగ్గాలు చేపట్టాక స్పష్టం చేశారు. రాష్ట్రానికి శాశ్వత ప్రయోజనం కలిగేలా కాల్వలు, చెక్ డ్యామ్‌లను నిర్మించాల్సి ఉంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన నిర్మాణాలతో పాటు రిజర్వాయర్ల నిర్మాణాలతో శాశ్వత నీటి సమస్యకు పరిష్కారం దక్కగలదని భావించారు. కానీ ఇదంతా ఓ ధనయజ్ఞంగా మారిందని ఆలస్యంగా తేలింది. గతంలో ప్రతిపాదించిన గంధమల, బస్వాపూర్ రిజర్వాయర్లు ఎంత త్వరగా పూర్తయితే అంత త్వరగా ఫలితాలుంటాయి. తెలంగాణలో ఉన్న మంజీరా, దుంధుబి, కనగల్‌వాగు, ముసీ, పాకాల లాంటి ఉపనదుల మీద చెక్‌డ్యాంల నిర్మాణం జరగాలి. ఒక్కసారి ఈ చెక్‌డ్యాంలు, చెరువులు పూర్తిగా నిండితే పంటలు పండుతుంటాయి. గోదావరి నదిపై కడుతున్న బ్యారేజీల వల్ల ఉత్తర కరీంనగర్ జీవధారగా అవుతుందంటున్నారు. సింగూర్ నిండితే మెదక్ జిల్లాకు మెతుకుసీమ పేరు సార్థకమవుతుందని తెలిపారు. ఎస్సారెస్పీ ఎప్పటికీ నిండి నీళ్లతో ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుపై మిషన్ భగీరథ ఆధారపడి ఉందని, మిడ్ మానేరు నీళ్లు వచ్చే నాటికి బ్యారేజీలన్నీ పూర్తికావాల్సి ఉంది. కాల్వల నిర్మాణం, చెక్‌డ్యాంల నిర్మాణం, చెరువులు నింపుకోవ డానికి ఏర్పాట్లు పూర్తియితే ఆశించిన ఫలితం దక్కగలదు. అప్పర్ మానేరు నుంచి లోయన్ మానేరు ఒక జీవధార లాంటిది. కాకతీయ కాలువ మరో జీవధార. గోదావరి మీద కడుతున్న బారేజీల వల్ల ఉత్తర కరీంనగర్ కూడా ఒక జీవధార లాగా అవుతుందని నమ్మించారు. కానీ కాళేశ్వరం ఇప్పుడు మెయింటెన్ చేయడమే ఓ సమస్యగా మారింది. దీనికి విపరీతమైన విద్యుత్ ఖర్చు కానుంది. సింగూరు ఒక్కసారి నిండితే ఐదు సంవత్సరాల దాకా ఇబ్బంది ఉండదు. సింగూర్ నుంచి కొండపోచమ్మ, మల్లన్నసాగర్ వరకు జీవధారే. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎప్పటికీ నిండి నీళ్లతో ఉండాల్సిన అవసరం ఉంది. మిడ్‌మానేరు నీళ్లు వచ్చే సరికి బ్యారేజీలన్ని పూర్తి కావాలి. కరువు ప్రాంతాలు సస్యశ్యామలం కావడానికి ఎంత త్వరగా వీలుంటే అంత త్వరగా సాగునీరు ఇవ్వాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగా ప్రాజెక్టులను పూర్తిగా సమీక్షించాల్సి ఉంది. వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి ఉపయోగంలోని రావాలంటే చెరువులు నింపడం తప్పనిసరి.

పులులపై విషప్రయోగంతో కలకలం

గ్రామస్థుల దుందుడుకు చర్యలపై కలవరం

త్వరలో మహారాష్ట్ర, తెలంగాణ అటవీ అధికారులు భేటీ

పులల రోణ చర్యలపై సమగ్ర అధ్యయనం

ఆదిలాబాద్, జనవరి 17 (జనంసాక్షి):
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పులులపై విషప్రయోగం ఇప్పుడు కలకలం రేపుతోంది. పులుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో కొందరు దుర్మార్గులు వాటిని మట్టుబెట్టడం ఆందోళన కలిగిస్తోంది. పదేళ్లుగా పులుల సంచారం పెరిగింది. తడోబా, తిప్పేశ్వరం నుంచి పులుల రాకపోకలు కొనసాగుతున్నాయి. జిల్లాలో 2015లో మొదటిసారిగా కదంబా అడవుల్లో పులిని గుర్తించారు. ఇక ఆ తర్వాత క్రమంగా పులుల సంతతి పెరుగుతూ వచ్చింది. కాగా, ఇటీవల జరుగుతున్న ఘటనలు వాటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. కాగజ్‌నగర్ అటవీ ప్రాంతంలో రెండు పులులు మృతి చెందిన ఘటనపై ఈనెల మూడో వారంలో మహారాష్ట్ర, తెలంగాణ అటవీశాఖ అధికారుల మధ్య అంతర్రాష్ట్ర సమావేశం నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చారు. ఎన్‌టీసీఏ సూచనల మేరకు రెండు రాష్ట్రాల మధ్య పులుల ఆవాసాలు, కారిడార్‌ల పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన వ్యూహాలపై జాయింట్ మీటింగ్ ఉండనున్నది. అప్పటిలోగా పులుల అన్వేషణను ఒక కొలిక్కి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. కాగజ్‌నగర్ పరిధి దరిగాం అటవీ ప్రాం తంలో రెండు పులులు మృతి చెందడంతో కలకలం రేగింది. ఇందులో ఒక పులి కళేబరాన్ని ఈ నెల 6న గుర్తించారు. రెండు పులుల మధ్య జరిగిన ఘర్షణలో ఆడపులి మృతి చెందినట్లుగా నిర్ధారించారు. ఇక ఇంకో పులి గాయాలతో అడవుల్లో తిరుగుతున్నట్లు అధి కారులు ప్రకటించారు. ఇక ఆ తర్వాత రెండు రోజులకే మరో పులి కళేబరాన్ని అధికారులు గుర్తించారు. రెండు రోజుల వ్యవధిలోనే రెండు పులులు మృత్యువాత పడడం అటవీ శాఖ, జిల్లా ప్రజలను ఉలిక్కి పడేలా చేసింది. అటవీశాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. చనిపోయిన పశువుపై విషం చల్లడంతో.. ఆ మాంసాన్ని తిన్న పులి చనిపోయిందని అధికారులు ప్రకటించారు. ఈ మేరకు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వరుసగా రెండుపులుల మృతి అటవీ శాఖ వైఫల్యాలను ఎత్తి చూపుతున్నది. ఎస్15, ఎస్9 పులుల మరణం అటవీ అధికారుల పర్యవేక్షణాలోపాన్ని చూయిస్తున్నది. రెండేళ్ల క్రితం ఎస్6 పులి నాలుగు పిల్లలకు జన్మనివ్వగా, ఇందులో ఒకటి గతంలోనే చనిపోయింది. మిగతా పిల్లలు ఎక్కడ ఉన్నాయనేది ఇప్పటివరకు తెలియదు. అయితే 8 నుంచి 10 వరకు పులులు స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నాయని గతంలో అధికారులు ప్రకటించారు. వాటి సంతతి 30 వరకు పెరిగిం దని భావిస్తున్నారు.అవి ఎక్కడ ఉన్నాయనే సమాచారాన్ని మాత్రం అధికారులు ఇప్పటివరకు ధ్రువీకరించడం లేదు. గోప్యతా కారణాలు చూపుతూ, జిల్లాలో ఎన్ని పులులు ఉన్నాయ నే విషయాన్ని కచ్చితంగా వెల్లడించడం లేదు. కొత్తగా వచ్చిన పులులు ఇక్కడ ఇమడలేక, సరైన ఆవాసం, కావాల్సిన జత కుదరక తిరిగి వేరే ప్రాంతాలకు వెళ్తున్నాయి. అయితే ఈ పులుల సంచారంపై అటవీ అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి పులులు 12 మార్గాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. కొన్ని ప్రాణహిత నదిని దాటి ఇంద్రావతి, తడోబా అభయారణ్యాలకు వెళ్తున్నాయి. కానీ కవ్వాల్ అభయారణ్యం వైపు వెళ్లడం లేదని తెలుస్తున్నది. విషప్రయోగంతో పులులు చనిపోయిన ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ జిల్లా అటవీ శాఖ, మిగిలిన పులుల జాడ కోసం అడవిని జల్లెడ పడుతున్నది. ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలోని వాంకిడి మండలం సర్కేపల్లి చుట్టూ ఉన్న భారీ గుట్టలు, దట్టమైన అడవిని నలువైపులా ట్రాకింగ్ చేశారు. ఈ క్రమంలోనే అధికారులు మూడు పులుల పాదముద్రలను గుర్తించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఎస్-9, ఎస్-15 మృతి చెందగా, ఎస్-9(మగపులి) జతగా ఉన్న ఎస్-6(ఆడపులి)తో పాటు వాటి పిల్లలైన మరో రెండు పులుల పాదముద్రలు గుర్తించినట్లు తెలిసింది. దీంతో ఆ మూడు పులులు సురక్షితంగా ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే ఈ ఆరు పులుల్లో ఒకటి ఎప్పటి నుంచో తల్లిదండ్రులను వదిలేసి వేరుగా సంచరిస్తున్నదని, విషం తిన్న పులుల్లో అది ఉందా లేదా అనేది ఇప్పుడు సందేహంగా మారింది. ఈ విషయంలో అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.విషప్రయోగం చేసినట్లుగా అనుమానిస్తు న్న ఆరుగురిని అధికారులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. తామే విషప్రయోగం చేసినట్లు ఒప్పుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇకపోతే కాగజ్‌నగర్‌లో పులి మృతి చెందిన ఘటనపై ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. తమ ఎద్దును చంపిందన్న కోపంతోనే విషప్రయోగం చేసి పులిని హతమార్చినట్లు విచారణలో ముగ్గురు అంగీక రించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. విచారణ పూర్తయ్యాక ఘటనకు బాధ్యులైన అటవీశాఖ సిబ్బందిపైనా చర్యలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. దరిగాం గ్రామంతో పాటు సర్కేపల్లి, రెంగరీట్ గ్రామాలకు చెందిన 6 నుంచి 8 మందిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. దీంతో గడిచిన కొన్నిరోజులుగా ఆయా గ్రామాల్లో టెన్షన్ నెలకొంది. కాగా విషం తిన్నట్లు అనుమానిస్తున్న మిగిలిన పులులతో పాటు, కనిపించకుండా పోయిన పులుల ఆచూకీ కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. పులుల ఆచూకీ తెలిసే వరకు ఈ సెర్చ్ ఆపరేషన్ కొనసాగేలా ఉంది.

నాగోబా జాతర సందడి

గంగాజలం కోసం మెస్రం వంశస్థుల యాత్ర

ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

ఆదిలాబాద్,జనవరి17 (జనంసాక్షి):
ప్రపంచంలోని అతిపెద్ద గిరిజన జాతరల్లో ఒకటైన నాగోబా జాతరకు మెస్రం వంశస్తులు అంతా సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం అట్టహాసంగా ఆలయ ప్రారంభోత్సవ పూజలు ఇప్పటికీ ప్రారంభించారు. ఆదివాసీల ఆరాధ్య దేవుడు నాగోబాకు మెస్రం వంశస్థులు ఆలయ ప్రారంభోత్సవ పూజలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చిన మెస్రం వంశస్థుల సమక్షంలో పుష్యమి అమావాస్య రోజున నాగోబా దేవుడికి మహాపూజలతో జాతరం ప్రారంభం కానుంది. సర్పజాతిని పూజించడమే ఈ జాతర ప్రత్యేకత. పుష్యమి అమావాస్య రోజున తమ ఆరాధ్య దైవమైన నాగోబా పురివిప్పి నాట్యమాడుతాడని గిరిజనుల నమ్మకం. పాలు తాగి తమని ఆశీర్వదిస్తారని విశ్వాసం.ఏజెన్సీలో నాగోబా జాతర సందడి మొదలైంది. గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ప్రతి ఏటా పుష్యమాసంలో ఈ జాతర కోలాహలం కనిపిస్తుంది. ఇప్పటికే కెస్లాపూర్‌లో నాగోబా జాతర కోసం గంగాజలం యాత్ర ప్రారంభమైంది. జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. నాగోబా దేవత మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం. మహాపూజ కోసం నిర్వహించే గంగాజలం తీసుకువచ్చేందుకు రావాలంటూ మెస్రం వంశస్తులు గ్రామంలో ప్రచారం చేస్తూ, రథంలో తిరుగుతూ వారం రోజులు ఆహ్వానిస్తారు. పుష్యమాసం అమావస్య రోజున గంగాజలంతో నాగోబాకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సమ్మక్క, సారలమ్మల తరువాత రాష్ట్రంలోనే పెద్దదైన నాగోబాకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన దేవాలయంగా నిలిచిపోనుంది. నాగోబా జాతరకు వచ్చే భక్తులకు, ఆదివాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎన్నో ఏళ్ల నుంచి కోరుతున్నట్లు తెలిపారు. నాగోబా జాతర అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన మంత్రులకు, ఎంపీ, ఎమ్మెల్యేలకు పంచాయతీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. నిధుల విడుదలతో ఏళ్ల నాటి కల నెరవేరుతుందన్నారు. దీంతో త్వరలో ప్రారంభమయ్యే నాగోబా జాతర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జాతర సమయానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులతోపాటు మెస్రం వంశీయులకు శాశ్వతమైన తాగునీటి సౌకర్యం కల్పించేందుకు పైపులైన్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. జాతరలో పూర్తిగా ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని గిరిజన సహకార సంస్థ ద్వారా కాగితపు సంచులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కుక్కలదాడిలో జాతీయ పక్షి నెమలి మృత్యువాత

యాదాద్రి భువనగిరి, జనవరి17 (జనంసాక్షి): కుక్కలదాడిలో జాతీయ పక్షి నెమలి మృత్యువాత పడింది. ఈ సంఘటన యాదగిరిగుట్ట ఆలయం కొండ కింద గల బస్ స్టేషన్ వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. బుధవారం ఉదయం బస్ స్టేషన్ పరిసరాల్లో నెమలి సంచరిస్తున్న సమయంలో ఈఘటన జరిగింది. స్థానికుడు గుజ్జ భాస్కర్ ఫారెస్ట్ అధికారులు సమాచారం ఇచ్చి నెమలిని అప్పగించారు. నెమలికి పంచనామా జరిపి ఖనణం చేస్తామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. కాగా, కొండ కింద ఆలయం, నూతన బస్ స్టాప్ వద్ద ఆహారం కోసం నెమలి కిందికి వచ్చినట్లు తెలుస్తున్నది. గాయపడిన నెమలిని చూసి స్థానికులు గుర్తించే లోగా మృత్యువాత పడింది.
మేడిగడ్డ కుంగుబాటుపై విచారణ

రంగంలోకి దిగిన డీజీ రాజీవ్ రతన్

జయశంకర్ భూపాలపల్లి,జనవరి17 (జనంసాక్షి):
కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై విచారణ చేపట్టేందుకు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ రాజీవ్ రతన్ రంగంలోకి దిగారు. బుధవారం ఆయన ఎస్పీ శ్రీనివాసులుతో కలిసి కాళేశ్వరం హరిత హోటల్‌లో ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. మేడిగడ్డతోపాటు కన్నెపల్లి పంప్ హౌస్ మునకకు కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యారేజీని విజిలెన్స్ ఆఫీసర్లు పరిశీలిస్తున్నారు. వారంతా రెండ్రోజులపాటు విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

లిఫ్ట్‌లో ఇరుక్కుపోయిన గార్డు

కాపాడి ఆస్పత్రిలో చేర్చిన పోలీసులు

నిజామాబాద్,జనవరి17 (జనంసాక్షి):
నిజామాబాద్ పట్టణంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కోటగల్లి షాపింగ్ కాంప్లెక్స్ లిఫ్ట్ లో బుధవారం బ్యాంకు సెక్యూరిటీ గార్డు ఇరుక్కుపోయి.. రెండు కాళ్లు బయట, బాడీ లోపల ఉండిపోయింది. దీంతో వెంటనే అప్రమత్తమైన బ్యాంకు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ రెస్క్యూ టీం సహాయక చర్యలు చేప్పటారు. సెక్యూరిటీ గార్డ్ ని ప్రాణాలతో బయటకు తీశారు. సెక్యూరిటీ గార్డు గంటన్నర నరకం అనుభవించాడు. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడు. ఈ ప్రమాదంలో సెక్యూరిటీ గార్డ్ మహేందర్ గౌడ్ రెండు కాళ్లు బయట.. బాడీ లిఫ్ట్ లో ఇరుక్కుపోవడంతో కాళ్లు, చేతులు విరిగిపోయాయి. సెక్యూరిటీ గార్డుని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

స్థిరంగా తమ్మినేని ఆరోగ్యం

సిపిఎం నేత పోతినేని సుదర్శన్ వెల్లడి

హైదరాబాద్, జనవరి17 (జనంసాక్షి):
సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం స్థిరంగా ఉందని, ఆయన త్వరగా కోలుకొని ప్రజా జీవనంలోకి వస్తారని పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం గురించి వైద్యులతో నేతలు మాట్లాడారు. హైదరాబాద్ ఎఐజి నుండి తమ్మినేని హెల్త్ కండిషన్ గురించి మీడియాతో వివరించారు. తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం స్థిరంగా ఉందన్నారు. వైద్యానికి ఆయన స్పందిస్తున్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. తక్కువ మెడిసన్స్‌తోనే బిపి నార్మల్ అయ్యిందన్నారు. ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఆందోళనగా ఉందని వచ్చే వార్తలను ఎవ్వరూ నమ్మవద్దని చెప్పారు. కార్యకర్తలు కానీ, ప్రజలు కానీ ఎలాంటి ఆందోళన చెందవద్దని చెప్పారు. మెడికేషన్‌కు ఆయన స్పందిస్తున్నారని, బిపి నార్మల్‌గా ఉందని వైద్యులు తమతో తెలియజేశారని అన్నారు. వైద్య బృందం నిరంతరం ఆయనను పర్యవేక్షిస్తుందన్నారు. వెంటిలేషన్‌ను ఎప్పుడు తీయాలనేది సీనియర్ డాక్టర్లు నిర్ణయిస్తారని తెలిపారు. తమ్మినేని ఆరోగ్యం విషయంలో ఎలాంటి ఇబ్బందీ లేదని డాక్టర్లు స్పష్టం చేశారని అన్నారు. ప్రజలెవ్వరూ ఆందోళన పడవద్దని చెప్పారు. వీరభద్రం త్వరగా కోలుకొని తిరిగి ప్రజా జీవితంలోకి వస్తారని తెలిపారు.

పట్టణాలకు బయలుదేరిన ప్రజలు

సరదాగా సాగిన సంక్రాంతి

ముగ్గుల పోటీలు...కోడిపందాలు

సంబరంగా ముగిసిన వేడుకలు

కోనసీమ, జనవరి 17 (జనంసాక్షి):
సంక్రాంతి పండుగ సంబరాలు ఆంధ్రాలో సరదాగా సాగింది. కనుమ, ముక్కనుమ ముగియడంతో ప్రజలు మళ్లీ పట్టణాల బాట పట్టారు. ముక్కనుమ ముగియడంతో బుధవారం నుంచే మళ్లీ పట్టణాలకు చేరుకునేందుకు పయనమయ్యారు. దీంతో రోడ్లన్నీ మళ్లీ వాహనాలతో రద్దీగా మారాయి. గత పక్షం రోజులుగా పల్లెల్లో రంగవల్లులతో కళకళలాడాయి. ముగ్గులు,ఎడ్ల పందాలు అలరించాయి. మహిళలు, చిన్నారులు ముగ్గులను తీర్చిదిద్దారు. సూర్యుడు దక్షిణాయం నుంచి ఉత్తరాయణంలో ప్రవేశించే శుభఘడియల్లో సంక్రాంతి సంబరాలు సరదాగా సాగాయాయి. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. హరిదాసులకు బియ్యం, కూరగాయలను ఇచ్చారు. చిన్నారులకు భోగి పళ్లు పోశారు. బొంగరాలు, గోలీలాటలు ఆడారు. గాలిపటాలను ఎగురవేశారు. సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా సంబరాలు జరుపుకున్నారు. పలుచోట్ల కూచిపూడి నృత్యప్రదర్శన, తప్పెట గుళ్లు,దక్షిణ మధ్య రైల్వేవారి డప్పుల ప్రదర్శన, మహిళల సంప్రదాయక ప్రదర్శన, జానపద నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండగ గ్రామాలకు సరికొత్త శోభను తెచ్చిపెట్టింది. ఆయా గ్రామాలకు వచ్చిపోయే వాహనాలతో రహదారులు సందడిగా మారాయి. ఆర్టీసీ బస్సులు పండగ రోజు రద్దీని తలపించాయి. మొత్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. ఎక్కడికక్కడ సంప్రదాయ క్రీడలతో యువత కదం తొక్కింది. వేకువజామునే లేచి రోడ్లపై కట్టెల పొయ్యిలతో భోగిమంటలు వేశారు. ఇళ్ల ముందు రంగవల్లులు, గొబ్బిళ్లు, ఏ ఇంట చూసినా పిండివంటల ఘుమఘుమలే కనిపించాయి. పల్లె, పట్టణం అని తేడా లేకుండా వాడవాడలా భోగి పండగను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా కారణంగా కోట్లు చేతులు మారాయని అంటున్నారు. సంప్రదాయం పేరిట యథేచ్ఛగా పందాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధుల అండతో జిల్లా వ్యాప్తంగా కోడిపందేలు పెద్దఎత్తున చేపట్టారు. సంప్రదాయం ముసుగులో నిర్వహించిన పందేల్లో వేలాది కోళ్లు నేలకొరిగాయి. ఇదే సందర్భంలో పందెంరాయుళ్లు చెలరేగిపోయారు. జిల్లాల్లో ప్రధాన బరుల్లో నిర్వహించిన పందేల్లో కోట్లు చేతులు మారాయి. అమలాపురం పట్టణానికి ఆనుకునే గ్రామీణ మండల పరిధిలోనూ చేసుకొన్నారు. గ్రామాల్లో చూసినా హరిదాసులు, సన్నాయి మేళాలు, గంగిరెద్దుల ఆట, కోడి పందేల జోరుతో పండగ వాతావరణం ఉట్టిపడింది. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సంక్రాంతి పండగకు ధాన్యరాశుల రాకతో రైతన్నలు ఆనందోత్సాహాలతో ఎద్దుల పందేలకు సై అంటే సై అంటూ బండలాగుడు పందేలకు శ్రీకారం చుట్టారు. పోలీసులు ఈసారి కోడి పందేలు సంప్రదాయంగా నిర్వహించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో కత్తులు కట్టకూడదని గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అయినాకొన్నిచోట్ల ప్రజాప్రతినిధుల జోక్యంతో కత్తులు కట్టి మరీ కోడి పందేలు నిర్వహించారు. గ్రామాలతో పాటు లంకల్లో పెద్దఎత్తున వీటిని ఏర్పాటు చేశారు. పందేలు చూడటానికి జనం పెద్దఎత్తున తరలివచ్చారు. పోలీసలు నిఘా ఫలితంగా ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. కొన్నిచోట్ల కత్తులుకట్టి కోడి పందేలు ఆడినట్లు ఫిర్యాదులు వచ్చాయి. సంప్రదాయ ఆటలైన కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, కుస్తీపట్లు, రాళ్లు ఎత్తటం, కోలాటం వంటివి ఆడారు. ఇకపోతే కోనసీమలో కోడిపందాల

విచ్చలవిడిగా బరులు వెలిశాయి. మండలాల్లో భారీ స్థాయిలో పందేలు నిర్వహించారు. గ్రామాల్లో పెద్దబరుల్లో పందేలు నిర్వహించారు. అనేక ప్రాంతాల్లో పందేలు నిరాటంకంగా సాగాయి. కోడి పందేలు అనగానే అందరినోట కోజల అంటే పందెంలో ఓడిపోయిన కోళ్ల మాటే.. నిర్వాహకులు కోజల పంపిణీలో తలమునకలయ్యారు.
లువురు ప్రజాప్రతినిధులు, నేతలు పందేలను వీక్షించారు. వందలాదిగా తరలివచ్చిన కార్లు, వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, జనంతో తిరునాళ్లను తలపించింది.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
18 జనవరి 2024

తెలంగాణ ప్రజల కలలు నిజం చేయడమే
ఇందిరమ్మ ప్రజా పాలన లక్ష్యం

అప్పుల రాష్ట్రాన్ని గట్టెక్కిస్తా...

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెడతాం

బిఆర్ఎస్ కు గ్యారంటీ, వారంటీ, ఎక్స్పైరీ దాటింది

మధిర ఆర్సి, జనవరి 17 (జనంసాక్షి)
గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన రాష్ట్రాన్ని గట్టెక్కించి ఆర్థిక వ్యవస్థను గాడిన పెడతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం బోనకల్ మండల కేంద్రంలోని సాయిబాబా గుడి ఎదురుగా కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమానికి ఆయన సతీమణి నందిని విక్రమార్కతో కలిసి భట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా రాజకీయ పక్షాల పార్టీల నాయకులు శాలువాలు కప్పి, పూల దండలు వేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి సుదీర్ఘమైన ప్రసంగం చేశారు. 10 ఏండ్ల పరిపాలన చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అధోగతి పాలు చేసిందన్నారు. ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి గట్టెక్కించి, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి పని చేస్తానని చెప్పారు. గత ప్రభుత్వం విద్యుత్తు రంగంపై 1.10 లక్షల కోట్ల రూపాయల భారం మోపిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడిన ఆర్థిక అరాచకంతో అప్పుల ఊబిలోకి నెట్టి వేయబడిన రాష్ట్రాన్ని ప్రగతిశీల భావాలతో అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్తామే తప్పా, వెనుకడుగు వేసే ప్రసక్తేలేదని తేల్చి చెప్పారు. రాష్ట్రం అప్పుల పాలైనప్పటికి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి వారంలోనే జీతాలు ఇచ్చామన్నారు.తెలంగాణ ప్రజల కలలు నిజం చేయడానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చిన వాటిని అధిగమించి సంపద సృష్టించి ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులు, ఇతను వనరులను రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే విధంగా పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్లి సంపద సృష్టించి సృష్టించిన సంపదను ప్రజలకు పంచడమే ఆరు గ్యారంటీల హామీల అమలు లక్ష్యమని వివరించారు. ఎక్స్పైరీ అయిన బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు వారంటీ లేదని విమర్శిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి గ్యారెంటీ, వారంటీ తో పాటు ఎక్స్పైరీ కూడా అయిపోయిందని భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలకు కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తున్నదని వివరించారు. కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ ఉంది కాబట్టే ప్రజలు గెలిపించిన విషయాన్ని బిఆర్ఎస్ గ్రహించాలని చురకలు వేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు బిఆర్ఎస్ కోసం, బిఆర్ఎస్ మెప్పు కోసం కాదని, రాష్ట్ర సంపద ప్రజలకు చెందాలని ప్రకటించినట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వంలోని ప్రతి వ్యవస్థ, సంస్థ నా కోసమే ఏర్పాటు చేశారని ప్రతి పౌరుడు భావించే విధంగా జవాబుదారిగా పాలన అందిస్తామని వెల్లడించారు. ప్రతి వ్యవస్థ ప్రజల అవసరాలు తీర్చే విధంగా బాధ్యతాయుతంగా సేవలు అందించాలే తప్పా, బాధ్యత రహితంగా వ్యవహరించ కూడదన్నారు. పదేళ్లుగా జావాబుదారి లేకుండా ప్రతి వ్యవస్థను సంస్థను బిఆర్ఎస్ తన స్వార్థం కోసం వాడుకున్నదని, చివరకు కష్టం వస్తే ప్రజలు దరఖాస్తు ఇచ్చే దుస్థితి కూడా లేకుండా చేసిందని మండిపడ్డారు. కేసులు, వేధింపులు, బెదిరింపులతో ప్రజాస్వామ్యాన్ని బంధించిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ప్రతిపక్ష పార్టీలకు నిరసన తెలిపే హక్కును కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం హరించిందని నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు నిరసన తెలిపే హక్కు ఉండాలని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధర్నా చౌక్ ను పునరుద్ధరణ చేశామన్నారు. ప్రగతి భవన్ కు ఉన్న ఇనుప కంచె తొలగించి ప్రజాభవన్ గా మార్చి రాష్ట్ర ప్రజలు తమ బాధలు చెప్పుకోవడానికి స్వేచ్ఛను అందించామని వెల్లడించారు. తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు ఆశయాలు నిజం చేసే విధంగా కాంగ్రెస్ ప్రజాపాలన ఉంటుందన్నారు.ఎన్నికల అప్పుడే రాజకీయాలు తప్పా.., ఇప్పుడు పాలన, అభివృద్ధి తమకు ముఖ్యమన్నారు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడం అందరి సమిష్టి బాధ్యత అని గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీలను రాజకీయాలకు అతీతంగా అందరికీ ఇవ్వడమే ఇందిరమ్మ ప్రజాపాలన లక్ష్యం అని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల హామీలను లబ్ధి పొందే విధంగా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మండల అధ్యక్షులు దుర్గారావు, జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

విధుల్లో లేని వైద్యులు, సిబ్బందిపై ఆగ్రహం : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మంజిల్లా బ్యూరో, జనవరి17(జనంసాక్షి)
ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషంట్, అవుట్ పేషంట్ రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో తనిఖీ సమయంలో విధుల్లో లేని వైద్యులు, సిబ్బందిపై ఆగ్రహం వెలిబుచ్చారు. అనుమతి లేని గైర్హాజరు పై సంజాయిషీకి ఆదేశించాలన్నారు. ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని, ఆరు హామీల్లో వైద్యానికి సంబంధించిన ఆరోగ్యశ్రీ పరిమితి పెంపును అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలులోకి తెచ్చిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారిలో పేదలు ఎక్కువగా ఉంటారని, పేదలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు.మంత్రి తనిఖీ సందర్భంగా జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, తిరుమలాయపాలెం ఎంపిడివో సిహెచ్. శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ లో చేరిన నెల్లూరి వీరభద్రం

కండువా కప్పి స్వాగతం పలికిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని సూచించిన మంత్రి

కూసుమంచి జనవరి,17 (జనంసాక్షి) :
కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నెల్లూరి వీరభద్రం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, రాష్ట్ర రెవెన్యూ,హైజింగ్ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గట్టుసింగారం గ్రామం రాగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ నాయకురాలు వెల్లంపల్లి కాంతమ్మ నివాసం కు మంత్రి వెళ్ళగా కాంతమ్మ, నెల్లూరి వీరభద్రం కుటుంబం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నెల్లూరి వీరభద్రం, ఆయన కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావడం కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేశారని,భారీ మెజారిటీతో విజయం వచ్చే విధంగా కృషి చేశారని అన్నారు. మీరిచ్చిన ఈ గౌరవం ఎన్నడూ మరువలేనిదని అన్నారు. మీ కృషికి ఫలితం దక్కే విధంగా మేము పనిచేస్తామని, ప్రజారంజకంగా పరిపాలన అందిస్తామన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామినిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ ను గెలిపించాల్సిన అవసరం మనందరిపై ఉంటుందన్నారు. అందుకే గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం

చేయాలని కోరారు. పాత, కొత్త పార్టీ నాయకులందరిని గౌరవిస్తామని, కష్టానికి తగిన ప్రతిఫలం కాంగ్రెస్ అందిస్తుందని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు, చరణ్ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, పెండ్ర అంజయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, జూకూరి గోపాల్, సుధాకర్ రెడ్డి, వడ్డియా సెట్రామ్ నాయక్, సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మునుగంటి రాములు, గట్టుసింగారం సర్పంచ్ నెల్లూరి ఖాదర్ బాబు, ఆలేటి రాంబాబు, కాంతారావు, గుడిపల్లి రాధాకృష్ణ, వీరారెడ్డి, చాట్ల సత్యనారాయణ, సుధాకర్, హనుమారెడ్డి, పాపారావు, ఉమా, రెడ్డిబోయిన రమణ, నాగిరెడ్డి, పాషా,ఉదయ్, లోడిగ రమేష్, రవి, శేషిరెడ్డి, రాములు, బానోతు సుఖ్య తదితరులు హాజరైయ్యారు.

ఓటరుగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మంజిల్లా బ్యూరో, జనవరి,17(జనంసాక్షి)
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి 1%--11--%2020 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరుగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు నమోదుపై రిటిర్నింగ్, సహాయ రిటర్నింగ్, ఏఇఆర్ఓలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగబోవు ఉప ఎన్నికకు సంబంధించి ఓటరు జాబితా రూపొందించాల్సి ఉన్నందున ఎన్నిక నిర్వహణకు తాజా ఎలక్టోరోల్ రూపకల్పనకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షెడ్యూల్ విడుదల చేశారన్నారు. ఇట్టి షెడ్యూల్ మేరకు 30 డిసెంబర్, 2023 న పబ్లిక్ నోటీస్ జారీకాగా, 6 ఫిబ్రవరి, 2024 వరకు ఫారం-18 ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. 24 ఫిబ్రవరి, 2024న డ్రాఫ్ట్ ఎలక్టోరోల్ ప్రచురణ, 24 ఫిబ్రవరి, 2024 నుండి 14 మార్చి, 2024 వరకు అభ్యంతరాల స్వీకరణ, 29 మార్చి, 2024 వరకు అభ్యంతరాల పరిష్కారం, 4 ఏప్రిల్, 2024న తుది ఎలక్టోరోల్ ప్రచురణ ఉంటుందన్నారు.. అర్హత తేదీ 1 నవంబర్, 2023 కు కనీసం 3 సంవత్సరాలకు ముందు గ్రాడ్యుయేషన్, తత్సమాన అర్హత పూర్తి చేసియుండాలన్నారు. ప్రస్తుతం గ్రాడ్యుయేట్‌గా నమోదు అయిన వారు, క్రొత్తగా నమోదు అయే వారు అందరూ ఇప్పుడు తాజాగా నమోదు కావాలన్నారు. దరఖాస్తు ఫారం-18 ద్వారా మాన్యువల్ గాను, wŸwŸwŸ. wŸeXÙ™eço%a%nçdŸï%a%n%a%. niwŸ. in వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్‌లో గాని నమోదు చేసుకోవచ్చని ఆయన అన్నారు. నమోదుకు దరఖాస్తుతో పాటు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత ధృవీకరణ ప్రతి గెజిటెడ్ అధికారితో అటెస్టెడ్ చేయించాలని, ఫోటోగ్రాఫ్, అసెంబ్లీ

నియోజకవర్గ ఎపిక్ కార్డ్ ప్రతి జతచేయాలన్నారు. ఓటరు నమోదు దరఖాస్తులతో సమర్పించిన సర్టిఫికేట్లను క్షుణ్ణంగా పరిశీలించి వారి వారి స్థాయిలో అప్రువ్ చేయాలన్నారు, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ప్రతిఒక్కరు ఎలక్టోరోల్ లో నమోదయ్యేలా ఓటరు నమోదు శాతం పెంపొందించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్థాయిలో చేపట్టవలసిన ప్రక్రియను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఖమ్మం, కల్లూరు రెవిన్యూ డివిజన్ అధికారులు గణేష్, అశోక్ చక్రవర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా?బి.మాలతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాంబాబు, మాస్టర్ ట్రైనర్ శ్కెలెందర్, తహసీల్దార్‌లు, డిప్యూటీ తహసీల్దార్‌లు, ఎం.పి.ఓలు తదితరులు పాల్గొన్నారు.

రామ మందిర పై మోడీ రాజకీయం: ఆవుల అశోక్

రఘునాధపాలెం,జనవరి17(జనంసాక్షి):
రానున్న ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడం కోసమే రామ మందిర లో బాలరాముడు ప్రతిష్ట కార్యక్రమాన్ని మోడీ వినియోగించుకుంటున్నారని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు బుధవారం నాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని లో ఆయన

పాల్గొని ప్రసంగిస్తూ రామ మందిరంలో బలరాముడు ప్రతిష్టకు కేంద్ర ప్రభుత్వం మితిమీరి జోక్యా%శీ%, ప్రజల విశ్వాసాలను, మతపరమైన భావోద్వేగాలను రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడం మే ఆని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ మతం అయినా వ్యక్తిగతమని, దానిని రాజకీయ ప్రయోజనాల కోసం ఓ సాధనంగా వాడుకోవాలని దుర్బుద్ధితో పాలకులు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో అనేక మత విద్వేష రాజకీయాలను పెంచి పోషిస్తున్నారని ఆయన అన్నారు దేశ అభివృద్ధి ఉద్యోగ కల్పన సంక్షేమం మరచి ఆహార అలవాట్ల, మతం ,మందిరం చుట్టూ మీడియా సహకారంతో దేశ ప్రజలని తిప్పటం ఏమిటని ఆయన అన్నారు . ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమంల కాకుండా అది బిజెపి ఆర్ఎస్ఎస్ కార్యక్రమంలా మార్చి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు .పూర్తికాని మందిరాన్ని హడావుడిగా రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజల మనోభావాలను అవమానపరచడమే అని ఆయన ఖండించారు. దేశంలో రాజకీయ నాయకులు రాజ్యాంగ విలువలైన లౌకిక వాదాన్ని, లౌకికప్రవర్తనను విస్మరించి అన్ని స్థాయిలలో ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని ఇది సరికాదని ఆయన సూచించారు దేశంలో ఏట 17 లక్షల మంది ఆకలితో మరణిస్తున్నారని , లక్షలాది ఉపాధ్యాయ పోస్టులు విద్యాలయాల్లో ఖాళీగా ఉన్నాయని. వివిధ నివేదికలో దేశం తన స్థానాన్ని కోల్పోతున్న పరిస్థితుల్లో దేశాన్ని అభివృద్ధి పదం వైపు కాకుండా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్ప టైంలో బిజీగా ఉన్న మోడీ తన వైఫల్యాన్ని తప్పించుకునేందుకే మత కార్యక్రమాలను దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు .అయోధ్య ట్రస్ట్ కార్యక్రమం నిర్వహించుకోవడం ఎవరికీ అభ్యంతరం లేదని దాన్ని రాజకీయ కార్యక్రమంలా మార్చటంలోనే అభ్యంతరాలు ఉన్నాయని ఆయన అన్నారు హిందువులు ఎవరు అంద భక్తులు కాదని వారు దేశభక్తులని బిజెపి వేస్తున్న పన్నాగంలో ఎవరు చిక్కుకోరని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. గడచిన 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదేశాలతో పోలీసులు అనేకమంది అమాయకులపై అక్రమంగా కేసులు మోపిన రౌడీషీట్ల తెరిచారని వీటినికాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు ప్రజా పాలల్లో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం లేకుండా రాజకీయ ఒత్తిడికి గురి కాకుండా పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అందించేందుకు తొరతరిగిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో డివిజన కార్యదర్శి టీ ఝాన్సీ అధ్యక్షత వహించగా నాయకులు సిహెచ్ శిరోమణి కొల్లేటి నాగేశ్వరరావు మంగతాయి కే శ్రీను శోభ కే శ్రీను రాకేష్ తేజ కేలోతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ వి.పి.గౌతమ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రవాణా శాఖ అధికారి మహ్మద్ గౌస్‌పాషా

ఖమ్మం ఆర్సి, జనవరి 17 (జనంసాక్షి)
ఇటివలే జిల్లాకు బదిలీపై వచ్చిన జిల్లా రవాణా శాఖ అధికారి మహ్మద్ గౌస్‌పాషా బుధవారం నూతన కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.అనంతరం ఫిబ్రవరి, 14 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎక్కువ జనసమూహం ఉండే ప్రదేశాలలో కళాశాలల వద్ద ప్రదర్శించే విధంగా చూడాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. మోటారు వెహికిల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్, సిబ్బంది తదితరులు వారి వెంట పాల్గొన్నారు.

అర్హులందరికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందిస్తాం

మంత్రి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం ఆర్సి, జనవరి17(జనంసాక్షి)
అర్హులందరికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళ్యాణలక్ష్మి పథకం క్రింద 12 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116 ల చొప్పున రూ. 12,01,392 లను అందజేసినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కూసుమంచి ఎంపిడివో ఆర్. రమాదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు బిగ్ షాక్

రోడ్డు ప్రమాద ఘటనలో కేసు నమోదు

హైదరాబాద్,జనవరి17(జనంసాక్షి) : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు బిగ్ షాక్ తగిలింది. ప్రజాభవన్ ముందు జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో బీఆర్ఎస్ నేత, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ పేరును పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. తన కొడుకు సాహిల్ అలియాస్ రాహిల్ దుబాయ్‌కు పారిపోయేందుకు షకీల్ సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. రోడ్డు ప్రమాద ఘటన తర్వాత.. సాహిల్ దుబాయ్ పారిపోయేందుకు మొత్తం పది ముంది సహాయం చేసినట్లు అనుమానిస్తున్నారు. అందులో ఇద్దరిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ఇందులో షకీల్ కూడా తన కొడుకు కోసం సహకరించినట్లు గుర్తించారు. ఇక.. ఇప్పటికే సాహిల్ అలియాస్ రాహిల్‌పై లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అతన్ని దుబాయ్ నుంచి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజా భవన్ ముందు సాహిల్ గత నెల 23వ తేదీన కారుతో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్‌తో ప్రజాభవన్ ఎదుట బారీకేడ్లను తన కారుతో ఢీకొట్టాడు. ఘటన సమయంలో కారులో ఇద్దరు యువకులు, ముగ్గురు యువతులు ఉన్నారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. కారు ప్రమాద విజువల్స్ సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. వాటి ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిపైనా వేటు వేశారు. సోహెల్ ను దుబాయ్ నుంచి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పోలీసులు కేసును తప్పుదోవ పట్టించారన్న విషయం సీపీ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి వెళ్లింది. దీంతో ఆయన అంతర్గత విచారణకు ఆదేశించారు.

మోడల్ మున్సిపాలిటీగా నల్లగొండ అభివృద్ధి: కోమటిరెడ్డి

నల్లగొండ,జనవరి17(జనంసాక్షి):
నల్లగొండను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని రోడ్లు, భవనాల శాఖ మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలో మున్సిపల్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నల్లగొండ నలువైపులా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తామన్నారు. 6 గ్యారంటీలను 100 శాతం అమలు చేస్తామని స్పష్టం చేశారు. క్యాబినెట్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం పై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. మంత్రి వెంట కలెక్టర్ హరి చందన దాసరి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, ఆర్డీవో రవి, తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టు ఎక్కిన తరవాత గుండెపోటు

చెట్టుపైనే ప్రాణాలు వదిలిన గీతకార్మికుడు

యాదాద్రి భువనగిరి,జనవరి17(జనంసాక్షి): మోత్కూర్ పరిధిలోని రాజన్నగూడెంలో విషాదం నెలకొంది. తాటి చెట్టుపైనే గుండెపోటుతో గీత కార్మికుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు వచ్చి గీత కార్మికుడి డెడ్‌బాడీని తాటి చెట్టుపై నుంచి కిందకు దించారు. లక్ష్మయ్య(68) అనే గీత కార్మికుడు కల్లు గీసేందుకు బుధవారం ఉదయం తాటి చెట్టు ఎక్కాడు. కల్లు గీస్తుండగానే ఆయనకు గుండెపోటు వచ్చింది. దీంతో చెట్టుపైనే లక్ష్మయ్య ప్రాణాలొదిలాడు. స్థానిక రైతులు లక్ష్మయ్యను గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని కిందకు దించారు. లక్ష్మయ్య మృతితో ఆయన కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఇంట్లో సిలిండర్ పేలి ఇద్దరికీ తీవ్ర గాయాలు

తుంగతుర్తి జనవరి 17 (జనం సాక్షి)
ఇంట్లో సిలిండర్ ప్రమాదవశాత్తు పేలి ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని ఏనకుంట తండాలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన బానోతు అమ్రూ నాయక్(65) తన మనవరాలు జోష్ణ(9) తో కలిసి ఉండగా ఇంట్లో గ్యాస్ లీక్ అయి ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో వారు ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి వారిని వెంటనే చికిత్స నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరా

అత్యంత బలమైన కరెన్సీలివే..

మన రూపాయి ర్యాంక్ ఎక్కడంటే..?

ప్రపంచంలో అత్యంత బలమైన కరెన్సీల జాబితాను ఫోర్బ్స్ విడుదల చేసింది. వాటి ప్రాముఖ్యతకు దోహదం చేసిన కారణాలనూ వివరించింది. కువైటీ దినార్ ఈ జాబితాలో తొలి స్థానంలో ఉంది. ఈ ఒక్క దినార్ విలువ భారత కరెన్సీలో రూ.270.23కు (3.25 డాలర్లు) సమానం. రూ.220.4 (2.65 డాలర్లు)తో బహ్రెయినీ దినార్ రెండో స్థానంలో ఉంది. ఈ జాబితాలో భారత కరెన్సీ రూపాయి (ఒక డాలర్‌రూ.82.9) 15వ స్థానంలో ఉంది. 2024 జనవరి 10 నాటికి ఉన్న విలువల ఆధారంగా ఈ జాబితాను సిద్ధం చేశారు. ఈ జాబితాలో అమెరికా డాలర్ పదో స్థానంలో ఉండడం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యానికి విస్తృతంగా వినియోగిస్తున్న కరెన్సీ అమెరికా డాలర్ అని ఫోర్బ్స్ తెలిపింది. ప్రాథమిక కరెన్సీ రిజర్వ్‌గానూ దీనివైపే మొగ్గుచూపుతున్నట్లు పేర్కొంది. 1960 లో ప్రవేశపెట్టినప్పటి నుంచి కువైటీ దినార్ ప్రపంచంలోనే అత్యంత బలమైన కరెన్సీగా కొనసాగుతోంది. చమురు నిక్షేపాలు, పన్ను-రహిత వ్యవస్థతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా కొనసాగడమే దీనికి కారణం. స్విస్ ఫ్రాంక్ ప్రపంచంలో అత్యంత స్థిరమైన కరెన్సీ అని ఫోర్బ్స్ తెలిపింది. ఒక యూనిట్‌తో కొనుగోలు చేయగల వస్తువులు, సేవల సంఖ్యబీ మారకం ద్వారా వచ్చే విదేశీ కరెన్సీ మొత్తాన్ని మూల్యాంకనం చేయడం ద్వారా కరెన్సీ విలువను నిర్ణయించినట్లు ఫోర్బ్స్ వివరించింది. ఒక కరెన్సీ ప్రాముఖ్యతను నిర్ణయించడానికి సరఫరా-గిరాకీ, ద్రవ్యోల్బణం, దేశీయ ఆర్థిక వృద్ధి, కేంద్ర బ్యాంకుల విధానాలు, ఆర్థిక స్థిరత్వం వంటి అంశాలన్నీ క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సి ఉంటుందని తెలిపింది.

తొలి 10 కరెన్సీలివే..

కువైటీ దినార్ (రూ.270.23బీ 3.25 డాలర్లు)
బహ్రెయినీ దినార్ (రూ.220.4బీ 2.65 డాలర్లు)
ఒమన్ రియాల్ (రూ.215.84బీ 2.60 డాలర్లు)
జోర్డాన్ దినార్ (రూ.117.10బీ 1.141 డాలర్లు)
జిబ్రాల్టర్ పౌండ్ (రూ.105.52బీ 1.27 డాలర్లు)
బ్రిటిష్ పౌండ్ (రూ.105.54బీ 1.27 డాలర్లు)
కేమన్ దీవుల డాలర్ (రూ.99.76బీ 1.20 డాలర్లు)
స్విస్ ఫ్రాంక్ (రూ.97.54బీ 1.17 డాలర్లు)
యూరో (రూ.90.80బీ 1.09 డాలర్లు)
డాలర్ (రూ.82.9)

టాటా పంచ్ ఈవీ వచ్చేసింది..!

సింగిల్ ఛార్జ్‌తో 421కి.మీ రేంజ్



టాటా మోటార్స్ అనుబంధ టాటా పాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ మరో కొత్త విద్యుత్ కారును విడుదల చేసింది. టాటా పంచ్ ఈవీ పేరుతో కొత్త వాహనాన్ని పరిచయం చేసింది. దీని ధర రూ.10.99 లక్షలు (ఎక్స్‌షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. టాప్ ఎండ్ వేరియంట్ ధర రూ.14.49 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. ఈ ధరలు లిమిటెడ్ పీరియడ్ మాత్రమే అందుబాటులో ఉంటాయని కంపెనీ పేర్కొంది. ఇప్పటికే ఈ కారు బుకింగ్స్ ప్రారంభం కాగా.. జనవరి 22 నుంచి డెలివరీలు ప్రారంభం కానున్నాయి. టాటా అభివృద్ధి చేసిన అడ్వాన్స్‌డ్ ప్యూర్ ఈవీ ఆర్కిటెక్చర్‌పై పంచ్ ఈవీ రూపొందింది. ఈ కారు స్టాండర్డ్, లాంగ్ రేంజ్ వేరియంట్లలో లభిస్తుంది. స్టాండర్డ్ వేరియంట్‌లో 25 కిలోవాట్స్ బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. ఇది సింగిల్ ఛార్జ్‌తో 315 కిలోమీటర్లు రేంజ్ ఇస్తుంది. లాంగ్ రేంజ్ మోడల్‌లో 35 కిలోవాట్స్ బ్యాటరీ ప్యాక్ ఇస్తున్నారు. ఇది సింగిల్ ఛార్జ్‌పై 421 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. మోటార్, బ్యాటరీ ప్యాక్ ఐపీ67 రేటింగ్‌తో వస్తున్నాయి. ఎనిమిదేళ్లు లేదా 1.60 లక్షల కిలోమీటర్ల (ఏది ముందైతే అది) వారెంటీతో వస్తోంది. టాటా స్టాండర్డ్ వేరియంట్‌ను 3.3కిలోవాట్స్ ఏసీ హోమ్ వాల్ బాక్స్‌తో అయితే 9.4 గంటలు ఛార్జ్ చేయాల్సి ఉంటుంది. అదే 7.2కిలోవాట్స్ ఏసీ హోమ్ వాల్ బాక్స్ ఛార్జర్‌తో అయితే 3.6 గంటలు, 15ఏ ప్లగ్‌తో అయితే 9.4 గంటలు ఛార్జ్ చేయాల్సి ఉంటుంది. 50కిలోవాట్స్ డీసీ ఫాస్ట్ ఛార్జర్‌తో కేవలం 56 నిమిషాల్లోనే 10-80 శాతం ఛార్జ్ చేయొచ్చని కంపెనీ పేర్కొంది. లాంగ్ రేంజ్ వేరియంట్‌ను 3.3 కిలోవాట్స్ ఏసీ హోమ్ ఛార్జర్ బాక్స్ లేదా 15ఏ ప్లగ్‌పాయింట్‌తో ఛార్జ్ చేయాల్సి వస్తే 10-100 శాతం ఛార్జ్ అవ్వడానికి 13.5 గంటల సమయం పడుతుంది. 7.2కిలోవాట్స్ ఏసీ హోమ్ వాల్‌బాక్స్ ఛార్జర్‌తో అయితే 5 గంటలు, 50కిలోవాట్స్ డీసీ ఫాస్ట్ ఛార్జర్‌తో అయితే కేవలం 56 నిమిషాల్లో 10-80 శాతం ఛార్జ్ చేయొచ్చని టాటా మోటార్స్ పేర్కొంది. పంచ్ ఈవీ స్మార్ట్, స్మార్ట్+, అడ్వెంచర్, ఎంపవర్డ్, ఎంపవర్డ్+ పేరిట మొత్తం ఐదు వేరియంట్లలో లభిస్తుంది. ఎకో, సిటీ, స్పోర్ట్స్ పేరిట మూడు డ్రైవింగ్ మోడ్స్ ఉన్నాయి. 190 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ ఈ కారు సొంతం. ఎంపవర్డ్ రెడ్, సీవీడ్, ఫియర్‌లెస్ రెడ్, డేటోనా గ్రే, ప్రిస్టైన్ వైట్ రంగుల్లో లభిస్తుంది. ఇందులో 16 అంగుళాల డైమండ్‌కట్ అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. క్యాబిన్‌ను విశాలంగా ఉండేలా తీర్చిదిద్దారు. వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్స్, ఏక్యూఐ డిస్‌ప్లేతో కూడిన ఎయిర్‌ప్యూరిఫైయర్, వాయిస్ అసిస్టెంట్‌తో కూడిన ఎలక్ట్రిక్ సన్‌రూఫ్, యూఎస్‌బీ టైప్-సి ఫాస్ట్ ఛార్జింగ్ పోర్ట్ వంటి సదుపాయాలు ఉన్నాయి. 10.25 అంగుళాల టచ్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 10 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఇచ్చారు. ఆరు వేర్వేరు భాషల్లో 200 వాయిస్ కమాండ్స్‌కు ఇది సపోర్ట్ చేస్తుంది. వైర్‌లెస్ స్మార్ట్‌ఛార్జర్ సదుపాయం కూడా ఉంది. ఇందులో ఆరు ఎయిర్‌బ్యాగులను ఇస్తున్నారు. కాలింగ్, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, 360 డిగ్రీ సరౌండ్ వ్యూ కెమెరా సిస్టమ్, బ్లైండ్ స్పాట్ మానిటర్ వంటి అత్యాధునిక భద్రతా ఫీచర్లను టాటా ఆఫర్ చేస్తోంది.

విమాన టాయిలెట్‌లో చిక్కుకుపోయిన ప్రయాణికుడు

బెంగళూరు జనం సాక్షి:

విమానంలో ఓ ప్రయాణికుడికి చేదు అనుభవం ఎదురైంది. ఫ్లైట్ టేకాఫ్ కాగానే టాయిలెట్ రూమ్‌కు వెళ్లిన అతడు అందులోనే చిక్కుకుపోయాడు. ఈ ఘటన స్పైస్‌జెట్ విమానంలో మంగళవారం చోటు చేసుకొంది. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. 268 విమానం ముంబయి నుంచి బెంగళూరుకు బయలుదేరింది. టేకాఫ్ అయిన కాసేపటికే ప్రయాణికుడు టాయిలెట్ రూమ్‌కు వెళ్లాడు. డోర్ తెరుచుకోకపోవడంతో బయటకు రాలేక భయాందోళనకు గురయ్యాడు. సమాచారం అందుకున్న సిబ్బంది.. తలుపును తెరిచేందుకు తీవ్రంగా యత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో అతడు దాదాపు 100 నిమిషాల పాటు టాయిలెట్‌లోనే ఉండాల్సి వచ్చింది. విమానం బెంగళూరు ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయిన అనంతరం ఇంజినీర్లు వచ్చి తలుపు పగలగొట్టి ప్రయాణికుడిని రక్షించారు. అనంతరం అతడికి ప్రథమ చికిత్స అందించారు. ఈ ఘటనపై స్పైస్‌జెట్ స్పందించింది. "డోర్ లాక్‌లో లోపం కారణంగా అతడు చాలా సేపు టాయిలెట్‌లోనే ఉన్నాడు. సిబ్బంది ప్రయాణికుడికి అన్ని విధాలుగా సహకరించారు. అతడిని బయటకు తీసుకొచ్చిన వెంటనే వైద్య సహాయం అందించాం" అని సంస్థ ప్రతినిధి తెలిపారు.

'నా సమాధానం చూడండి.. క్లారిటీ వస్తుంది'

థరూర్ విమర్శలకు సింధియా కౌంటర్

దిల్లీ జనం సాక్షి:

ఉత్తరాదిలో నెలకొన్న పొగమంచు వల్ల విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. పదుల సంఖ్యలో విమానాలు రద్దవుతుండటంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఈ పరిస్థితి రాజకీయ విమర్శలకు దారితీసింది. దీనిపై పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్‌ల మధ్య మాటల యుద్ధం నడిచింది. విమానాల ఆలస్యం, ఇతర సమస్యలపై థరూర్ కొన్ని నివేదికలను షేర్ చేయగా మంత్రి వాటికి సమాధానం ఇచ్చారు. 'ఇంటర్నెట్ ఎంపిక చేసిన కొన్ని కథనాలను షేర్ చేయడం పరిశోధన కిందకు రాదు. శశిథరూర్, కాంగ్రెస్ ఐటీ సెల్ కోసం వాస్తవాలను వెల్లడిస్తున్నాను. పౌర విమానయానం వంటి సాంకేతిక రంగాలపై వారి అవగాహన లోపాన్ని అధిగమించడానికి అవి సహాయపడతాయి' అని థరూర్‌కు మంత్రి కౌంటర్ ఇచ్చారు. కేంద్రం తీసుకుంటున్న చర్యలు, కల్పిస్తోన్న సదుపాయాల గురించి వెల్లడించారు. గత కొన్ని రోజులుగా విమాన సర్వీసులు గంటల పాటు ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఎలాంటి సదుపాయాలు కల్పించట్లేదని, ఆలస్యంపై సమాచారం కూడా ఇవ్వట్లేదని వాపోతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఓ ఇండిగో పైలట్‌పై ప్రయాణికుడు దాడి చేసిన ఘటన చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. అలాగే కొందరు ప్రయాణికులు విమానం పక్కనే నేలపై కూర్చొని ఆహారం తీసుకుంటున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. విమానాశ్రయంలో ఈ సదుపాయాల లేమిని తీవ్రంగా పరిగణించిన కేంద్రం వెంటనే సంబంధిత సంస్థలకు నోటీసులు జారీ చేసింది.

మేయర్ ఎన్నికలు..

కాంగ్రెస్, ఆప్, భాజపా నేతల ఘర్షణ

చండీగఢ్ జనం సాక్షి:

చండీగఢ్‌లో మేయర్ ఎన్నికలు జరగనున్న వేళ స్థానిక నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకొంది. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), భాజపాకు చెందిన కార్యకర్తలు ఒకరిపై మరొకరు దాడికి దిగారు.

వివరాల్లోకి వెళితే..

జనవరి 18న జరిగే స్థానిక ఎన్నికలపై విపక్ష కూటమి 'ఇండియా'లోని కాంగ్రెస్, ఆప్‌లు తొలుత ఏకాభిప్రాయానికి వచ్చాయి. సీనియర్ డిప్యూటీ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులకు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీపడనున్నారు. పార్టీల నిర్ణయం మేరకు తాను మేయర్ పదవి కోసం వేసిన నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకునేందుకు కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ జస్బీర్ సింగ్ బంటి మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. ఈ క్రమంలోనే అక్కడికి బంటి తండ్రి చేరుకున్నారు. భాజపాకు మద్దతు ఇచ్చే ఆయన.. తన కుమారుడిని కాంగ్రెస్ నేతలు కిడ్నాప్ చేశారని ఆరోపిస్తూ బంటిని తన వెంట పంపించాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలతో అక్కడున్న కాంగ్రెస్, ఆప్, భాజపా కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకొంది. సమాచారం అందుకున్న పోలీసులు కార్యాలయం వద్దకు చేరుకొని పరిస్థితిని అదుపు చేసి బంటిని అతని ఇంటికి పంపించారు. అనంతరం బంటి స్పందిస్తూ.. తాను ఎప్పటికీ కాంగ్రెస్‌తోనే ఉంటానంటూ వీడియో సందేశం పంపారు.

సూచీలు ఢమాల్..

సెన్సెక్స్ 1600 పాయింట్లు డౌన్

ముంబయి జనం సాక్షి:

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్, నిఫ్టీ భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. పశ్చిమాసియాలో ఆందోళనకర వాతావరణం, వడ్డీ రేట్ల కోత విషయంలో ఆశలు మందగించడం, దేశీయ సూచీల్లో ప్రధాన కంపెనీ హెచ్‌డీఎఫ్‌సీ షేర్లు భారీ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోవడం వంటి కారణాలు మార్కెట్లను పడేశాయి. వరుస లాభాలతో సూచీలు గరిష్ఠాలకు చేరిన వేళ మదుపరులు లాభాల స్వీకరణకు దిగడమూ మరో కారణం. వెరసి సెన్సెక్స్ 1600 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 21,500 స్థాయికి చేరింది. 16 నెలల తర్వాత సెన్సెక్స్‌కు ఇదే అత్యధిక నష్టం. 2022 జూన్ 13న సెన్సెక్స్ 1,456 పాయింట్ల మేర నష్టపోయింది. క్రితం ముగింపు 73,128 పాయింట్లతో పోలిస్తే ఈ ఉదయం సెన్సెక్స్ 71,998.93 పాయింట్ల వద్ద భారీ నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 71,429.30- 72,484.80 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 1628.01 పాయింట్ల నష్టంతో 71,500.76 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 460.35 పాయింట్ల నష్టంతో 21,571.95 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టీసీఎస్, నెస్లే ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాలు చవిచూశాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 83.14గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ధర 76.70 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2027 డాలర్ల స్థాయిలో కొనసాగుతోంది.

నష్టాలకు కారణాలు ఇవే..

సూచీల భారీ నష్టాల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కీలక భూమిక పోషించింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి ఆ బ్యాంక్ ప్రకటించిన ఫలితాలు అటు కంపెనీ షేర్లతో పాటు సూచీలనూ పడేశాయి. మెరుగైన లాభాలు ప్రకటించినప్పటికీ.. మదుపరులను ఏమాత్రం మెప్పించలేదు. రుణాల్లో వృద్ధి, మార్జిన్ల విషయంలో బ్రోకరేజీ సంస్థల అంచనాలను అందుకోకపోవడంతో బ్యాంక్ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. ఇంట్రాడేలో షేరు 8 శాతానికిపైగా నష్టపోయింది. అమెరికా, ఐరోపా మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. నేటి ఆసియా- పసిఫిక్ సూచీలదీ అదే బాట. దీనికితోడు చైనా ఆర్థిక వ్యవస్థ నాలుగో త్రైమాసికంలో 5.2 శాతం వృద్ధిని నమోదు చేసింది. అంచనాలను అందుకోకపోవడంతో చైనా మార్కెట్లూ నష్టపోయాయి. ఆయా మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలతో మన మార్కెట్లూ నష్టపోయాయి. డాలర్ ఇండెక్స్, క్రూడాయిల్, ఇతర కమొడిటీలు పెరగడమూ నెగిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ఇవన్నీ మన దిగుమతులపై ఒత్తిడి పెంచడంతో పాటు, కరెంట్ ఖాతా పెరుగుదలకు దోహదం చేస్తాయన్న ఆందోళనలతో సూచీలు పతనమయ్యాయి. మిడ్, స్మాల్ క్యాప్ సెగ్మెంట్లలో షేర్ల విలువ భారీగా పెరగడమూ సూచీలపై ప్రభావం చూపినట్లు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇటీవల సూచీలు సరికొత్త జీవనకాల గరిష్ఠాలను నమోదు చేసిన నేపథ్యంలో కొంత వరకు స్థిరీకరణ ప్రభావమూ ఉన్నట్లు వివరించారు.

ఐఏఎన్ఎస్ న్యూస్ ఏజెన్సీలో అదానీకి పూర్తి వాటా

దిల్లీ జనం సాక్షి:

ప్రముఖ వ్యాపార వేత్త గౌతమ్ అదానీ తన మీడియా వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. ఇటీవల ప్రముఖ న్యూస్ ఏజెన్సీ ఐఏఎన్ఎస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో మెజారిటీ వాటాలు కొనుగోలు చేసిన అదానీ గ్రూప్..తాజాగా దాన్ని మరింత పెంచుకుని మీడియా సంస్థపై పూర్తి నియంత్రణ సాధించింది. ఈ విషయాన్ని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ వెల్లడించింది. అదానీ గ్రూప్‌నకు చెందిన ఏఎంజీ మీడియా నెట్‌వర్క్ లిమిటెడ్ ద్వారా ఇటీవల ఐఏఎన్ఎస్‌లో 50.50శాతం వాటాను కొనుగోలు చేశారు. ఇప్పుడు దాన్ని ఓటింగ్ హక్కులతో 76శాతం, ఓటింగ్ హక్కులు లేకుండా 99.26 శాతానికి పెంచుకున్నారు. ఇందుకు రూ.5 కోట్ల పెట్టుబడి పెట్టినట్లు కంపెనీ తెలిపింది. జనవరి 16న జరిగిన న్యూస్ ఏజెన్సీ బోర్డు సమావేశంలో ఈ వాటాల పెంపునకు ఆమోదం లభించింది. ఇకపై ఏఎంజీ మీడియా నెట్‌వర్క్ అనుబంధ సంస్థగా పనిచేస్తుందని అదానీ గ్రూప్ వెల్లడించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఐఏఎన్ఎస్ ఆదాయం రూ.11.86 కోట్లుగా ఉంది. గతేడాది మార్చిలో బిజినెస్, ఫైనాన్షియల్ న్యూస్ అందించే క్వింటిలియన్ బిజినెస్ మీడియా కొనుగోలుతో మీడియా రంగంలోకి అడుగుపెట్టిన అదానీ.. అదే ఏడాది డిసెంబర్‌లో ఎన్డీటీవీలో 65 శాతం వాటాను చేజిక్కించుకున్నారు.

మేనిఫెస్టోకు కాంగ్రెస్ కసరత్తు..

సూచనలివ్వాలంటూ ప్రజలకు పిలుపు

దిల్లీ జనం సాక్షి:

ఈ ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ తీవ్రంగా యత్నిస్తోంది. పార్టీ మేనిఫెస్టోలో ఎలాంటి అంశాలు చేర్చాలనే విషయంపై కసరత్తు చేస్తోంది. దీని రూపకల్పనలో భాగస్వాములు కావాలంటూ ప్రజలకు పార్టీ పిలుపునిచ్చింది. మేనిఫెస్టోను రూపొందించేందుకు ఏర్పాటు చేసిన కమిటీకి కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం నేతృత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. కమిటీ సభ్యులు ప్రతి రాష్ట్రంలోని ప్రజలతో సంప్రదింపులు జరిపి సూచనలు సేకరిస్తారని ఆయన తెలిపారు. ఇది ప్రజల మేనిఫెస్టో అని అన్నారు. సూచనల కోసం ఈమెయిల్, ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు చిదంబరం వెల్లడించారు. వీటి ద్వారా దేశవ్యాప్తంగా వీలైనంత ఎక్కువమంది నుంచి సూచనలు స్వీకరిస్తామన్నారు.

భారతీయం అంతర్జాతీయం

భద్రతా బలగాల పైకి బాంబులు విసిరిన మిలిటెంట్లు

ఇంఫాల్ జనం సాక్షి:

ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో మరోసారి హింసాత్మక ఘటన చోటుచేసుకుంది. భారత్-మయన్మార్ సరిహద్దుల్లోని మోరేలో భద్రతా బలగాల పోస్ట్‌పై మిలిటెంట్లు దాడి చేశారు. బాంబులు, రాకెట్ ఆధారిత గ్రనేడ్లు విసిరారు. ఈ ఘటనలో ఓ పోలీసు కమాండో మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. దాడిలో కమాండో పోస్ట్ వద్దనున్న పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. మిలిటెంట్ల దాడిని భద్రతా దళాలు తిప్పికొడుతున్నాయి. ప్రస్తుతం అక్కడ భీకర కాల్పులు కొనసాగుతున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇటీవల మోరే ప్రాంతంలో ఓ పోలీసు అధికారి హత్యకు గురయ్యారు. ఆ కేసులో ఇద్దరు అనుమానితులను అరెస్టు చేశారు. దీంతో రెండు రోజుల క్రితం కుకీ గ్రూప్‌లు పెద్దఎత్తున ఆందోళన చేపట్టాయి. మోరే నుంచి రాష్ట్ర పోలీసులను పంపించాలని డిమాండ్ చేశాయి. ఈ ఆందోళనలు జరిగిన రోజుల వ్యవధిలోనే తాజాగా కమాండ్ పోస్ట్‌పై దాడి జరగడం గమనార్హం. ఈ దాడికి పాల్పడింది కుకీ మిలిటెంట్లేనని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా.. గతేడాది మణిపుర్‌లో కొన్ని నెలల పాటు తీవ్ర ఘర్షణలు చెలరేగిన విషయం తెలిసిందే. ఆ హింసాత్మక ఘటనల్లో 180 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో శాంతియుత పరిస్థితులు నెలకొంటున్న వేళ.. మళ్లీ ఉద్రిక్తతలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

ఆలయంలో నటుడి కుమార్తె వివాహం.. హాజరైన మోదీ

తిరువనంతపురం జనం సాక్షి:

మలయాళ నటుడు, భాజపా నేత సురేశ్ గోపి కుమార్తె వివాహానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. కేరళ పర్యటనలో ఉన్న ఆయన.. కొచ్చిలో రోడ్ షో చేపట్టిన అనంతరం త్రిస్సూర్ వచ్చారు. గురువాయూర్ ఆలయంలో కొత్త జంటను ఆశీర్వదించి వారిద్దరికీ వరమాలలు అందించారు. దీనికి సంబంధించిన దృశ్యాలు మీడియాలో దర్శనమిచ్చాయి. సురేశ్ గోపి కుటుంబం, కొత్త జంటతో మాట్లాడిన మోదీ.. వారితో ఫొటోలు తీసుకున్నారు. ఈ వేడుకలో మోహన్‌లాల్, మమ్ముట్టి, తదితర మలయాళ నటులు సందడి చేశారు. వారితోనూ ప్రధాని ముచ్చటించారు. అలాగే మరో 30 జంటలను ఆశీర్వదించారు. వధువు భాగ్య సురేశ్.. సురేశ్ గోపి పెద్ద కుమార్తె. ఇదిలా ఉండగా.. బుధవారం ఉదయం ప్రధాని గురువాయూర్‌లోని కృష్ణుడి ఆలయంలో పూజలు చేశారు. దానికి సంబంధించిన చిత్రాలను ఎక్స్‌లో షేర్ చేశారు. వాటిలో ఆయన సంప్రదాయ దుస్తుల్లో కనిపించారు. ప్రతి భారతీయుడి సుఖ సంతోషాల కోసం పూజలు చేసినట్లు వెల్లడించారు. ప్రధాని రాకతో ఆలయం వద్ద కట్టుదిట్టమైన భద్రత కనిపించింది. హెలిప్యాడ్ వద్దకు భారీసంఖ్యలో మద్దతుదారులు రావడంతో ఆ ప్రాంతమంతా కోలాహలంగా కనిపించింది. కొన్ని నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో.. మోదీ దక్షిణాది రాష్ట్రాలపై ప్రధానంగా దృష్టి సారించారు. నిన్న కొచ్చిలో రోడ్‌షో పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

పద్మశాలి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి(జనంసాక్షి): తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టిపియుఎస్) క్యాలెండరును బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ఆవిష్కరించారు. పెద్దపల్లి కలక్టరేట్ లో అదనపు కలెక్టర్ కార్యాలయంలో క్యాలెండర్ విడుదల చేసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సేవాభావం అలవర్చుకుని సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలని పిలుపునిచ్చారు. పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందాలని సూచించారు. పెద్దపల్లి జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలిపాక సారయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాముల దత్తాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, అసోసియేట్ అధ్యక్షులు గౌడ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు మహేశుని వెంకటేశం, సహాయకార్యదర్శి వేముల సతీష్ కుమార్, బత్తుల వినయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెండెం సత్యనారాయణ, కార్యవర్గసభ్యులు మామిడాల కరుణాకర్, చిలగాని అశోక్ కుమార్, గట్టు రమేష్ లతో పాటు ప్రాథమిక సభ్యులు సిరిపురం రాఘవులు, పులి గోపికృష్ణ, వేముల రమేష్, మిట్టపెల్లి తిరుపతి, బూర మోహన్, పి.కుమారస్వామి, ఎల్లె రమాదేవి, యన్.రాజు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ బరిలో స్థానికున్ని గెలిపించాలి

ఓయూ ప్రొఫెసర్ నతానియేలు

పెద్దపల్లి(జనంసాక్షి): పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వలస నాయకులకు అడ్డా కాకూడదని, రానున్న ఎంపీ ఎన్నికల్లో స్థానికున్ని అయిన తనను గెలిపించాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ నతానియేలు ప్రజలను కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు పెద్దపల్లి పార్లమెంట్ నుండి నియోజక వర్గానికి సంబంధం లేని వారు ఎన్నికయ్యారని అన్నారు. వలస రాజకీయ నాయకుల వల్ల పెద్దపల్లి ఎక్కువ వెనుకబడిందని వాపోయారు. పార్లమెంట్ నియోజక వర్గం అన్ని రంగాల్లో నిరాదరణకు గురైందని ఆరోపించారు. సమస్యల పరిష్కారంలో వలస నాయకులు విఫలమయ్యారని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని తన అభ్యర్థిత్వాన్ని బలపరచి గెలిపించాలని నతానియేలు ప్రజలను కోరారు. సమావేశంలో బంద్ సొసైటీ అధ్యక్షులు, పల్లెల వీరస్వామి, దొడ్డి బాపు, జంగ మహేందర్ రెడ్డి, కర్రె మహేందర్ రెడ్డి, యాలాద్రి సపోజ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఆకారపు రాజీనామా

- త్వరలో కాంగ్రెస్‌లో చేరిక
- ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడ్డ గత ప్రభుత్వం
- అందుకే ఓడించారని భాస్కర్‌రెడ్డి వెల్లడి

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి): బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆకారపు భాస్కర్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. త్వరలో ఆయన కాంగ్రెస్ గూటికి చేరబోతున్నారు. ఈ మేరకు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తన రాజీనామాను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదేళ్ల క్రితం తాను వందలాది మంది సీనియర్ కార్యకర్తలతో బీఆర్ఎస్ పార్టీలో చేరానని చెప్పారు. కానీ ఈ ఐదేళ్లలో రాష్ట్ర, జిల్లా నాయకత్వం తమను నిర్లక్ష్యం చేసిందని, ప్రోత్సహించకుండా అవమానాలకు గురిచేసిందని తెలిపారు. దీనికితోడు నేతలు ప్రజలకు అందుబాటులో లేకుండా అనేక ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని విమర్శించారు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. అందుకే ఆ పార్టీకి రాజీనామా చేసి సొంత గూటికి చేరబోతున్నట్లు ప్రకటించారు. త్వరలోనే వెయ్యి మందికి పైగా కార్యకర్తలతో హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్సీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మరో వైఎస్ రాజశేఖర్ రెడ్డిలా కార్యక్రమాలు చేపడుతూ దూసుకుపోతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తామన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో ఏ అభ్యర్థిని ప్రకటించినా గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. పార్టీలో చేరాక తమ పనితనం ఏంటో చూపిస్తామని వెల్లడించారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రకు సంఘీభావం ప్రకటించారు. విలేకరుల సమావేశంలో వాసాల రవీందర్, ఎం ఏ. కరీం, ఎండి. ఆసిఫ్, తాళ్లపల్లి అంజయ్య గౌడ్, ఎండి. సలీం, ఎండి. ఖదీర్, ఎండి. సయ్యద్ గౌస్, ఎం ఏ. నహీం, కె. జగన్ రెడ్డి, ఎండి. కుర్షిద్ అలీ, ఎం ఏ. రహమాన్, ఎండి. తహసీన్, కాసారపు ఎల్లయ్య, సయ్యద్ కాజా గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్

యైటింక్లయిన్ కాలనీ జనవరి 17 (జనంసాక్షి) : ఈ నెల 28 న జరిగే సింగరేణి అధికారుల సంఘం ఎన్నికలలో భాగంగా బుధవారం ఆర్జీ-2 ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణని కలిసి తమ తమ నామిషన్స్ అందజేశారు. ఇందులో సెక్రటరీగా పెద్ది నర్సింహులు, జాయింట్ సెక్రటరీగా దీటీ చంద్రమౌళి, (సీనియర్ సర్వే అధికారి), తదితర పోస్టులకు ఎస్. మధుసూధన్, వెంకటరాంరెడ్డి, సంపత్, శంకర్, తిరుపతి, జనార్దన్ నితిన్‌లు నామీనేషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహరావు, డీజీఎం(ప) జీ. రాజేంద్రప్రసాద్, డీజీఎం(సి) ధనుంజయ్, డీజీఎం(సర్వే) దేశాయ్, డీజీఎం (ఫై) రామాచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 6 లోపు మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మద్

పెద్దపల్లి (జనంసాక్షి) : ఫిబ్రవరి 6 లోపు మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెక్రటరీ, టి.ఎం.ఆర్.ఈ.ఐ.ఎస్ ,హైదరాబాద్ ఆదేశాల ప్రకారం, 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలలో 5 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందడం కొరకు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవడానికి నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని 3 మైనారిటీ పాఠశాలల్లో 5వ తరగతిలో రామగుండం మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో మైనార్టీ విద్యార్థులకు 60 సీట్లు, బీసీ-10, ఎస్సీ-5, ఎస్టీ-3, ఓసీ-2 కలిపి మొత్తం 80 సీట్లకు, పెద్దపల్లి/మంథని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో మైనార్టీ విద్యార్థులకు 30 సీట్లు, బీసీ- 5, ఎస్సీ-2, ఎస్టీ-2, ఓసీ-1 కలిపి మొత్తం 40 సీట్లకు, వీటికి అదనంగా 6,7,8 తరగతులలో మిగిలిన సీట్లకు అలాగే రామగుండం/మంథని మైనారిటీ బాలుర/బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసి, బైపిసి కోర్సులకు, పెద్దపల్లి మైనారిటీ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంఈసి, సిఈసి కోర్సులకు (ముస్లింలు, క్రిస్టియన్లు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, పార్సిలు మాత్రమే) ధరఖాస్తు చేసుకోవచ్చని, ఎలాంటి ఫీజు లేకుండానే ఫిబ్రవరి 6 లోపు ఆన్ లైన్ లోడబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .టీ ఎం ఆర్ ఇ ఐ ఎస్ .తెలంగాణ .గోవ్ .ఇన్ వెబ్ సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్ (అవసరమైనచో), సెల్ నంబరు,నివాస ధృవీకరణ సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు .మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలపై ఇతర వివరాలకు పాఠశాలల లేదా కళాశాలల ప్రిన్సి పాళ్లను (పెద్దపల్లి గర్ల్స్ స్కూల్ 7331170848, పెద్దపల్లి గర్ల్స్ కాలేజీ 9603313883, రామగుండం బాలుర స్కూల్ 7331170845, రామగుండం బాలుర కాలేజీ 9948978628, మంథని గర్ల్స్ స్కూల్ - 7995057944, మంథని గర్ల్స్ కాలేజీ- 79950 57944 నందు సంప్రదించాలని తెలిపారు.

ఫిబ్రవరి 11న రాష్ట్రస్థాయి కరాటే పోటీలు

కరీంనగర్ బ్యూరో, జనవరి 17 (జనంసాక్షి) : ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ యొక్క ఇంటరేట్ కరాటే చాంపియన్ షిప్ పోటీలు 11వ ఫిబ్రవరి 2024న స్థానిక ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో నిర్వహించనున్నట్లు ఈ మేరకు బుధవారం కరాటే పోటీలకు సంబంధించిన బ్రోచర్ను ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత చైర్మన్ డా.వి. నరేందర్ రెడ్డి విడుదల చేసినారు. ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమి చీఫ్ ఇన్స్ట్రక్టర్ కె. వసంత్ కుమార్, పలువురు ఇన్స్ట్రక్టర్లు పుల్లూరి శ్రీనివాస్, బి. ప్రవీణ్ గౌడ్, తిరుపతి, రాజశేఖర్ రెడ్డి, సందీప్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 11న జరిగే రాష్ట్రస్థాయి జరిగే కరాటే పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు వి.నరేందర్ రెడ్డి తెలిపారు.

పరామర్శ

గోదావరిఖని(జనంసాక్షి) బీఎంఎస్ నాయకులు మంచినీళ్లస్వామి పెద్దకర్మ కార్యక్రమం పాలకుర్తి మండలం బసంత్‌నగర్ సమీపంలోని తన స్వగ్రామం రామారావుపల్లెలో జరిగింది.బుధవారం బీఎంఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య, కేంద్ర కమిటీ సభ్యులు మాదాసి రవీందర్, ఆర్జీ-1 ఉపాధ్యక్షులు ఆకుల హరిణ్, పిట్ కార్యదర్శులు తాట్ల లక్ష్మయ్య, పల్లె శ్రీనివాస్, పెంచాల వెంకటస్వామి, పోలు యాదగిరి, శ్రీనివాస్, ఎలక్ట్రీషియన్ హరీష్ పాల్గొన్నారు.

హైకోర్టులో కేసు తేలాకే నామినేటెడ్ ఎమ్మెల్సీలు

సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. ఆర్టికల్ 171 ప్రకారం.. తమను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం నామినేట్ చేసిందని.. గవర్నర్‌కు తిరస్కరించే హక్కు లేదని వాదించారు. ఆయా పిటిషన్లపై ఇటీవల హైకోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కేబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ అడ్డుకోలేంటూ శ్రవణ్, సత్యనారాయణ తరుపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఆర్టికల్ 361 ప్రకారం ఈ పిటిషన్‌కు అర్హత లేదని గవర్నర్ తరపు కౌన్సిల్ కోర్టుకు తెలిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు పిటిషన్ మెంటేనబిలిటీపై విచారణ జరుపుతామని పేర్కొంటూ విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.మొత్తంగా గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి గవర్నర్ ఇలా షాకిచ్చారు. ఆ ఎమ్మెల్సీల భర్తీపై ప్రభుత్వం ఎలాంటి సిఫారసులు చేసినా అంగీకరించేది లేదని తెలిపింది. వాటిపై ఇప్పటికే కోర్టులో కేసు ఉందని ఆ కేసు పరిష్కారం అయిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. రాజ్ భవన్ ప్రకటనతో రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ చేయాలని అనుకుంటున్న కాంగ్రెస్‌కు గట్టి షాక్ తగిలినట్లయింది. గతంలోనే గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నవారిని సిఫార్సు చేయాలని సూచించారు. అటువంటివారి పేర్లను పంపితే ఆమోదిస్తానని తమిళి సై తెలిపారు. అయితే ఆ తర్వాత మరో ఇద్దరి పేర్లను కేసీఆర్ రాజ్ భవన్‌కు పంపలేదు. ఈ లోపు ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు రెండు గవర్నర్ స్థానాలు ఖాళీగా ఉన్నందున కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పేర్లను సిఫారసు చేయాలని అనుకున్నారు. కానీ కోర్టులో కేసు తేలే వరకూ ఏ సిఫార్సులు అంగీకరించేది లేదని గవర్నర్ ముందుగానే చెప్పడంతో ... ఆ రెండు స్థానాల భర్తీ ఇప్పుడప్పుడే ఉండదని తేలిపోయింది.

తెలంగాణకు ఆరుగురు ఐపిఎస్‌లు

ఈ అధికారులంతా 2022 బ్యాచ్‌కు చెందిన వాళ్లు. తెలంగాణకు అయేషా ఫాతిమా, మంధారే సోహం సునీల్, సాయి కిరణ్, మనన్ భట్, రాహుల్ కాంత్, రుత్విక్ సాయిని కేటాయించారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి అదనంగా ఐపీఎస్ అధికారులను కేటాయించాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆరుగురిని కేటాయించారు. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన అధికారుల పేర్లపై స్పష్టత రావాల్సి ఉంది.

కేఆర్ఎంబీ ఆధీనంలోకి నాగార్జున సాగర్

కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ సమీక్ష నిర్వహించారు.సాగర్ నిర్వహణ అంతా కేఆర్ఎంబీకి అప్పగించే విషయమై ప్రభుత్వాలతో చర్చించిన తర్వాతే నిర్ణయం చెబుతామని రెండు రాష్ట్రాల అధికారులు తెలిపారు. విద్యుత్ ప్రాజెక్టులు, అవుట్‌లెట్స్, సాంకేతిక పరిమితులపైనా నిర్ణయం తీసుకోవాలని అధికారులు కోరారు. ఏపీ అవుట్‌లెట్స్ ఎవరి పరిధిలో ఉండాలనేది తేలాల్సి ఉందన్నారు.సాంకేతిక అంశాలపై ఇద్దరు సీఈలు చర్చించి నిర్ణయానికి రావాలని జలశక్తిశాఖ సూచించింది. దీనిపై నివేదిక వచ్చాకే తదుపరి భేటీ ఉంటుందని స్పష్టం చేసింది. సాగర్ భద్రత, కార్యకలాపాలను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్రం ఆదేశించినట్టు సమాచారం. సాగర్ వద్ద సీఆర్‌పీఎఫ్ పర్యవేక్షణ కొనసాగించాలని ఏపీ, తెలంగాణ అధికారులు ఏకాభిప్రాయం వ్యక్తం చేసినట్లు జలశక్తిశాఖ అధికారులు తెలిపారు.

నెలాఖారులోగా రైతుబంధు

కష్టాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడబోమని, ఎన్నికల సమయంలో రైతాంగ డిక్లరేషన్ లో పొందుపర్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి భరోసా కల్పించారు. ఇప్పటికే రెండెకరాలలోపు వ్యవసాయ భూమి కలిగిన 29 లక్షల మంది రైతులకు రైతు బంధు అందించామని, మిగతా రైతులకు కూడా రేపటి నుంచి వారి ఖాతాల్లో రైతు బంధు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నెలాఖరు లోపు రైతులందరి ఖాతాల్లో రైతు బంధు నిధులు పడతాయని స్పష్టం చేశారు. రైతులకు రుణమాఫీని అమలు చేసే విషయంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో పట్టుదలతో కృషి చేస్తున్నారని అన్నారు. యాసంగి సీజన్‌లో రైతుబంధు వేయడానికి రూ.7,625 కోట్ల నిధులు అవసరం కాగా.. ఇప్పటివరకు ఎకరం లోపు పొలం ఉన్న 21 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రూ.1,050 కోట్లు జమ చేసింది. మిగతా రైతులకు మనీ రావాల్సి ఉంది. మిగతా నిధుల కోసం కేంద్రాన్ని రూ.13,500 కోట్ల రుణం తీసుకునేందుకు అనుమతి కోరగా.. కేంద్రం రూ.9 వేల కోట్ల రుణం తీసుకోవడానికి అనుమతి ఇచ్చింది. వాటిలో 2 వేల కోట్లు ఈనెల వచ్చే అవకాశం ఉందని తెలిసింది. ఈ రుణం నుంచి కొంత రైతుబంధు పథకం కింద రైతులకు జమ చేసే అవకాశాలు ఉన్నాయి.

రామగుండం కార్పొరేషన్‌పై బీజేపీ నజర్?

కార్పొరేటర్లతో టచ్‌లో ఉన్న అధిష్టానం..! ● క్యాంపుకు తరలనున్న కార్పొరేటర్లు ● 'మేయర్'ను దించేందుకు యత్నాలు?

(జనంసాక్షి-గోదావరిఖని): రామగుండం కార్పొరేషన్‌పై బీజేపీ నజర్ పడినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. కార్పొరేషన్‌లోని కార్పొరేటర్లతో బీజేపీ అధిష్టానం టచ్‌లోకి వచ్చినట్టు సమాచారం.మేయర్‌ను దించేందుకు కార్పొరేటర్లు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టుగా వార్తలు వస్తున్నాయి. కార్పొరేటర్లు ఏకంగా పెద్ద సంఖ్యలో క్యాంపునకు తరలుతున్నట్టు ముమ్మర ప్రచారం జరుగుతోంది.రామగుండం కార్పొరేషన్ పరిధిలో దావనంలా ప్రచారం జరుగుతోంది. అయినా బీఆర్ఎస్ అధిష్టానం నష్ట నివారణ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్న సందేహాలు ప్రజల్లో ఉన్నాయి.అయితే కార్పొరేంటర్లు మేయర్‌పై ఎందుకు అసంతృప్తితో ఉన్నారన్న విషయాన్ని బీఆర్ఎస్ జిల్లా స్థాయి నాయకత్వం కానీ..రాష్ట్ర నాయకత్వం కానీ ఎందుకు తెలుసుకోవడంలేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మేయర్‌పై కార్పొరేటర్లు మూకుమ్మడిగా అసమ్మతి రాగం వినిపించినా..మేయర్‌ఎందుకు మిన్నకుండిపోతున్నారన్న ప్రశ్నలు కూడా ఉత్పన్నమవుతున్నాయి.ఇప్పటికే పెద్ద సంఖ్యలో 22 మంది కార్పొరేటర్లు బీజేపీ నేతలతో

మంతనాలు జరిపినట్టు..జరుపుతున్నట్టు కూడా పేరు చెప్పని ఓ కార్పొరేటర్ చెప్పడం గమనార్హం.ఇదే కోవలో మరో 10మంది కార్పొరేటర్లు కూడా వీరి వెంట వెళ్లడానికి కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. బీజేపీ కేంద్ర మంత్రి, మరో ఎంపీతో పలు దఫాలుగా చర్చలు జరిగాయని తెలిసింది.బీజేపీకి మద్దతు ఇవ్వాలని, కలిసి పనిచేసుకుంటామని వారు కార్పొరేటర్లతో అన్నట్టుగా సమాచారం.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గం నుంచి బీజేపీని గెలిపించాలని మంత్రి, ఎంపీ కోరినట్టు సమాచారం.మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ మేయర్ మార్పు ఉండదని, అందరు కలిసి పనిచేసుకుంటారని ఇటీవల ప్రకటించారు.అయినా మేయర్‌పై కార్పొరేటర్ల అసంతృప్తి తగ్గలేదు.మేయర్‌ను కార్పొరేటర్లు డివిజన్ల అభివృద్ధి..నిధుల కేటాయింపు విషయంలో అడిగితే సమాధానం ఇవ్వడంలేదని, కొత్త మేయర్ వచ్చిన తరువాత నిధులు తీసుకోవాలని వ్యంగ్యంగా మాట్లాడుతున్నారని కార్పొరేటర్లు అనుకున్నట్టు తెలిసింది.డివిజన్లకు నిధులు కేటాయించే విషయంలో కూడా మేయర్ పక్షపాత దోరణి అవలంభిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.మేయర్ అనునాయకులకు నిధుల కేటాయింపు, అభివృద్ధికి సహకరిస్తున్నారని పలువురు కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో మొదలైన ముసలం: అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పటి నుంచి రామగుండం కార్పొరేషన్ కార్పొరేటర్లలో ముసలం మొదలైందని పలువురు తెలిపారు.అప్పటి నుంచి బీఆర్ఎస్ కార్పొరేటర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. అసంతృప్తిగా ఉన్న కార్పొరేటర్లను బుజ్జగించే పని అధిష్టానం చేస్తుందా లేదా వేచిచూడాల్సిందే.

పట్టుబడిన 5 వాహన జనవరి 18న వేలం

- ఎక్సైజ్ సీఐ ఎం శ్రీనివాస్

పెద్దపల్లి(జనంసాక్షి) : వివిధ నేరాలలో పట్టుబడిన 5 వాహనాలను జనవరి 18న ఉదయం 10 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ లో వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎం.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలం వేయు వాహనాలలో హెూండా షైన్, బజాజ్ పల్సర్, గ్లామర్, సిబి ట్విస్ట్, స్ప్లెండర్ ఉన్నట్లు, అన్ని వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో ఉన్నట్లు ఎక్సైజ్ సి.ఐ. ఎం.శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

కలెక్టర్ ను కలిసిన 'డోర్స్' నూతన కార్యవర్గం

అభినందనలు తెలిపిన కలెక్టర్.

రాజన్న సిరిసిల్ల బ్యూరో జనవరి 17. (జనంసాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారుల అసోసియేషన్ డోర్స్ నూతన కార్యవర్గం కలెక్టర్ అనురాగ్ జయంతి తో పాటు అదనపు కలెక్టర్ ఖిమ్య నాయకులను కలెక్టరేట్లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసింది. జిల్లా అధ్యక్షులు గా అధ్యక్షులుగా ఎన్నికైన జిల్లా రవాణా అధికారి వై కొండలరావు తో పాటు కార్యవర్గాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతి అభినందించారు. ప్రభుత్వ శాఖల మధ్య అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డోర్స్ ప్రధాన కార్యదర్శి బొద్దుల గంగయ్య, కోశాధికారి శ్రీనివాస చారి, ప్రచార కార్యదర్శి మామిండ్ల దశరథం,కార్యవర్గ సభ్యులు లక్ష్మీరాజం, నక్క శ్రీనివాస్, మదన్, పాల్గొన్నారు

సిరిసిల్ల పట్టణ సిఐగా బాధ్యతల స్వీకరణ

రాజన్న సిరిసిల్ల బ్యూరో(జనంసాక్షి) సిరిసిల్ల పట్టణ సిఐగా బుధవారం బి రఘుపతి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని తెలిపారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా కలవాలని శాంతిభద్ర విషయంలో అందరూ సహకరించాలని కోరారు.

ఎస్అండ్‌పీసీ నూతన కమిటీ పరిచయ కార్యక్రమం

యైటింక్లయిన్ కాలనీ జనవరి 17 (జనంసాక్షి) : సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఏఐటీయూసీ ఎస్అండ్‌పీసీ నూతన ఫిట్ కమిటీని సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్‌కు పరిచయం చేశారు. బుధవారం ఎస్అండ్‌పీ కార్యాలయంలో ఆయనను కలిసి ఫిట్ కమిటీని బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్ పరిచయం చేశారు. కమిటీలో అడ్వయిజర్‌గా ఈ. కొమురయ్య, ఫిట్ సెక్రటరీగా ఎ. నర్సయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా డి. లచ్చయ్య, రిలే/ఎ ఇంచార్జీగా శ్రీనివాస్, రిలే/బి ఇంచార్జీగా బీ. రవికుమార్, రిలే/సి ఇంచార్జీ రాజకుమార్, కమిటీ డెలిగేట్స్‌గా డి. సురేష్, కనుకయ్య, కే. రాములు నియమించడమైందని ఆర్జీ-2 ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి తెలిపారు. బ్రాంచి సహాయ కార్యదర్శి బీ. శ్యాంసన్, ఓసీపీ-3 ఫిట్ కార్యదర్శి ఎజ్జ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కూలిపోయిన వంతెనను పునర్నిర్మాంచాలి

గోదావరిఖని, జనవరి 17, (జనంసాక్షి) : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ తొమ్మిదవ డివిజన్ పరిధిలోని జనగామ గ్రామంలో గోదావరి వరదల కారణంగా కూలిపోయిన వంతెనను వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలని సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజు,నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్ సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జనగామ లో కూలిన వంతెనను వారు పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ 2022లో భారీ వర్షాల కారణంగా గోదావరి నది కి వరదలు రావడంతో ఇట్టి వంతెన కూలిపోయిందని వారు పేర్కొన్నారు.ఇట్టి వంతెన కూలిన సందర్భంగా అప్పటి శాసన సభ్యులు చందర్‌తో పాటు ఎం.పి వెంకటేష్, సింగరేణి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సందర్శించి వంతెనను పునర్నిర్మాణం చేపడతామని చెప్పి సంవత్సరన్నర కాలం గడిచినా ఇప్పటికీ అట్టి హామీ నెరవేరలేదని, ఇట్టి విషయంలో గత కొన్ని నెలలు క్రితం వంతెన ను నిర్మించాలని సిపిఐ ఆందోళన చేపడితె స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఇంకా కొద్ది రోజుల్లో వంతెన మరమ్మతులు ప్రభుత్వం చేపడుతుందని, ఆందోళన ఎందుకు చేస్తున్నారని అన్నారని వారు పేర్కొన్నారు.ఇట్టి వంతెనకు నిధులు మంజూరు చేసినప్పటికీ ని ఎందుకు మరమ్మతులు వారు ప్రశ

ఆట

మైదానంలో ఓ విచిత్రమైన సంఘటన..

హెూల్కర్ మైదానంలో భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరుగుతున్న రెండో టీ20 మ్యాచ్ సందర్భంగా ఓ విచిత్రమైన సంఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో బౌండరీ లైన్ దగ్గర ఫీల్డింగ్ చేస్తున్న విరాట్ కోహ్లిని ఓ అభిమాని ఫీల్డ్‌లోని సెక్యూరిటీని దాటుకుని వచ్చి కౌగిలించుకున్నాడు. అనంతరం గ్రౌండ్ సెక్యూరిటీ గార్డులు అతడిని గ్రౌండ్ నుంచి బయటకు పంపడమే కాకుండా పోలీసులకు అప్పగించారు. కోహ్లీ అంటే తనకు చాలా ఇష్టమని, అందుకే సెక్యూరిటీని ఛేదించి కోహ్లీని కౌగిలించుకునే ధైర్యం చేశానని చెప్పుకొచ్చాడు. భద్రతా నిబంధనలను ఉల్లంఘించినందుకు పోలీసులు అతడిని అరెస్టు చేసి, ఆపై విడుదల చేశారు. ఇప్పుడు స్వగ్రామానికి వెళ్లిన అభిమానికి గ్రామంలో అనూహ్య స్వాగతం లభించింది. గ్రౌండ్ సెక్యూరిటీ నిబంధనలను ఉల్లంఘించి కోహ్లీని కౌగిలించుకున్న గ్రౌండ్ సెక్యూరిటీ అతడిని మైదానం మధ్యలో పోలీసులకు అప్పగించింది. కోహ్లి వద్దకు వెళ్లిన నేరంపై పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. తర్వాత అతను కూడా విడుదలయ్యాడు. ఘటనపై వివరణ ఇచ్చిన పోలీసులు.. సోషల్ మీడియాలో ఫేమస్ కావాలనే ఈ చర్యకు పాల్పడ్డాడని తెలిపారు. ఇప్పుడు, కోహ్లి అభిమాని అతని స్వగ్రామానికి వెళ్లాడు. అక్కడ అతనికి పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. కోహ్లీ అభిమానికి పూలమాల వేసి స్వాగతం పలికిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, కోహ్లి అభిమానికి స్వాగతం పలికేందుకు పలువురు తరలిరావడం చూడొచ్చు. వారిలో ఒకరు అతనికి పూలమాల వేయడం చూడొచ్చు.

హర్మన్ హరికేన్

సిక్సర్లతో గర్జించిన ఆటగాడు

ఐపీఎల్‌లో ఆడిన అనుభవం లేని ఆటగాడు. కానీ, అతను ప్రపంచంలోనే అత్యుత్తమ టీ20 లీగ్‌లో ఆడుతున్న దిగ్గజాలను ఎదుర్కొంటున్న సమయంలో తనకంటూ ఒక పేరు తెచ్చుకున్నాడు. దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌లో 6 సిక్సర్లు కొట్టడమే కాకుండా షాకింగ్ సెంచరీని నమోదు చేసిన ఈ బ్యాట్స్‌మెన్ పేరు జోర్డాన్ హర్మన్. జనవరి 16న సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ వర్సెస్ ముంబై ఇండియన్స్ కేప్ టౌన్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో, జోర్డాన్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ తరపున ఆడుతున్నాడు. అతని ముందు ఉన్నవారిలో రబడ, లివింగ్‌స్టన్, సామ్ కర్రాన్, పొలార్డ్ వంటి %ఖ్యా% ప్రసిద్ధ పేర్లు ఉన్నాయి. వీరందరికి వ్యతిరేకంగా 22 ఏళ్ల జోర్డాన్ సెంచరీ సాధించాడు.జోర్డాన్ హర్మాన్ 94 నిమిషాల పాటు బ్యాటింగ్ చేసి 62 బంతులు ఎదుర్కొని 106 పరుగులు చేశాడు. 170 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో ఆడిన ఈ తుఫాను ఇన్నింగ్స్‌లో అతను 6 సిక్సర్లు కొట్టాడు. అంతే కాకుండా 8 ఫోర్లు కూడా కొట్టారు. ఓపెనర్‌గా వచ్చిన జోర్డాన్‌కు మరో ఎండ్ నుంచి డేవిడ్ మలాన్ నుంచి పూర్తి సహకారం లభించడంతో వీరిద్దరూ తొలి వికెట్‌కు 13.1 ఓవర్లలో 138 పరుగులు జోడించారు. ముంబై ఇండియన్స్ కేప్ టౌన్ బౌలర్ కగిసో రబాడ 4 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చాడు. లివింగ్‌స్టన్ 3 ఓవర్లలో 40 పరుగులు ఇచ్చాడు. శామ్ కుర్రాన్ 4 ఓవర్లలో 38 పరుగులు ఇచ్చాడు. ఇక, పొలార్డ్ 3 ఓవర్లలో 22 పరుగులు చేశాడు. కానీ, ఈ బౌలర్లను చితకబాదిన జోర్డాన్ హర్మాన్ అద్భుతమైన సెంచరీని సాధించాడు. ఇది సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ స్కోర్‌ను 20 ఓవర్లలో 202 పరుగులకు తీసుకువెళ్లింది. ఈ క్రమంలో ముంబై ఇండియన్స్ కేప్ టౌన్‌కు 203 పరుగుల లక్ష్యం ఇచ్చింది. ఈ భారీ లక్ష్యాన్ని సాధించేందుకు శాయశక్తులా ప్రయత్నించినా 4 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఫలితంగా ముంబై ఇండియన్స్ కేప్ టౌన్ ఓడిపోయింది. ఐపీఎల్‌లో ఆడిన దిగ్గజ ఆటగాళ్లపై సెంచరీ చేసిన జోర్డాన్ హర్మాన్ హీరోగా ఆవిర్భవించాడు.

శ్రీలంకపై జింబాబ్వే స్టన్నింగ్ విక్టరీ!

శ్రీలంకకు పసికూన జింబాబ్వే ఊహించని షాక్ ఇచ్చింది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా కొలంబో వేదికగా శ్రీలంకతో మంగళవారం జరిగిన రెండో మ్యాచ్‌లో జింబాబ్వే ఊహించని విజయాన్ని అందుకుంది. సీనియర్ ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్ లంక ఓటమికి కారణమయ్యాడు. చివరి ఓవర్‌లో ఏకంగా 24 పరుగులిచ్చి లంక ఓటమికి కారకుడయ్యాడు. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్ ప్రస్తుతం 1-1తో సమంగా ఉంది. నిర్ణయాత్మక మూడో టీ20 జనవరి 18న జరుగనుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. చరిత్ అసలంక ఏంజెలో మాథ్యూస్ రాణించారు. లంక బ్యాటర్లలో పాతున్ నిస్సంక (1), కుశాల్ మెండిస్ (4), కుశాల్ పెరీరా (0), సమరవిక్రమ (16), దాసున్ షనక (9) పరుగులు చేసి ఔటయ్యారు. జింబాబ్వే బౌలర్లలో ముజరబానీ, లూక్ జాంగ్వే చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం 174 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన జింబాబ్వే చివరి ఓవర్‌లో లూక్ జాంగ్వే మెరుపులు (25 నాటౌట్‌బీ 12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరిపించడంతో మరో బంతి మిగిలుండగానే విజయతీరాలకు చేరింది.

అంతర్జాతీయ టీ20లో చరిత్ర సృష్టించనున్న భారత్!

భారత్, అఫ్గానిస్థాన్ జట్ల మధ్య ప్రస్తుతం టీ20 సిరీస్ జరుగుతోంది. టీ20 ప్రపంచకప్ ముందు ఆడుతున్న ఈ చివరి సిరీస్‌లో భారత్ అదరగొడుతోంది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకున్న రోహిత్ సేన.. పొట్టి ఫార్మాట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉంది. గురువారం బెంగళూరు వేదికగా అఫ్గానిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ విజయం సాధిస్తే.. టీ20 చరిత్రలో అత్యధిక వైట్‌వాష్‌లు చేసిన జట్టుగా టీంఇండియా నిలుస్తుంది. ఇప్పటివరకూ టీ20 క్రికెట్ చరిత్రలో ద్వైపాక్షిక సిరీస్‌ల్లో అత్యధిక వైట్‌వాష్‌లు చేసిన జట్లుగా భారత్, పాకిస్థాన్ సంయుక్తంగా కొనసాగుతున్నాయి. దాయాది దేశాలు రెండు 8 వైట్‌వాష్‌లు చేశాయి. నేడు అఫ్గాన్‌తో మూడో టీ20లో భారత్ విజయం సాధిస్తే.. 9 క్లీన్‌స్వీప్‌లు ఖాతాలో చేరుతాయి. దాంతో ఈ ఘనత సాధించిన తొలి జట్టుగా టీంఇండియా రికార్డుల్లో నిలుస్తుంది. అఫ్గాన్‌పై అద్భుత ప్రదర్శన చేసిన భారత్ 2-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. రెండు మ్యాచ్‌ల్లో అన్ని విభాగాల్లో సత్తాచాటిన టీంఇండియా.. మూడో టీ20లోనూ ఆదిపత్యం కొనసాగించాలని చూస్తోంది. మరోవైపు తొలి రెండు మ్యాచ్‌ల్లో తేలిపోయిన అఫ్గాన్.. నేడు ఏ మేరకు పోటీ ఇస్తుందో చూడాలి. ఈ సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేస్తే టీ20 ప్రపంచకప్ 2024 ముందు భారత్ మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది.

చెలరేగిన హాజిల్‌వుడ్, కమిన్స్..

రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియా, వెస్టిండీస్ జట్ల మధ్య బుధవారం తొలి మ్యాచ్ ప్రారంభమైంది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 2 వికెట్ల నష్టానికి 59 పరుగులు చేసింది. క్రీజులో ఉస్మాన్ ఖవాజా (30), కామెరాన్ గ్రీన్ (6) ఉన్నారు. విండీస్ అరంగేట్రం పేసర్ షమార్ జోసఫ్ 2 వికెట్లు తీశాడు. అయితే ఓపెనర్ అవతారం ఎత్తిన స్టీవ్ స్మిత్ (12) విఫలం అయ్యాడు. తొలి టెస్టులో తొలుత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ తక్కువ స్కోరుకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా పేసర్లు జోష్ హాజిల్‌వుడ్ (4/44), పాట్ కమిన్స్? (4/41) ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో 188 పరుగులకే ఆలౌటైంది. విండీస్ ఇన్నింగ్స్‌లో కిర్క్ మెక్‌కెంజీ (50) రాణించాడు. ఓపెనర్లు బ్రాత్‌వైట్ (13), తేజ్‌నరైన్ చంద్రపాల్ (6), అలిక్ అథనాజ్ (13), కవెమ్ హాడ్జ్ (12), జస్టిన్ గ్రీవ్స్ (5), జాషువ డిసిల్వ (6), అల్జరీ జోసఫ్ (14), మోటీ (1) నిరశపర్చారు. అయితే 11వ నంబర్ ఆటగాడు షమార్ జోసఫ్ (35) మంచి ఇన్నింగ్స్ ఆడి విండీస్ పరువు కాపాడాడు. కీమర్ రోచ్‌తో (17 నాటౌట్) కలిసి షమార్ చివరి వికెట్‌కు ఏకంగా 55 పరుగులు జోడించాడు. విండీస్ ఆలౌట్ అనంతరం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ ఆరంబించింది. డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ అనంతరం ఓపెనర్‌గా స్టీవ్ స్మిత్ కొత్త అవతారం ఎత్తాడు. అయితే అతడు 12 పరుగులకే ఔటై నిరాశపరిచాడు. మర్నస్ లబూషేన్ (10) కూడా తక్కువ స్కోర్‌కే ఔటయ్యాడు. ప్రస్తుతం ఉస్మాన్ ఖ్వాజా, కెమరూన్ గ్రీన్ క్రీజ్‌లో ఉన్నారు. విండీస్ పేసర్ షమార్ జోసఫ్ 2 వికెట్లు పడగొట్టాడు.

హనుమాన్ భేష్..

మెచ్చుకున్న బాలయ్య

ప్రశాంత్ వర్మ ఏ ముహూర్తానా పట్టుబట్టి హనుమాన్ చిత్రాన్ని జనవరి 12న విడుదల చేశాడో గానీ సినిమా విడుదలైన మరుక్షణం నుంచి ప్రపంచవ్యాప్తంగా అప్రతిహతంగా దూసుకెళుతూ మరోసారి తెలుగోడి సత్తాను వెలుగెత్తి చాటేలా చేస్తుంది. తాజాగా నటుడు బాలకృష్ణ చిత్రాన్ని వీక్షించి అభినందించారు. అద్భుతంగా ఉందంటూ చిత్రబృందాన్ని ఆకాశానికి ఎత్తారు. సినిమాను చూసిన వారు ఆకాశానికెత్తెస్తూ.. నటుల యాక్టింగ్‌కు, దర్శకుని ప్రతిభకు చేతులెత్తి నమస్కరి స్తున్నారు. ఈ చిత్రాన్ని చూసి బాలీవుడ్ నేర్చుకోవాల్సింది చాలా ఉందంటున్నారు. టాలీవుడ్ యువ హీరో తేజ సజ్జా నటించిన తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ హనుమాన్ తొలి తెలుగు సూపర్ హీరో సిరీస్‌గా ప్రశాంత్‌వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ కలెక్షన్లతో దూసుకెళ్తోంది. 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన హనుమాన్ నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. కాగా హనుమాన్ స్పెషల్ స్క్రీనింగ్‌కు బాలకృష్ణ హాజరయ్యారు. అద్భుతమైన సినిమా తెరకెక్కించిన ప్రశాంత్ వర్మపై ప్రశంసలు కురిపించాడు బాలకృష్ణ. ఈ సందర్భంగా బాలకృష్ణ, ప్రశాంత్ వర్మ, నిర్మాత నిరంజన్ రెడ్డి దిగిన ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. గౌరా హరి-అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ సంయుక్తంగా అందించిన మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. హాలీవుడ్ స్థాయిలో డిజైన్ చేసిన విజువల్స్ సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లాయి. టాలీవుడ్ తో పాటుగా బాలీవుడ్ లో, ఓవర్సీస్ లలో బాహుబలి, బీట్ చేస్తూ రికార్డు కలెక్షన్లు కొల్లగొట్టి ట్రేడ్ పండితులను సైతం ఆశ్చర్య పరుస్తుంది. రిలీజైన నాలుగు రోజుల్లో 100 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి ఔరా అనిపించింది. తాజాగా ఈ సినిమాను కన్నడ స్టార్ హీరోలు శివరాజ్ కుమార్, రిషబ్ షెట్టి, ధనుంజయ.. తమిళ ఇండస్ట్రీ నుంచి రాధిక, శరత్ కుమార్.. బాలీవుడ్ నుంచి మాధవన్, వివేక్ అగ్నిహోత్రి.. మళయాళ పరిశ్రమ నుంచి ఉన్ని ముకుందన్.. టాలీవుడ్ నుంచి బాలకృష్ణ, రవితేజ, రామ్ పోతినేని, మంచు విష్ణు, నారా రోహిత్, గోపీచంద్,ఆర్జీవీ, సాయిధరమ్ తేజ్, నాని, వరుణ్ తేజ్, రాఘవేంద్రరావు వంటి హీరోలు, దర్శకులు చిత్రయూనిట్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. బాలకృష్ణ ప్రత్యేకంగా షో వేయించుకుని మరి సినిమా తిలకించి ప్రశాంత్ వర్మను పొగడ్తల్లో ముంచెత్తారు. ఇక విదేశాల్లో సైతం ఈ సినిమా రికార్డు కలెక్షన్లను రాబడుతున్నది. ఉత్తర అమెరికాలో 3 మిలియన్ డాలర్ల వసూళ్లను దాటింది. అక్కడ మొదటి వారాంతంలో ఆర్‌ఆర్‌ఆర్, బాహుబలి, సలార్ రికార్డులను దాటేయడం విశేషం. అమెరికాలో లాంగ్ర్నిల్రో ఈ చిత్రం 5 మిలియన్ డాలర్ల వసూళ్లను దాటొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం అనూహ్య వసూళ్లతో సంక్రాంతి విజేతగా నిలిచిందని విశ్లేషకులు చెబుతున్నారు. భారతీయ తొలి ఒరిజినల్ సూపర్ హీరో ఫిల్మ్‌గా 'హనుమాన్'కు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. రాబోవు రోజుల్లో ఈ సినిమాకు మరిన్ని థియేటర్‌లు అందుబాటులోకి రానున్నాయని సమాచారం.

ఓజిలో పాటపాడనున్న పవన్ కళ్యాణ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు ఓ గుడ్ న్యూస్. ప్రజెంట్ పాలిటిక్స్ మీద ఆయన ఫుల్ కాన్సంట్రేట్ చేశారు. అందువల్ల, షూటింగులకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఆయన షూటింగ్ చేయడం లేదు గానీ... ఆయనతో సినిమాలు చేస్తున్న దర్శక నిర్మాతలు సినిమా మీద వర్క్ చేయడం ఆపలేదు. పవన్ నటిస్తున్న క్రేజీ సినిమాల్లో 'ఓజీ' ఒకటి. దీని గురించి సంగీత దర్శకుడు తమన్ ఓ అప్డేట్ ఇచ్చారు. వన్ కళ్యాణ్ స్టార్ హీరో. ఆయన హీరో మాత్రమే కాదు... ఆయనలో ఓ సింగర్ కూడా ఉన్నారు. ఆయనతో పాట పాడించాలని తమన్ ప్లాన్ చేస్తున్నారు. 'సాహో' ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ చేస్తున్న సినిమా 'ఓజీ'. ఆ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ 'ఓజీ' స్క్రిప్ట్ లో పవన్ గారి చేత పాడించడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. మేం ఆ అవకాశాలను పరిశీలిస్తున్నాం' అని చెప్పారు. పవన్ కళ్యాణ్ గనుక ఓకే అంటే... 'ఓజీ'లో ఆయన పాటను మనం వినొచ్చు. ఈ సినిమా కోసం ఆల్రెడీ తమన్ కొన్ని ట్యూన్స్ ఇచ్చారు. అందులో ఓ పాటను పుణెలో షూటింగ్ కూడా చేశారు. 'ఓజీ'లో పవన్ సరసన యంగ్ హీరోయిన్ ప్రియాంకా అరుల్ మోహన్ నటిస్తున్నారు. వాళ్లిద్దరిపై ఆ పాట తీశారు. ఇంతకు ముందు 'తమ్ముడు' సినిమాలో 'ఏం పిల్ల మాటాడవా' పాటతో మొదలు పెడితే... అందులోనే 'తాటి చెట్టు' నుంచి 'ఖుషి' సినిమాలో 'బై బయ్యే బంగారు రవణమ్మ...', 'జానీ' సినిమాలో 'నువ్వు సారా తాగకు', 'రావోయి మా ఇంటికి', 'పంజా'లో 'పాపారాయుడు', 'అత్తారింటికి దారేది'లో 'కామటరాయుడు', 'అజ్ఞాతవాసి' సినిమాలో 'కొడకా కోటేశ్వర్ రావు'

క్లీంకార మీద అభిమానుల పాట

హీరో రామ్‌చరణ్-ఉపాసనల కుమార్తె క్లీంకారకు చిరంజీవి అభిమానులు తమ అభిమానాన్ని పాట రూపంలో తయారుచేసి పంపించారు. సంక్రాంతి సందర్భంగా ఆ పాటను తల్లి ఉపాసన విడుదల చేశారు. ప్రస్తుతం నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్న ఈ వీడియోను ఎక్కువమంది వీక్షిస్తున్నారు. 'కిలకిలా నవ్వింది క్లీంకార.. జగమంతా దీవించే మనసారా' అంటూ సాగే ఈ పాటను రఘు బెల్లంకొండ రాశారు. ధనుంజరు ఆలపించారు. 'చిన్నారి కోసం మేము అందించిన చిరు కానుక ఉపాసనకు నచ్చడం మా అదృష్టం' అని రఘు సంతోషాన్ని వ్యక్తంచేశారు. చిరంజీవి-అల్లు అరవింద్ కుటుంబ సభ్యులంతా బెంగుళూరులో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.

జనంసాక్షి సినిమా

ప్రభాస్ చిత్రానికి రాజాసాబ్ పేరు ఖరారు

ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి రూపొందిస్తున్న చిత్రానికి 'రాజా సాబ్' అనే పేరు నిర్ణయించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ బానర్‌లో 'రాజా సాబ్' చిత్రాన్ని దర్శకుడు మారుతి రూపొందిస్తుండడంతో సినిమా మీద అందరిలోనూ ఆసక్తి నెలకొంది. సంక్రాంతి సందర్భంగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. వింటేజ్ లుక్‌లో లుంగీ కట్టుకున్న ప్రభాస్ అందర్నీ ఆకట్టుకుంటున్నారు. సరదాగా, రొమాంటిక్‌గా సాగే క్యారెక్టర్ లుక్‌లో 'డార్లింగ్' ప్రభాస్‌ను చూడడంతో అభిమానులతో పాటు సినిమా లవర్స్ అందరికీ ఫ్రెష్ ఫీల్ కలుగుతోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లోనే ఒక కలర్‌ఫుల్ సినిమా చూడబోతున్న భావనని మారుతి కలిగించారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో 'రాజా సాబ్' ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. షూటింగ్ జరుపుకొంటున్న

ఈ చిత్రానికి కార్తీక్ పళని సినిమాటోగ్రఫీని, తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. 'మగధీర', 'బాహుబలి' చిత్రాలకు వి.ఎఫ్.ఎక్స్ అందించిన కమల్ కన్నన్ ఈ సినిమాను వర్క్ చేస్తున్నారు.

దూసుకుపోతున్న గుంటూరు కారం

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం గుంటూరు కారం.ఈ సినిమాను తొలి రోజు నుంచి నెగెటివ్ టాక్, ట్రోల్స్ చుట్టుముడుతున్నా.కలెక్షన్ల విషయంలో మాత్రం తగ్గేదేలే అంటోంది. టాక్ మాటెలా ఉన్నా సూపర్ స్టార్ మ్యానరిజానికి అభిమానులు మరోసారి ఫిదా అయిపోతున్నారు. ఇప్పటికే థియేటర్లలో దగ్గర డ్యాన్సులు, కేకలతో హోరెత్తిస్తోన్న వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గుంటూరు కారం నెగెటివ్ టాక్‌తో సంబంధం లేకుండా అత్యంత అరుదైన ఫీట్‌ను నమోదు చేసింది.గుంటూరు కారం రూ.100 కోట్ల షేర్ రాబట్టింది. భరత్ అనే నేను, మహర్షి, సరిలేరు నీకెవ్వరు, సర్కారు వారి పాట సినిమాల తర్వాత ఈ రికార్డు సాధించిన చిత్రంగా గుంటూరు కారం నిలిచింది. దీంతో బ్యాక్ టు బ్యాక్ ఐదు సినిమాలకు రూ.100 కోట్ల షేర్ సాధించిన వన్ అండ్ ఓన్లీ టాలీవుడ్ హీరోగా రికార్డుల్లోకెక్కాడు ప్రిన్స్. గుంటూరు కారం శాటిలైట్ రైట్స్‌ను జెమినీ టీవీ దక్కించుకోగా.. పాపులర్ ఓటీటీ ఎ÷-లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను దక్కించుకుంది. గుంటూరు కారం మేకింగ్ వీడియో, మేకింగ్ స్టిల్స్ నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేశాయనడంలో ఎలాంటి సందేహం లేదు. సెట్స్‌లో మీనాక్షి చౌదరి, శ్రీలీల, మహేశ్ బాబు, త్రివిక్రమ్ అండ్ ప్రొడ్యూసర్స్ టీం సరదా క్షణాలకు సంబంధించిన ఫొటోలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ మూవీలో ఎస్ థమన్ ఊరమాస్ కంపోజిషన్‌లో శ్రీలీల, మహేశ్ బాబు కాంబోలో వచ్చే హై ఓల్టేజ్ స్పైసీ హాట్ మాస్ కుర్చీని మడతపెట్టి సాంగ్ థియేటర్లు దద్దరిల్లిపోతున్నాయి.

మెడికల్ బోర్డు అన్‌ఫిట్ కోసం మోసగాళ్లను నమ్మొద్దు

- అత్యంత పారదర్శకంగా మెడికల్ బోర్డు ప్రక్రియ
- కార్మికులకు చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ పిలుపు
- కార్మికులను మాయమాటలతో మోసగించే వారిపై కఠిన చర్యలు

(ప్రత్యేక ప్రతినిధి /జనం సాక్షి)

అనారోగ్య కారణాలతో విధి నిర్వహణ చేయలేని సింగరేణి ఉద్యోగుల కోసం సంస్థ నిర్వహించే మెడికల్ బోర్డును అత్యంత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా, అక్రమాలకు తావు లేకుండా నిర్వహిస్తున్నామని, ఎవరైనా మోసగాళ్లు డబ్బు తీసుకొని అన్ ఫిట్ చేస్తామని ప్రలోభ పెడితే వాటిని నమ్మొద్దని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులం దరినీ సింగరేణి సంస్థ నిర్వహించే మెడికల్ బోర్డులో నిపుణులైన వైద్యులు పరీక్షించి అన్ ఫిట్ చేయడం జరుగుతుందన్నారు. అన్ ఫిట్ అయిన వారి స్థానంలో కారుణ్య నియామకాలను వెంటనే చేపడుతున్నామని తెలిపారు. ఎవరైనా మోసగాళ్లు మాయమాటలు చెప్పి తాము అన్ ఫిట్ చేయిస్తామని చెబితే ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని.. అలాంటి వారి పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని కార్మికులకు సూచించారు. కార్మికుల్ని వంచిస్తున్న ఇటువంటి మోసగాళ్ల సమాచారాన్ని విజిలెన్స్ విభాగం దృష్టికి తీసుకొస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇలాంటి మోసగా ళ్లపై నిఘా పెట్టాల్సిందిగా పోలీసు శాఖను కూడా అప్రమ త్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు. మెడికల్ బోర్డు పూర్తి పారదర్శకంగా జరుగుతోందని, ఇప్పటికే సుమారు 16,000 మంది వారసులకు ఉద్యోగాలు కూడా కల్పించడం జరిగిందన్నారు.

21న నేలకొండపల్లిలో ప్రకృతి విజ్ఞాన చికిత్స జాతీయ సదస్సు

- గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 17 (జనంసాక్షి) : ఈనెల 21వ తేదీన ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో సిద్ధార్థ యోగ విద్యాలయం - గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రకృతి విజ్ఞాన చికిత్స జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతూ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మెన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా మానవాళి ఆరోగ్యరీత్యా అత్యవసర క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. మానవుడు తన సౌలభ్యం కోసం నూతన విజ్ఞానాలను ఆవిష్కరిస్తూ ఉన్నప్పటికీ అది మానవాళి ఆరోగ్యాన్ని సంరక్షించడంలో ప్రకృతికి ప్రత్యామ్నాయాన్ని కనుగొనలేకపోతున్నారన్నారు. మూడు వేల ఏండ్ల క్రితమే గౌతమ బుద్ధుడు, జీవకుడు ఈ విషయాలను తెలియజేశారు. అదేవిధంగా మహాత్మా గాంధీజీ వంద ఏండ్ల క్రితమే ప్రకృతి చికిత్సా విధానాలు గురించి వివరించారని గున్న రాజేందర్ రెడ్డి తెలిపారు. 24 సంవత్సరాలుగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి కేంద్రంగా ప్రకృతి వైద్యులు డాక్టర్ కె వై రామచంద్ర, డాక్టర్ ఎం జి పద్మ ఇంటింటికీ తిరిగి ప్రకృతి వైద్య చికిత్స అందిస్తూ మెళుకువలను ప్రజలకు పరిచయం చేస్తూ ప్రకృతే వైద్యుడు, ఆహారమే ఔషధము అని తెలిపారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సుస్థిర విద్యా, వ్యవసాయం సమగ్ర గ్రామీణ అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తూ 2018నుడి రామచంద్ర ప్రకృతి ఆశ్రమం ద్వారా ఎందరికో ఉచిత వైద్యాన్ని అందజేసినట్లు గున్న రాజేందర్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 21న ఆదివారం రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ప్రకృతి విజ్ఞాన చికిత్స జాతీయ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ జాతీయ సదస్సులో వంద రకాల దేశవాళీ బియ్యం ప్రదర్శన, వందరకాల కూరగాయల దేశవాళి విత్తనాల ప్రదర్శన, మగ్గం చేనేత మట్టి కుండలు తయారీ ప్రదర్శనలు, సహజ రంగులు, ఖాదీ, చేనేత తాటి ఆకుల బొమ్మలు, ఔషద మొక్కలు, గానుగ నూనె, సిరి ధాన్యాలు, ఇతర ప్రదర్శనలు, అమ్మకాలు , ప్రముఖుల సందేశాలు, ప్రకృతి వైద్యం ద్వారా చికిత్స పొంది వ్యాధులు తగ్గిన వారి అనుభవాలను పంచు కోవడం జరుగుతుందని డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాంధారి ప్రభాకర్, మహిళా కన్వీనర్ యానాల రాధిక, సాహితీ విభాగం కన్వీనర్ గిరిధర్ పొట్లపల్లి, పర్యావరణ విభాగం కన్వీనర్ టి సురేందర్, ప్రచార కార్యదర్శి కె సుభాష్ చంద్ర, గ్రామ నిర్మాతల విభాగం కన్వీనర్ గుండాల గోవర్ధన్, కో ఆర్డినేటర్ లు సాయితేజ, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'విరించి హాస్పిటల్'లో మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

- థ్రోంబోటిక్ మైక్రో అంజియోపతితో ఎండ్ స్టేజ్ కిడ్నీ డిసీజ్ రోగికి ఏబీవో అననుకూల మూత్రపిండ మార్పిడి
- ప్రపంచంలోనే ఇది మొదటి కేసు
- సంక్లిష్టమైన మూత్రపిండ మార్పిడి కోసం 'ఎ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' గా గుర్తింపు

హైదరాబాద్, జనవరి 17 (జనంసాక్షి) : 'విరించి హాస్పిటల్' లో ఎండ్ స్టేజ్ కిడ్నీ డిసీజ్ రోగికి విజయవంతంగా మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. థ్రాంబోటిక్ మైక్రో అంజియోపతి (టీఎంఏ) సిండ్రోమ్‌తో బాధపడుతున్న ఎండ్ స్టేజ్ రేనాల్ డిసీజ్ ఉన్న రోగికి ఈ శస్త్రచికిత్స చేశారు. దేశంలో మొదటిసారి అతి తక్కువ ఖర్చుతో ఈ విధమైన ఆపరేషన్ పూర్తి అయ్యింది. ఏబీవో అననుకూలత కారణంగా ఈ కేసు చాలా సంక్లిష్టంగా మారింది. అయితే, నెఫ్రాలజీ విభాగం అధిపతి డాక్టర్ కేఎస్ నాయక్ నేతృత్వంలోని నిపుణులు సవాళ్లను అధిగమించి ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేశారు. రోగి డిశ్చార్జ్ కావాల్సి ఉంది. ఈ మేరకు బంజారాహిల్స్ లోని హాస్పిటల్ ఆవరణలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విరించి హాస్పిటల్ నెఫ్రాలజీ టీమ్ హెడ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ నెఫ్రాలజీ డాక్టర్ కేఎస్ నాయక్, డాక్టర్ నవీన్ కుమార్ మట్టెవాడ, సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నవీన్ మెడి మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు వైద్యుల మాటల్లోనే..

'థ్రోంబోటిక్ మైక్రో అంజియోపతి (టీఎంఏ) సిండ్రోమ్ వల్ల ఎర్ర రక్త కణాల తగ్గుతాయి. ధమనులలో రక్తం గడ్డకట్టడంతో అవయవ నష్టం జరుగుతుంది. కిడ్నీ దాత రక్తం, గ్రహీత రక్తం భిన్నంగా ఉన్నప్పుడు మార్పిడిని ఏబీవో ఇన్‌కంపాట్ అంటారు. రక్తంలో ఇటువంటి అననుకూలత ఉన్నప్పుడు మూత్రపిండాన్ని అమర్చడం సాధ్యం కాదు. ఇంకొకరి కిడ్నీ ని అమర్చుకోవాలి. వివిధ కారణాల వల్ల తలెత్తే సమస్యలను ముందుగా గ్రహించాలి. మార్పిడి తరువాత పునరావృతమయ్యే ప్రమాదాన్ని తగ్గించడానికి పరిశీలన చేయాలి. దాత, గ్రహీత మధ్య ఏబీవో అననుకూలత ఉన్న సందర్భాల్లో ఈ సమస్య అనేక రెట్లు పెరుగుతుంది. ఏబీవో అనుకూలత మూత్రపిండ మార్పిడిలో టీఎంఏ ప్రమాదంతో ముడిపడి ఉంటుంది. టీఎంఏ కారణంగా ఎండ్ స్టేజ్ రేనాల్ డిసీజ్ (ఈఎస్ఆర్డీ) కేసులలో ఈ ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుంది' అని చెప్పారు.

డబుల్ బెడ్రూమ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అర్హులకు అందజేయాలి

- అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి
- సమీక్ష సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 17 (జనంసాక్షి) : జిల్లా వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్రూమ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసిన అర్హులైన లబ్ధిదారులకు అందచేయాలని ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, గ్రేటర్ హైదరాబాద్ (జీహెచ్ఎమ్ సి) అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఎన్ని డబుల్ బెడ్రూమ్లు అర్హులైన వారికి అందచేశారు. పనులు జరుగుతున్న డబుల్ బెడ్రూమ్ల పురోగతి ఎలా ఉంది. ఏఏ స్థితిలో ఉన్నాయనే వివరాలను ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాస మూర్తి, రెవెన్యూ డివిజన్ అధికారులు (ఆర్డీవోలు) సంబంధిత మండలాల అధికారులను అడిగి తెలుసుకొన్నారు. పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్రూమ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గౌతమ్ సమావేశంలో అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్రూమ్ నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందచేయాల్సిన అవసరం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలు, మండలాల వారీగా మంజూరైన లబ్దిదారులకు అందచేయాల్సిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల విషయమై జీహెచ్ఎమ్ సి ఇంజినీర్లను కలెక్టర్ గౌతమ్ వివరాలను అడిగి తెలుసుకొన్నారు. దీనికి సంబంధిత జీహెచ్ఎంసీ ఇంజనీర్లు లబ్ధిదారుల మరణాలు (డెత్ కేసు), లబ్ధిదారుల ఫోన్ నెంబర్లతో నాట్ ట్రేసబుల్, రిజర్వేషన్ కల్పించిన వారికీ కులం (క్యాస్ట్) సర్టిఫికెట్ జారీ పెండింగ్లో ఉండటం వంటి కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించి కలెక్టర్ గౌతమ్ డెత్ కేసులలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులను సంప్రదించి స్పౌస్ కానీ వారి పిల్లల్లో ఒకరి పేరును కుటుంబ సభ్యులందరి సమక్షంలో నిర్ణయించి, లిఖిత పూర్వకంగా ఆమోదపత్రం పొంది వారి పేరుపై డబుల్ బెడ్రూమ్ లకు సంబంధించి పట్టా సర్టిఫికెట్ అందచేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. నాట్ ట్రేసబుల్ కేసులలో ర్యాండమైజేషన్ లో ఫారం-32లో అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం లబ్దిదారులను గుర్తించాల్సిందిగా అధికారులకు వివరిం చారు. లబ్ధిదారులకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి, త్వరగా జారీ చేయాలని సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీవోలను కలెక్టర్ గౌతమ్ సమావేశంలో ఆదేశించారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకొని, అందుకు అవసరమైన సలహాలు, సూచనలను కలెక్టర్ గౌతమ్ సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాసమూర్తి, ఆర్డీవోలు, జీహెచ్ఎంసీ ఇంజనీర్లు, ఆయా మండలాల తహశీల్దార్లు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

యోగ.. గొప్ప జీవన విధానం

- టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ఎల్బీనగర్, జనవరి 17 (జనంసాక్షి) : సనాతన ఋషులు అందించిన గొప్ప జీవన విధానం యోగ తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శ్రీ సత్య సాయి ధ్యానమండలి పూజ్య శ్రీ బిక్షమయ్య గురూజీ చే నిర్వహించబడుతున్నటువంటి ఉచిత అంతర్ముఖ యోగ శిక్షణా తరగతులు హైదరాబాదులో జనవరి 21 నుండి చిత్రాలే అవుట్ ఎల్బీనగర్ జనవరి 23 పద్మపాణి ఆచార్య కమ్యూనిటీ హాల్ హస్తినాపురం జనవరి 25 లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ దిల్సుఖ్నగర్ నందు ప్రారంభమవుతున్నాయి. ఈ శిక్షణా తరగతుల యొక్క గోడ పత్రికను తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా వారి కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యానికి మించినటువంటి సంపద మరొకటి లేదనీ అటువంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మన భారతీయ సనాతన ఋషులు అందించిన గొప్ప జీవన విధానం యోగ సాధన ఈ యోగ సాధన తో మనిషి ఎటువంటి అనారోగ్యం లేకుండా ఆరోగ్యంగా జీవితాన్ని గడపవచ్చు అని ప్రస్తుత తరుణంలో మానసిక ఒత్తిళ్ల తో బాధపడుతున్నటువంటి ప్రతి ఒక్కరికి ఇది ఒక గొప్ప ఔషధమని పేర్కొన్నారు. యోగ సాధన అనేది తన వ్యక్తిగత జీవితంలో ప్రతిరోజు వ్యాయామం పూర్తయిన తర్వాత ప్రాణాయామ సాధన పద్ధతుల చేత తన ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్టుగా తెలియజేశారు. ఈ యోగ శిక్షణా తరగతులను పూర్తిగా ఉచితంగా అందజేయనున్నట్లు ప్రముఖ యోగా గురువు యోగ రత్న అవార్డు గ్రహీత ఇస్మాయిల్ గురూజీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి అభ్యుదయ సంఘం భావన శ్రీనివాస్ ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ఫౌండేషన్ లయన్ రామచంద్రరావు తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర మల్లూర్ గౌడ్ ప్రముఖ యోగ మాస్టర్ శ్రీనివాసులు నరేందర్ గురూజీ పొనగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణలో పాల్గొనేవారు 9603256572 ను సంప్రదించాలని కోరారు.

ఈ నెలాఖరులోగా ఖాతాల్లోకి రైతుబంధు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఆర్మూర్, జనవరి 17 (జనంసాక్షి) : ఈ నెలాఖరు లోగా రాష్ట్ర రైతాంగం ఖాతాలోకి రైతుబంధును ప్రభుత్వం వేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండలం ఆంధ్ర నగర్ లో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరై మంత్రి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం కమ్మ సంఘంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతని అన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యవసాయానికి పెట్టింది పేరని, ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఎన్టీఆర్ తనకు నేటికీ ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. ఎన్టీఆర్ నిరంతరం రైతుల సంక్షేమం కోసం ఆలోచించే వారిని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీలతో పాటు అన్ని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని హామీ ఇచ్చారు. రెండు లక్షల రైతు రుణమాఫీని దఫాల వారీగా నిధులను విడుదల చేసి హామీని నిలబెట్టుకుంటామన్నారు. కాంగ్రెస్ పథకాలను అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చైర్మన్ దాదాన్న గారి విట్టల్ రావు, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి నాయకులు వినయ్ రెడ్డి, సునీల్ రెడ్డి, కాంగ్రెస్ నియోజక వర్గ నాయకులు, రైతులు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నేటిఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా చేయాలి
- పైప్ లైన్ లీకేజీ లు బోర్ మరమ్మతులుంటే వెంబడే పనులు పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు, జనవరి 17 (జనంసాక్షి) : రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిటి సమస్య రాకుండా చూడాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దేముల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం లో గల అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు తప్పనిసరిగా సర్వ సభ్య సమావేశంకు విధిగా హాజరు కావాలన్నారు. గైర్హాజరు అయిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కీ ఆదేశాలు జారీచేశారు. రాబోయేది వేసవి కాలం కాబట్టి గ్రామాలలో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని ఎక్కడైనా పైప్ లైన్ లీకేజీ లు బోర్ పంపులు ఏమైనా మరమత్తులు ఉంటే వెంబడే పనులు పూర్తి చేయాలన్నారు. అదే విధంగా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా చేయాలని గ్రామాలలో వెలడిన కరెంట్ తీగలను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి గ్రామం లో చెరువులకు కుంటలకు ఏమైనా కాల్వల మరమత్తులు ఉంటే నా దృష్టి కీ తీసుకురావాలన్నారు. తన నిధుల ద్వారా పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూద్దమని అన్నారు. అలాగే ప్రతి 250 రేషన్ కార్డుల కు ఒక్క రేషన్ షాపు ఏర్పాటు చేసే విధంగా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సర్పంచ్ ల పదవి కాలం ఈ నెలతో పూర్తికావడంతో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులకు ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజం లో ఏ వృత్తిలో ఉన్న పదవి విరమణ ఉంటుంది కానీ రాజకీయాల్లో మాత్రం పదవి విరమణ అనేది ఉండదని పదవి కాలం ముగిసిన ప్రజల్లో ఉంటూ ప్రజా సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ధారాసింగ్, వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి, కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్ము మానెమ్మ గోపాల్ రెడ్డి, తట్టేపల్లి చైర్మన్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో లక్ష్మయ్య, తహశీల్దార్ కిషన్, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105